VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702871

"విశాలాంధ్ర" చందా వివరాలు

దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు 44-00	రు 58-00
6 నెలలకు	రు 22-00	రు 29-00
3 నెలలకు	రు 11-25	రు 14-50
నెలకు	రు 3-75	రు. 5-00

సంపుటి 18 సంచిక 222] విజయవాడ 17—11—1968 ఆదివారం [8 పేజీలు 15 పై.

డి. ఎం. కె. మార్క్సిస్టుల మధ్య ఘర్షణ: ఒకరి మృతి

మద్రాసు, నవంబరు 16

నాగపట్నంకు సమీపంలోనున్న సీర్కాలీ గ్రామంలో గతరాత్రి డి. ఎం. కె. మార్క్సిస్టుపార్టీలకు చెందిన కార్యకుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి మరణించారు.

మరో యిద్దరు గాయపడ్డారు. చనిపోయిన వ్యక్తి మార్క్సిస్టు పార్టీకి చెందినవారు.

గయసమీపంలో ఘోరమైన రైలుప్రమాదం: 13 మంది దుర్మరణం

31 మందికి గాయాలు, పాసింజరు రైలుతో గూడ్సుబండి ఢీ కొన్న ఫలితంగా

క్షతగాత్రులకు సహాయ ఏర్పాట్లు

కలకత్తా, నవంబరు 16

బీహార్‌లోని గయకు 80 కిలో మీటర్లు (సుమారు 50) మైళ్ళ దూరంలోవున్న సోనేనగర్ స్టేషన్‌వద్ద గత రాత్రి ఒక ఎలెక్ట్రిక్ గూడ్సుబండితో ప్యాసింజర్ ట్రైన్ 'ఢీ' కొనటం వలన 13 మంది చనిపోయారు. 51 మంది గాయపడ్డారు.

గాయాలు తగిలిన వారిలో 5 గురి పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని ఈరోజు ఉదయం ఇక్కడకు అందిన అధికార వార్తల వలన తెలుస్తూంది.

పాసింజర్ ట్రైన్‌కు చెందిన నాలుగు బోగీలు ఈ ప్రమాదంలో చిక్కుకున్నాయని రైల్వే అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదకరంగా వున్నవారిని దెహ్రీ రైల్వే ఆస్పత్రిలో చేర్చారు. మిగిలిన వారికి సోనేనగర్ రైల్వే ఆస్పత్రిలోనే చికిత్స చేస్తున్నారు.

ఈ ప్రమాదం తూర్పు రైల్వే మండలంలోని ప్రధాన రైలు మార్గంలో హౌరాకు 550 కిలోమీటర్ల దూరంలో వున్న సోనేనగర్ స్టేషన్‌వద్ద జరిగింది.

ప్రమాద వార్తఅందిన వెంటనే సహాయ కార్యక్రమాలను చేపట్టేందుకు ఒక వైద్య బృందం హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నది.

సహాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు తూర్పురైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ యస్. యస్. ఖర్జీ, ఇతర అధికారులతో కలసి ప్రమాద స్థలానికి చేరుకున్నారు

గూడు ప్రయాణం చేసే రైళ్ళ రాకపోకలను అంతరాయం కలగకుండా వుండేందుకు రైళ్ళను పాట్నా-గయా సెక్షన్ వైపుకు మళ్ళించారు.

ప్రమాద విషయమై రైల్వే రక్షణ దళాల అడిషనల్ కమిషనర్ సమగ్రమైన దర్యాప్తు జరుపుతారు.

ప్రాగా యూనియన్ నాయకులచే నిరశన దీక్ష ప్రారంభం

మేనేజిమెంటు మొండివైఖరికి నిరసనగా

హైదరాబాద్, నవంబరు 16

ప్రాగాటూల్సు వర్కర్సు యూనియన్‌తో చేసుకున్న ఒప్పందాలను అమలుపర్చుతూ మేనేజిమెంటు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిన్నటి నుండి ప్రాగా టూల్సు వర్కర్సు యూనియన్ నాయకులు శ్రీయుతులు వి. పార్థసారథి, జె. నికోలస్, యం.ఎ. రజాక్, వై విక్టర్, వి. యస్. సింహాద్రి, మూడు రోజులనిరశన దీక్షను మహ్మద్, తాళ్ళపల్లి సికింద్రాబాద్ ఆఫీసుముందు నిరాహారదీక్షప్రారంభించారు.

గుర్తించబడిన యూనియన్‌తో చేసుకున్న ఒప్పందాలను అమలుపర్చకుండా మేనేజిమెంటు కార్మిక, యూనియన్ వ్యతిరేక చర్యలను ప్రారంభిస్తుంది.

అంతకుపూర్వం రెండు డివిజన్లకు చెందిన కార్మికులు కవాడిగూడ ఆఫీసు ముందు ప్రదర్శన జరిపారు. ఆందోళనకారులు వున్న కోర్కెలను పరిష్కరించేందుకు నిరాహారదీక్ష ప్రారంభిస్తున్నామని వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పార్థసారథి సదస్సున అనంతరం జరిగిన సభలో ప్రకటించారు.

ఈనెల 13వ తేదీన ప్రాగాటూల్సులో జరిగిన ప్రమాదంలో చనిపోయిన కొండయ్య అనే కార్మికుడు అక్కడికక్కడే చనిపోయారు ఈ సందర్భంగా శెలవు ప్రకటించబడింది. కాని ఇప్పుడు మేనేజిమెంటు శెలవుతీతాన్ని కోతకోస్తామని బెదిరిస్తూంది.

మేనేజిమెంటు, కార్మికుల మధ్య శాంతియుత పరిష్కారం జరిగే విధంగా ప్రయత్నించవలసిందిగా సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ మిర్జాముహీ ప్రభుత్వాన్ని, మేనేజిమెంటును కోరారు ప్రాగా టూల్సు కార్మికుల న్యాయమైన పోరాటంపట్ల సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పూర్తి సహకారంవుంటుందని అన్నారు.

కార్మికశాఖామంత్రి యిందిముందు ఈనెల 17 వ తేదీన ప్రదర్శన జరపాలని ఏర్పాటు యించామని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పార్థసారథి వెల్లడించారు. సభలో ఇంకా శ్రీయుతులు రహీముద్దీన్ యం. ఎ. రజాక్‌లు కూడా ప్రసంగించారు.

నిరాహారదీక్షకు కేరళ మార్క్సిస్టు నాయకుని నిర్ణయం

కొట్టాయం, నవంబరు 16

ఈ నెల 9 వ తేదీన పూండార్‌లో సమ్మె చేస్తున్న గీత కార్మికులపై ఎక్సైజు బృందం జరిపిన లాఠీ ఛార్జీపై పౌరవిచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 వ తేదీ నుంచి రాష్ట్రసెక్రటేరియట్ వద్ద నిరవధికంగా నిరాహారదీక్ష చేయడానికి మార్క్సిస్టు నాయకుడు శ్రీ జోసెఫ్‌తెల్లి నిర్ణయించుకున్నారు.

శ్రీ తెల్లి పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ. సమ్మెకార్మికులపై లాఠీఛార్జీ జరగలేదంటూ ఇటీవల శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీమతి గౌరి చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికులపై లాఠీలతో తీవ్రంగా హింసాకాండ జరపడం తాను కళ్ళారాచూశానని శ్రీ తెల్లి పేర్కొన్నారు.

వేతనాలు పెంపు చేయాలని, 67 వ సంవత్సరపు బోనస్ నిర్ణయించాలని దాదాపుగా 200 మంది గీత కార్మికులు 20 రోజులపాటు సమ్మె చేశారని అయన తెలియ చేశారు.

స్వతంత్రపార్టీలో తీవ్ర వైరుధ్యాలు

మసానీ వైఖరి ఫలితంగా

న్యూఢిల్లీ, నవంబరు 16

సెప్టెంబరు 19 సమ్మెపై లోక్ సభలో స్వతంత్ర పార్టీసభ్యుడు శ్రీ మసానీ చేసిన ఉపన్యాసం మూలంగా పార్టీ ఉన్నతస్థానాల్లో వున్నవారితో అతనికి భేదాభిప్రాయాలు విపరీతంగా పెరిగిపోయాయి

సమ్మెదారుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిన తీరును శ్రీ మసానీ క్లాపింబడం స్వతంత్రపార్టీలోని ఒక వర్గానికి రుచించలేదు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన తీర్మానంపై తటస్థంగా వుండాలని స్వతంత్ర పార్టీ నిర్ణయించింది.

ఇంద్రప్రస్థభవన్‌లో జరిగిన ఘటనలపై స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. సి. దేశాయి విచారణలో పార్లాలి పోలీసుల అత్యాచారాలను బహిరంగంగా ఖండించారు. శ్రీ దేశాయిచేసిన ప్రకటనలను నీళ్లుకార్చుతూ శ్రీ మసానీ లోక్‌సభలో ఉపన్యసించారు.

స్వతంత్రపార్టీలోని ఉన్నత నాయకులలో శ్రీ మసానికి ఇదివరకే సామరస్యం లోపించి వుంది ఈ ఘటనటపై వైరుధ్యాలు ఇంకా పెరగగలవనిరాజకీయపరిశీలకులుభావిస్తున్నారు.

కేంద్ర ఉద్యోగులపై పగ సాధింపు చర్యలు

బేషరతుగా ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం డిమాండ్

బెనారస్ విశ్వవిద్యాలయం సమస్యపై జోక్యానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగులపై జారీచేసిన సస్పెన్షన్, బర్తరఫ్ ఆజ్ఞలన్నింటినీ కేంద్రప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలన్న తన కోర్కెను భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడిక్కడ పునరుద్ఘాటించింది.

బెనారస్ విశ్వవిద్యాలయ వ్యవహారాల్లో కేంద్రం వెంటనే జోక్యం కల్పించుకోవాలని కూడామరో తీర్మానంలో కోరింది.

గుర్తింపు రద్దుచేసిన యూనియన్ల, సమాఖ్యల గుర్తింపును వెంటనే పునరుద్ధరించి, వేతనసంబంధమైన వారి కోర్కెల విషయంలో వారితో ద్వైపక్ష చర్చలు ప్రారంభించాలని ఒక తీర్మానంలో భారత కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం కోరింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న పగ సాధింపు చర్యల వలితంగా తంతి-తపాలా, రైల్వే, తదితర కేంద్రప్రభుత్వ అత్యవసర సర్వీసులలో పారిశ్రామిక సత్సంబంధాలు బొత్తిగా సన్నగిలుచున్నాయని పార్టీ కార్యవర్గం అభిప్రాయపడింది.

బెనారస్ విశ్వవిద్యాలయ పరిస్థితినిగురించి ప్రస్తావిస్తూ కేంద్రం యీ వ్యవహారంలో వెంటనే జోక్యంచేసుకుని, సమగ్ర విచారణ జరిపించాలని కార్యవర్గం కోరింది.

బెనారస్ విశ్వవిద్యాలయంలో పరిస్థితి ఇప్పటికేచాలా విషమించిందనీ, 2,500 మంది పాయుధపోలీసులనువిశ్వవిద్యాలయావరణలో పెట్టి, ఆ విద్యాసంస్థను ఉపాధ్యక్షుడు నడవబూనుకోవడం దారుణ విషయమని కూడా కార్యవర్గం అభిప్రాయపడింది.

బెనారస్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుణ్ణి వెంటనే బర్తరఫ్ చెయ్యాలనీ, పౌర పోలీసులను వెంటనే ఉపసంహరించాలనీ, విద్యార్థులపై విధించిన బహిష్కరణ ఉత్తర్వులనుఉపసంహరించుకోవాలనీపార్టీ కేంద్ర కార్యవర్గం డిమాండ్ చేసింది.

ఆర్. టి. సి. నాయకులపై కేసు కొట్టివేత

సిటీ మేజిస్ట్రేటుచే

హైదరాబాద్, నవంబరు 16

1967 సెప్టెంబరు 30 వ తేదీన జరిగిన ఆర్. టి. సి. సమ్మె సందర్భంగా శ్రీయుతులు ఎన్. సత్యనారాయణరెడ్డి, అమ్లోక్‌రామ్, వి. వీరాస్వామి, మిరాజ్ సుహీలతోపాటు మరో 87 మందిమీద పోలీసులు పెట్టిన కేసును నాల్గవ సిటీ మేజిస్ట్రేటు నేడు కొట్టివేశారు.

తమ నేరారోపణను పోలీసులు రుజువు చెయ్యలేకపోయినందున కేసును కొట్టివేస్తున్నట్లు అయన చెప్పారు

అయితే, హింద్ మజ్దూర్ సంఘాధ్యక్షుడు శ్రీ యన్. బి. గిరికి వ్యతిరేకంగా తీర్పును మాత్రం మేజిస్ట్రేటు నిలుపుచేసి వుంచారు.

ఆం. ప్ర. సాహిత్య అకాడమీ బహుమతులు

హైదరాబాదు. నవంబరు 16

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1967 వ సంవత్సరానికి రెండు పుస్తకాలకు నగదు బహుమతులను ప్రకటించింది.

1. శ్రీ వానమామలై వరదాచార్లు రచించిన "పోతన చరిత్ర".

2. శ్రీ నేలటూరి వెంకటరమణయ్య రచించిన "వాఙ్మయ వ్యాసావళి".

ఒక్కొక్క రచయితకు రు 1116/= ల నగదు బహుమతి లభిస్తుంది.

భుట్టో అరెస్టుకు నిరసనగా 4 నగరాలలో ప్రదర్శనలు

ముల్తాన్, లాహోర్‌లలో పెద్దఎత్తున అరెస్టులు

న్యాయవాదులచేకూడా నిరసనప్రదర్శనలు

కరాచీ, నవంబరు 16

భుట్టో అరెస్టుకు అసమ్మతిగా పాకిస్తాన్‌లోని 4 నగరాలలో - కరాచీ, ముల్తాన్, పెషావర్, లాహోర్‌లలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు ప్రారంభం ఐనాయి. న్యాయవాదులు కూడా ఈ ప్రదర్శనలలో పాల్గొంటున్నారు.

లాహోర్‌లో లాయర్లు 17 వ శతాబ్దానికి చెందిన మసీదుకువెళ్ళి భుట్టో కొరకు ప్రార్థనలు చేశారని ఎ.పి.పి. పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది

పెషావర్ కరాచీ, ముల్తాన్ పట్టణాలలో లాయర్లు వీధులగుండా ప్రదర్శనలు చేశారు

పెషావర్‌లో నల్లదుస్తులు కన్నా హెచ్చుమంది గుమిగూడటం నిషేధింపబడినందున లాయర్లు ఇద్దరు ఎక్కువగా కలసి నడిచారు.

పాకిస్తాన్ హైకోర్టు స్పెషల్ బెంచ్ భుట్టో నిర్బంధాన్ని సవాలుచేస్తూ వచ్చిన రిట్‌ను డిసెంబరు 20 న విచారిస్తుంది ముల్తాన్‌లో 76 మంది వ్యక్తులు లాహోర్‌లో 27 మంది అరెస్టయినట్లు ప్రభుత్వం తెలియచరిచింది

మాజీ పాకిస్తాన్ మంత్రి భుట్టో అతని అనుచరులను అరెస్టు చేయటంవల్ల తూర్పు పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తత. అశాంతి మరింత ఉధృతంకాగల సూచనలున్నాయని ఐ.పి.ఎ వార్తా సంస్థ తెలియచేస్తున్నది

పాకిస్తాన్‌లో అయూబ్ పాలన ఎట్ల పెచ్చు పెరుగుతున్న అసంతృప్తికి ప్రతిబింబంగా భుట్టో ఇటీవల బయల్దేరినట్లు అభిజ్ఞ వర్గాలు తెలుపుతున్నాయి.

అయితే పాకిస్తాన్ అధికారులు కొంత కాలం పాటు అయనను అణగదొక్కి ఉంచాలని సన్నాహపడుతున్నారు.

పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద భుట్టోను నిర్బంధించటమేగాక, ఆయన లర్కానా అనే స్వస్థలంలో ప్రభుత్వ ఆస్తిని స్వంతం కోసం వినియోగించినట్లు అవినీతి అభియోగంకూడా తేలిపింది

పెషావరులో అయూబ్‌ఖాన్‌పై ఇటీవల కాల్పులు, భుట్టోతోసహా అయూబ్ పాలనను విమర్శించే వారందరిపై సామాన్య ప్రజలలో వ్యతిరేకతను పుట్టించేందుకు అయూబ్‌పై సానుభూతి కల్గించేందుకు అధికారులు అడిన నాటకమని తేలుచున్నది.

ఈ మొత్తం నాటకం అయూబ్ హత్యా ప్రయత్నమంతా తీవ్రమైంది కాక చిన్న పిల్లల నాటకంలా భావింప బడుతోంది.

అశాంతికి కారణాలు

ప్రస్తుతం పాకిస్తాన్‌లో సర్వత్రా వ్యాపిస్తున్న తీవ్రమైన అలజడి అశాంతులకు పలు ప్రధానమైన కారణాలున్నాయి. ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్‌గా ఏర్పడిన పూర్వపు రాష్ట్రాలలో ప్రతిరాష్ట్రానికి ప్రత్యేక పరిస్థితులున్నాయి పూర్వాపువాయువ్య సరిహద్దురాష్ట్రంలో పఖ్తూన్లు తమకు హెచ్చు ప్రతిత్తికావాలని ఆందోళనను విస్తృతం గావిస్తున్నారు. అదేపరిస్థితి పూర్వపు సింధూ ప్రాంతంలోను ఉంది

అదే భుట్టో స్వంత రాష్ట్రం తూర్పు పాకిస్తాన్‌ను చూస్తే అక్కడ ప్రతివత్తి ఉద్యమం అయూబ్‌ఖాన్ అధికారాన్ని తొక్కిపెట్టేంత బలంగా ఉంది.

కాబట్టి ప్రస్తుతం అయూబ్ ప్రభుత్వం గావిస్తున్నఅరెస్టులు పాకిస్తాన్ రెండు భాగాలలోను అశాంతిని మరింత రెచ్చగొట్టగలవు గాని పరిష్కరించలేవని అభిజ్ఞవర్గాలు అభిప్రాయపడుతున్నాయి

విద్యుత్ వినిమయ దార్లకు రుణ పథకం

ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌బోర్డు నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 15

విద్యుత్తు వాడుకోదలచి, ఇండ్లలో వైరింగ్, పగైరా ఖర్చు భరించలేని గృహస్తులకు పరపతి సౌకర్యం కల్పించటానికి, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బోర్డు ఒక పథకాన్ని తయారు చేసి అమలు జరపటానికి నిశ్చయించింది.

ఈ పథకం ప్రకారం, విద్యుత్ సప్లై తీసుకోదలచిన యింటి యజమానికి, 250 రూపాయలకు మించకుండా విద్యుత్ బోర్డు రుణం యిస్తుంది

విద్యుత్ సప్లయి తర్వాత ఈ రుణాన్ని 25 నెలసరి వాయిదాలమీద తిరిగి రాబట్టి కొంటుంది.

వైరింగ్ వగైరా సౌకర్యాలు వుండి, సెక్యూరిటీ డిపాజిట్ కట్టలేనివారివద్ద మూడు వాయిదాలలో నెలకి 10 రూపాయలుచొప్పున తీసుకొంటుంది. మొదటి వాయిదాసొమ్ము కట్టగానే సర్వీస్ కనెక్షన్ యిస్తారు.

ఈ పథకాన్ని హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో వెన్వెంటనే ప్రయోగ ప్రాతిపదికపై అమలు జరుపుతారు తర్వాత వివిధ పట్టణాలు, గ్రామాలకు విస్తరింపచేస్తారు.

ఇరాన్ సరిహద్దున సోవియట్‌లో భూకంపన

మాస్కో, నవంబరు 16

ఇరాన్ సరిహద్దులోని సోవియట్ నగరమైన అష్కాబాద్‌లో నిన్న తీవ్రంగా భూమి కంపించింది. అయితే నష్టం ఏమీ సంభవించలేదు. ఈ కంపన 5 నుంచి 5-8 పాయింట్ల వరకు వుంది.

ఖాట్మండూ దేవాలయంలో విగ్రహాల చోరి

ఖాట్మండూ, నవంబర్ 16

ఖాట్మండూ సమీపంలోని ఒక దేవాలయంలో దొంగలుబండి 27 విగ్రహాలు ఎత్తుకుపోయారు. బనేపా అనే అంచలంలో ఈ దొంగతనం జరిగింది ఈ విగ్రహాలు అతి ప్రాచీనమైనవని తెలుస్తూంది

ఆస్ట్రియా, యుగోస్లావ్‌లపై నాటో కూటమి కన్ను

డీన్‌రస్క్ యుద్ధోన్మాద వైఖరి

బ్రస్సెల్స్, నవంబరు 16

నాటో కూటమికి ప్రమాదకరంగా వున్న స్థానాల్లో యూగోస్లావియా, ఆస్ట్రియాలు ఒక భాగమని నిన్న ఇక్కడ అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డీన్‌రస్క్ నాటో కూటమి మంత్రుల సదస్సులో హెచ్చరించారు.

యుగోస్లావియాపై సోవియట్ దాడి చేయవచ్చు సోవియట్‌తో ఆర్థికాయుధ వ్యాప్తి చెందుతున్న ఎక్కడో చెకోస్లొవేకియాలో ఏర్పడ్డ పరిస్థితులకన్నా ఇది ప్రమాదకరంగా ఎదిగి మించగలదని అయన అన్నారు.

నాటో రక్షణ కూటమికి అత్యంత కీలకమైన ప్రాంతాల్లో యుగోస్లావియా, ఆస్ట్రియాలు వున్నాయి అని ఆయన అన్నారు విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది

ముందు జరుగబోయే అమెరికా కాంగ్రెస్ ఎన్నికలలో మొదటి సంకేతంగా శాంతి రాధి మీద ప్రచారం చేస్తూ రిపబ్లికన్ అభ్యర్థి నిక్సన్ ఎన్నికైన నాటో కూటమి మంత్రులు రస్క్ హెచ్చరించారు

నాటో కూటమి 1949 లో వాషింగ్టన్‌లో ఏర్పడింది.

ప్రాగ్‌లో మూడిరెగా మరోసారి ఎక్కడైనా సోవియట్ జోక్యం చేసుకున్న ఎక్కడో నాటో కూటమి మౌనంగా వుండదనీ కొలత బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి పైఫెల్ట్‌స్టిన్ట్ ఉపన్యసించారు.

తనతో ఒప్పందం కుదుర్చుకున్న దేశాలపైనగాని, అలీన దేశాలపైనగాని. మరేయితర రాజ్యాలలో ప్రమేయం లేకుండా మిలిటరీ కూటములపైగాని సోవియట్ జోక్యం చేసుకున్న ఎక్కడో ఏ గడ్డున్న వెనకటనీ కేంద్రీకరించి ప్రతిఘటించాలని అయన అన్నారు.

చెకోస్లొవేకియాలో సోవియట్ జోక్యంవల్ల నాటో కూటమికి ఎక్కడికంగా హాని ఏర్పడలేదు అయితే ప్రాక్‌పశ్చిమ దేశాలమధ్య గల ఉద్రిక్తత తొలగిపోయింది. అవకాశాలు సమకూరాయి అని అన్నాడు.

భారత్ నేపాల్ చర్చలు

దొంగరవాణాను అరికట్టే విషయమై

ఖాట్మండూ, నవంబరు 1

ఉభయ దేశాలమధ్య పన్నుల గొంగలాటా మూలంగా, ఇరు దేశాల ప్రభుత్వాదాయాలను దెబ్బతీస్తున్న నష్టం గురించి, భారత నేపాల్ వాణిజ్య ప్రతినిధి బృందాల మధ్య చర్చలు జరిపారు

భారత ప్రతినిధివర్గానికి శ్రీ టి. ఆర్. భగత్, నేపాల్ ప్రతినిధివర్గానికి శ్రీ సురేంద్ర బహదూర్ బురలీలు నాయకత్వం వహిస్తున్నారు.

ఇరు పక్షాలు హాజరయిన అంశాలన్నీ చర్చనీయాంశాలుగా లంగీకరించబడినవి

పద్మశ్రీవారి వింతకాపురం లో

వింతకుటుంబం చూడండి!

ప్రతిరోజూ నేనెక్కడుంటానో! వీళ్ళెక్కడ ఏడుస్తారో!

కాంచిత్రంలో రెండు ప్రత్యేక ఆకర్షణలు

* శ్రీశ్రీ తనిన అభినవమహాబలి (నాటిక)
* పింగళి వ్రసిన నత్యమేరిశ్చంద్ర (నాటకం)

మిమ్మల్ని కడుపుబ్బనవ్విస్తాయి! కుటుంబసమేతంగా చూడతగినమంచి చిత్రం!

త్వరలో పాడకన్నా

బంగారు సంకెళ్ళు

THE QUOTES COMPETITION OF
Today and Tomorrow

SARVODAYA QUOTES No. 5
Rs 50000
FIRST PRIZE RS 25,000
RUNNERS UP RS 12,000
UP TO 4 ERRORS
MINI A
MINI B

Your attention please
QUOTATIONS FROM INDIAN AUTHORS ONLY

* Contact your nearest agent for full particulars and free entry forms.
* Agencies are available for unrepresented areas

SARVODAYA SAHITYA HARIFAI,
362, JAWAHAR MARG,
INDORE-2.

విశాలాంధ్ర

1968, నవంబరు 17 ఆదివారం

పెరుగుతున్న నిరంకుశ ధోరణి

కేంద్ర ప్రభుత్వ వర్గాలలో నానాటి నిరంకుశ ధోరణి పెరుగుతున్నది.

సెప్టెంబరు 19 కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో పోలీసులు ఇంద్రప్రస్థభవన్ తదితరచోట్ల జరిపిన హింసాకాండ అనూహ్యం. సమ్మెలో పాల్గొనని ఉద్యోగులను సైతం, స్త్రీ పురుష వివక్ష లేకుండా కుర్చీలలోనుండి బైటికులాగి, లారీలతో చితక బాదిన దారుణత్వం కనీవినీ ఎరుగనిది. ఈ దెబ్బలకు ఇద్దరు ఉద్యోగులు మరణించారు. అలాగే బికనీర్, పరాన్‌కోటలలో జరిగిన పోలీసు అమానుషత్వం అతి కర్కశమైంది.

ఇట్టి దారుణ ఘటనలు జరిగినప్పుడు, ప్రజాతంత్ర ప్రభుత్వ కనీస బాధ్యత ఒకటి ఉంది. నిష్పాక్షిక న్యాయ విచారణ కమిటీని నియమించటమే ఆ కర్తవ్యం. లోక్‌సభలోని ప్రతి పక్షాల వారందరూ ఒక్కుమ్మడిగా ఈకోర్కెను వెలిబుచ్చినా, హోంమంత్రి చావన్ అందుకు నిరాకరించారు.

సమ్మె ముగిసిన వెంటనే ప్రభుత్వ వర్గాలు చేసిన ప్రకటనలలో, ఉద్యోగుల పట్ల కక్ష తీర్చుకునే వైఖరి ఉండబోదనే ధోరణి వెల్లడైంది. నేడది పూర్తిగా తారుమారైంది.

నస్సెన్సన్, డిస్మిస్‌లకు గురైన ఉద్యోగులపై శిక్షణాచర్యలు రద్దు చేయడానికిగాని. కోర్టులోని కేసులను ఉపసంహరించుకోటానికిగాని చావన్ అంగీకరించలేదు. అంతేకాదు. ప్రభుత్వోద్యోగుల సమ్మెచేసే హక్కును ప్రభుత్వం గుర్తించేది లేదంటూ నియంత ధోరణిలో చావన్ ప్రసంగించాడు.

ఈ ధోరణి సహజంగానే ప్రతిపక్షాలవారికి, ముఖ్యంగా వామపక్ష పార్టీలకు తీవ్ర కోపకారణమైంది. కనుకనే ఆ అంశంపై నిర్దిష్టమైన హామీల నిస్తేతప్ప, ప్రధాని ఇందిరాగాంధి ప్రసంగాన్ని వినేదిలేదని వామపక్ష, ప్రతిపక్షాలవారు అభ్యంతరం చెప్పారు. ఆమె ప్రసంగానికి అంతరాయం చెప్పారు.

ఇదేదో పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధమైనట్లు, కొన్ని వర్గాలు అనవసర గగ్గోలు చేస్తున్నాయి.

ఉద్యోగులకిచ్చిన వాగ్దానాలను భగ్నం చేస్తున్నది ప్రభుత్వం. గుత్త వర్గాలకు, భూస్వాములకు దాసోహమంటూ, తన క్రింది ఉద్యోగులపైన, కార్మికులపైన కత్తికడుతున్నది ప్రభుత్వం నిరర్థకమైన మద్యనిషేధపు ప్రహసనాన్ని కొనసాగిస్తే రాష్ట్రాలకు నూరు కోట్లవరకు సహాయం చేస్తానంటున్నది ప్రభుత్వం. కాని ప్రభుత్వోద్యోగులకు అవసర ప్రాతిపదికపై కనీస వేతనాన్ని ఇవ్వటానికి డబ్బులేదని బొంకుతున్నది. ప్రభుత్వం తాజాగా కేంద్ర హోం మంత్రిత్వశాఖ వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు ఒక సర్క్యులరు జారీ చేసినట్లు, సమ్మెలో ముఖ్య పాత్ర వహించినవారి పట్ల కఠినంగా వ్యవహరించవలెనని ఆదేశించినట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను నిషేధిస్తూ రాష్ట్రపతి లోగడ జారీచేసిన ఆర్డినెన్సుకు చట్టరూపం ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నారు.

ఇంత బాహాటంగా ప్రభుత్వం పెత్తందారీ నిరంకుశ ధోరణులకు పాల్పడుతున్నప్పుడు, తనకుగల సంఖ్యాబలాన్ని అవకాశంగా తీసుకుని పార్లమెంటుచే తన కిష్టమైన చట్టాలను ప్యాసు చేయించాలని యత్నిస్తున్నపుడు, పీడిత ప్రజానీకానికి, కార్మిక మధ్యతరగతి ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే వామపక్ష ప్రజాతంత్రపార్టీలు పార్లమెంటులో ప్రధాని ప్రసంగానికి అవాంతరం కలిగించటంలో సాంప్రదాయ విరుద్ధమైనదేమీలేదు ప్రజాతంత్రశక్తుల ఆగ్రహావేశాలను వ్యక్తంచేసే మార్గాలలో అదొకటి మాత్రమే.

సమ్మెలో పాల్గొన్నారనే సాకుతో అనేక సంఘాల గుర్తింపును కేంద్రం రద్దుచేసింది. అలా రద్దుచేసిన ఒక సంఘం, ఈశాన్య సరిహద్దురైల్వే మజ్దూర్ యూనియన్, హైకోర్టుకు అపీలు చేయగా హైకోర్టు, ప్రభుత్వ ఉత్తర్వును త్రోసిపుచ్చింది.

న్యాయస్థానాలు సైతం ప్రభుత్వ నిరంకుశ విధానానికి ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడుతున్నదంటే ఈ సమస్యపై ప్రభుత్వం ఎంతగా ఏకాకి అవుతున్నదో గ్రహించవచ్చు.

ఐనా ప్రభుత్వ వర్గాలకు ఇంగిత జ్ఞానం కలగటంలేదు.

తనకింద పనిచేసే ఉద్యోగులపై ఇట్టి కక్షపూరిత వైఖరిని ప్రదర్శించే ఏ ప్రభుత్వమూ నిత్య వ్యవహారాలను సాఫీగా కొనసాగించలేదు.

అఖరు క్షణంలోనైనా ప్రభుత్వం ఈ ధోరణిని విసర్జించాలన్ని కోరుతున్నాం. మంగళవారంనాడు ప్రతిపక్షాలవారు ప్రధానితో జరిపే చర్చలలో ప్రభుత్వం సామరస్యపూర్వక వైఖరిని ప్రదర్శించటం అవసరం. కానిచో తిరిగి ప్రభుత్వం కావాలని తనకుతానై కొత్త చిక్కులను కొనితెచ్చుకోవటమే అవుతుంది.

ఈ పెరుగుతున్న నిరంకుశ ధోరణులు అత్యంత ప్రమాదకరం. ప్రజాతంత్ర ప్రతిపక్షాలన్నీ ఈ ధోరణులను సమైక్యంగా ప్రతిఘటించవలసి ఉంది.

కాలేజీ విద్యార్థులపై సబ్ ఇన్‌స్పెక్టర్ అసభ్య ప్రవర్తన

విజయవాడ రైల్వేస్టేషన్‌లో

విజయవాడ, నవంబరు 15

రైల్వే అధికారుల విజ్ఞప్తిని పురస్కరించుకొని ఎంతో ఉత్సాహంతో గత నాలుగు రోజులుగా విజయవాడ రైల్వే ప్లాట్‌ఫారాలపై టికెట్ లేని రైల్వే ప్రయాణీకులను పట్టుకోవడంలో రైల్వే అధికారులకు ఎంతో సహకరిస్తున్న విద్యార్థుల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారు

విద్యార్థుల పార్లమెంటరీ సర్వీసుకు ఆఖరి రోజైన నేడు కె.బి.ఎన్. కళాశాలకు చెందిన ఒక విద్యార్థి మఫ్టీలోఉన్న జి. వెంకటరావు అనే ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను ఎంతో మర్యాదగా టికెట్ చూపమని అడిగాడు. మఫ్టీలో ఉన్నందున అవ్యక్తి ఎవరైనదీ ఆ విద్యార్థికి తెలియలేదు. ఆయన తాను సబ్‌ఇన్‌స్పెక్టర్నని నిర్లక్ష్యంగానమాధానంఇచ్చినప్పటికీ ఆ విద్యార్థి ఎంతో వినయంగా మరి రెండుసార్లు టికెట్ చూపమని లేకపోతే కనీసం సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా గుర్తింపు కార్డునైనా చూపమని అడిగాడు. అయితే ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్ నోటికొచ్చిన బూతులు మాట్లాడాడు. ఆ విద్యార్థి ఆ వ్యక్తిని రైల్వే ఉన్నతాధికార్ల వద్దకు తీసుకువెళుతుండగా మధ్యలో పోలీస్ కంట్రోలు రూమ్‌వద్ద మరి యిద్దరు పోలీసులు వ్యక్తులు ఆ విద్యార్థిని ఆపి సంగతేమిటని ఒక ప్రక్క విచారిస్తూనే రెండవప్రక్కనుండి దొడ్డిదారిన ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను బయటికి పంపివేశారు. విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఆ పోలీసు ఇన్‌స్పెక్టర్ క్షమార్పణ వ్రాసి ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఆ విషయమై వారు రైల్వే ఉన్నతాధికారులకు రిపోర్టు యిచ్చారనీ, తాము తగు చర్యలు తీసుకోగలమని రైల్వే అధికారులు హామీ ఇచ్చారనీ తెలుస్తున్నది.

విద్యార్థుల అసంతృప్తి

నాలుగు రోజులుగా ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలోకి దిగిన విద్యార్థులు తాముచేస్తున్న పనిలో రైల్వే సిబ్బంది తగు సహకారం అందించలేదని నిరుత్సాహపడుతున్నారు.

టికెట్ లేని రైల్వే ప్రయాణీకులు మధ్యతరగతివారు తదితరులు తమవట్ల మర్యాదగానే ప్రవర్తించారని విద్యార్థులు తెలియచేశారు.

ఫస్టుక్లాసు టికెట్‌లేస్ ప్రయాణీకులు

ఈ సందర్భంగా విద్యార్థులు కొందరు ఫస్టుక్లాసు ప్రయాణీకులే టికెట్ లేకుండా ప్రయాణం చేస్తుండగా పట్టుకున్నట్లు తెలుస్తున్నది.

మండల సూపరింటెండెంట్ ప్రకటన

ఈ నెల 12 వ తేదీనుండి లయోలా, ఎస్. ఆర్. ఆర్., అండ్ సి. వి. ఆర్. కె బి. ఎన్. కళాశాల విద్యార్థులు 299 మంది రైల్వే సిబ్బంది 48 మంది కలిసి మొత్తం 587 కేసులను మూడు రోజులలో పట్టుకున్నారని మండల వాణిజ్యశాఖ సూపరింటెండెంట్ నే దొర వక్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మొత్తం 2 859 రూపాయలను రైలు ఛార్జీలక్రింద జరిమానాక్రింద వసూలు చేయబడ్డాయనీ, 63 మందిని విచారించి, 41 మందికి 281 రూపాయల జరిమానా విధింపబడిందనీ ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు సాగించిన కృషిని శ్లాఘిస్తూ విజయవాడ మండల సూపరింటెండెంట్ మూడు కళాశాలలకు కలిపి 175 రూపాయలను బహూకరించదల్చినట్లుగాకూడా ఆ ప్రకటనలో తెలిపారు

ఈ పార్లమంటరీ సర్వీసులో లయోలా కళాశాలనుండి 200 మంది విద్యార్థులు, 77 మందికె. బి. ఎన్. కళాశాలనుండి: 22 మంది ఎస్. ఆర్. ఆర్. అండ్ వి. వి. ఆర్. కళాశాలనుండి పాల్గొన్నారని ప్రకటన తెలిపింది.

భారతదేశంలో జాతీయరోడ్డు భద్రతా మండలి

కేంద్రమంత్రి వెల్లడి

బొంబాయి, నవంబరు 16

కేంద్ర స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను ఒక జాతీయ రోడ్డు రవాణా భద్రతా మండలిని నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తోంది.

భారత అటో మొబైల్ సంస్థల సమాఖ్యచే నిర్వహింపబడిన మూడవ అఖిల భారత రోడ్డు రవాణా భద్రత సదస్సులో కేంద్ర రవాణామంత్రి డా॥ వి. కె. ఆర్. వి. రావు ప్రసంగిస్తూ పై విషయం వెల్లడించారు.

కేరళ మార్క్సిస్టు పార్టీ నూతనకార్యదర్శి

శ్రీ కనరన్ ఎన్నికయ్యే సూచన

మద్రాసు, నవంబరు 16

మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ పి. హెచ్. కనరన్, శ్రీ ఎ. కె గోపాలన్‌స్థానే కేరళ పార్టీ కమిటీకి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ఆరోగ్య పరిస్థితిరీత్యా శ్రీ గోపాలన్ కార్యదర్శి పదవినుంచి వైదొలగినున్నారు

వచ్చే వారంలో జరుగనున్న కమిటీ సమావేశంలో కార్యదర్శిని ఎన్నుకుంటారు పార్టీ వర్గాలలో శ్రీ కనరన్ పేరు దాదాపు ఖరారైనట్లే తెలుస్తోంది

కాశ్మీర్‌లో పాక్ అనుకూల విచ్ఛిన్నకుల ముఠా అరెస్టు

కొంతమంది విద్యార్థులతో సహా 20 మంది నిర్బంధం

శ్రీనగర్, నవంబరు 16

కొంతమంది విద్యార్థులతోసహా సుమారు 20 మంది పాకిస్తాన్ తరపు విచ్ఛిన్నకుల్ని కాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు.

1966 లో మాదిరిగా రాష్ట్రంలో అల్లర్లు ప్రేరేపించి, ప్రభుత్వ అస్తులకు నష్టం కల్గించాలనే తలంపుతో ఈ ముఠా పనిచేస్తున్నదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు పత్రికల వారికి చెప్పారు.

ముఖ్యమైన వ్యక్తులు. కొన్ని నాటు బాంబులు. వీరివద్ద దొరికాయి.

కొన్ని మాసాల క్రితం ఇస్లామీ కళాశాలపై జరిగిన దాడి సందర్భంగా పోలీసులు కొందరిని అరెస్టు చేశారని, అప్పుడు అరెస్టయిన వారిద్వారా ఈ ముఠా ఉనికి తెలిసిందని అన్నాడు.

ఇంకా అరెస్టయిన వారిని ప్రశ్నించటం జరుగుతున్నదని, ఆ తర్వాత కేసుపెట్టే విషయం ఆలోచించుతామని అన్నారు.

ఇటువంటి వ్యక్తుల అరెస్టు పట్ల అవామీ కార్యావరణ కమిటీ నిరసన తెలపటం అనుచితమని అన్నాడు. అరెస్టయిన వారిలో స్థానిక ఉర్దూ వారపత్రిక సంపాదకుడు ఒకరు వున్నారని సాదిక్ చెప్పాడు.

ఇటలీలో మూడో రోజు కూడా పోలీస్-విద్యార్థి ఘర్షణలు

రోమ్, నవంబరు 15

ఇటలీ రాజధాని రోమ్ నగరంలో నేడు మూడోరోజు కూడా విద్యార్థులకు-పోలీసులకు మధ్య ఘర్షణలు జరిగాయి. నాల్గు రోజుల క్రితం ప్రారంభమయిన విద్యార్థి సమ్మె వెల్లువ నేడు మరింత ఉధృతమయింది.

యూనివర్సిటీ విద్యార్థులు మొదలు, హైస్కూలు పిల్లల వరకు ప్రదర్శనల్లో చేరారు.

పార్యగ్రంథాల నిర్ణయం, బోధన పద్ధతుల నిర్ణయం విషయంలో తమ సాధక బాధకాలను ప్రభుత్వం పరిగణనలకి తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యాలయాల అవరణల్లోని సమావేశ మందిరాలలో తాము సభలు జరుపుకోవటానికి అవకాశం యివ్వాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

తుంగభద్ర దిగువ కాలువకు మరమ్మతు

కర్నూలు, నవంబరు 15

మరమ్మతు నిమిత్తం తుంగభద్ర దిగువ కాలువను డిసెంబరులోగాని మే లోగాని మూసివేసే విషయంపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని నిన్న ఇక్కడ సహకారశాఖ, అయకట్టు అభివృద్ధి మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి చెప్పారు.

కలకత్తాలో నూనె కార్మికుల సమ్మె విరమణ

కలకత్తా, నవంబరు 16

గత తొమ్మిది రోజులుగా రెండు విదేశీ నూనె కంపెనీలలో 700 మంది కార్మికులు చేస్తున్న సమ్మె నిన్నటితో విరమించారు, కలకత్తాలోని మరి రెండు కంపెనీలలో కోర్కెల సాధనకై సమ్మె చేస్తున్న కార్మికులకు సానుభూతిగా వీరు సమ్మె ప్రారంభించారు.

ఈ రెండు నూనె కంపెనీలలో దాదాపు 1800 మంది కార్మికులు సమ్మె ఇంకా కొనసాగిస్తూనే వున్నారు. పై కంపెనీలో కార్మికులు సమ్మె విరమించడంతో నగరంలో పెట్రోలు సరఫరా పరిస్థితి కొంత మెరుగుపడింది. గత కొద్ది రోజుల నుంచి పెట్రోలు లేక మూత బడిన పెట్రోలు బంకులు తిరిగి యథావిధిగా పనిచేస్తున్నాయి.

టన్ను చెరకుకు రు. 100 ధర

అమలుకు సహకార ఫ్యాక్టరీల సమ్మతి

హైదరాబాద్, నవంబరు 16

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలు చెరకు ధరను టన్ను 1 కి రు. 100 యిస్తాయని రాష్ట్రసహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడిక్కడ అన్నారు.

అయితే ప్రయివేటు ఫ్యాక్టరీలు యజమానులకు రైతులకు ధరలనిర్ణయం విషయంలో యింకా వివాదం పరిష్కారం కాలేదని అన్నారు.

రాష్ట్రంలో మొత్తం 19పంచదార ఫ్యాక్టరీలున్నాయి. వాటిలో ఎనిమిది సహకార రంగంలో, ఒకటి ఎల్లికొరంగంలోవున్నాయి.

తుపాన్‌కు గురైన ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటన

హైదరాబాద్, నవంబరు 16

తుపాన్ మూలంగా ఒరిస్సాకు సంభవించిన నష్టాన్ని అంచనావేసేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం త్వరలో ఒరిస్సాలో పర్యటించనున్నది. ఆ సందర్భంగా ఆంధ్రలోని శ్రీకాకుళం జిల్లాలో కూడా పర్యటించవలసిందిగా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి రంగా కోరగా కేంద్రఆహారమంత్రి శ్రీజగ్‌జీవన్‌రామ్ అంగీకరించినట్లు నిన్న ఇక్కడ తెలియజేశారు. రాష్ట్రంలో తుపానుకు గురైన ప్రాంతాలలో పర్యటించే నిమిత్తం శ్రీయుతులు ఎన్. జి. రంగా, గొలుకొన్న ఈ రోజుసుంచి నాలుగు రోజుల పాటు పర్యటిస్తారు.

గొనమర్రిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్రానికి తగిన విధంగా సహాయం అందజేయబడుతుందని కేంద్ర నీటి సారుదల శాఖ మంత్రి హామీ యిచ్చారని శ్రీ రంగా పత్రికలవారికి తెలియజేశారు.

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమానికి రు. 50 లక్షలు మంజూరు చేయనున్నట్లు ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించినందుకు శ్రీ రంగా సంతోషం వ్యక్తపరిచారు.

టెలిఫోన్ బాండ్ల విడుదల యోచన

కమ్యూనికేషన్ల మంత్రి రాంసుభాసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

దేశంలో టెలిఫోన్ డిమాండ్ల పెరుగుదల తనుగుణంగా సౌకర్యాలు కల్పించే నిమిత్తం టెలిఫోన్ బాండ్లను విడుదల చేసే విషయాన్ని కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ పరిశీలిస్తోందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ నేడు ఇక్కడ చెప్పారు.

నిధుల కొరతవల్ల బడవ పంచవర్ష ప్రణాళికలో గూడ అవసరాల కనుగుణంగా తంతి సౌకర్యాలు కల్పించలేమనే భయం వల్ల ఈ బాండ్లు విడుదలచేయ దలచామని కేంద్ర మంత్రి తంతి-తపాలా శాఖ సలహా సమితి ఆరవ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు

నాలుగవప్రణాళికలో తంతి తపాలాశాఖ విస్తరణకు కనీసం రు. 850 కోట్లు అవసరమనీ ఇంతమొత్తం లభించదని ప్రణాళికా సంఘం స్పష్టం చేసిందని మంత్రి అన్నారు.

1970 సంవత్సరం వరకు సరిపోయే తంతి సౌకర్యాలు కల్పించాలంటే కనీసం 10 3 లక్షల డైరెక్టు ఎక్స్ఛేంజిలైన్లుఅవసరమనీ, ప్రణాళికా సంఘం కేటాయించే నిధుల ద్వారా ఇందులో సగం లైన్లను మాత్రమే ఏర్పాటు చేయగల్గుతామనీ ఆయన అన్నారు.

ఒక టెలిఫోన్‌కు ప్రస్తుతం లెక్కల ప్రకారం సరాసరిగా 4 సంవత్సరాలు నిరీక్షణ చేయవలసి వుంది నాల్గవ ప్రణాళికాంతం వరకు టెలిఫోన్‌కై పెట్టుకున్న దరఖాస్తుదారు ఆరు సంవత్సరాలు వేచి యుండవలసి వస్తున్నది. ఈ నిరీక్షణ బడవ సంవత్సర ప్రణాళికలో ఇంకా పెరుగుతుంది. తన్మూలంగా ప్రజలలో తీవ్ర అసంతృప్తి. ప్రస్తుత సర్వీసులు సమర్థవంతంగా పని చేయకపోవడం యేర్పడుతుందని మంత్రి వివరించారు.

ప్రస్తుతంవిడుదల చేయదలచుకున్న బాండ్ల ద్వారా కొంత పరిస్థితి కుదుట పడగలదని ఈ బాండ్లు కొన్నవారు మరొకరి పేర మార్చవచ్చునని ఆయన తెలిపారు.

"స్వంత టెలిఫోన్లను పెట్టుకోండి" అని ప్రచారం గావించిన పుద్యమం విఫలమైందని మంత్రి అన్నారు.

నార్వే ప్రణాళిక ముగిసే వరకు కనీసం 25 లక్షల డైరెక్టు ఎక్స్ఛేంజి లైన్లు ఏర్పాటు చేస్తే సరిపోతుందని. టెలిఫోన్ కొరకు ధరఖాస్తు పెట్టుకున్నవారి నిరీక్షణ 1980-81 నాటికి ఒక సంవత్సరానికి తగ్గుతుందని అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు.

"మేం బెంగాలీలం" కొత్తపార్టీ ఏర్పాటు

కలకత్తా, నవంబరు 16

"మేం బెంగాలీలం" అనే పేరుతో పశ్చిమ బెంగాల్లో నేడొక కొత్తపార్టీప్రారంభమైంది.

ఆ పార్టీ కార్యదర్శి రానున్న మధ్యంతర ఎన్నికలలో తమపార్టీ మొత్తం 280 శాసనసభా స్థానాలకూ పోటీ చేస్తుందనీ, అందులో కనీసం 200 స్థానాల్లో గెలుస్తామని తామాశిస్తున్నామనీ చెప్పారు.

పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్, త్రిపుర, అస్సాంలో కొన్ని భాగాలు, ఒరిస్సా, బిహార్, నేపాల్‌లతో కూడి బెంగాలిస్తాన్ అనే రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యడం తమ పార్టీ లక్ష్యమని ఆయన చెప్పారు.

రాజస్థాన్‌కు రు. 50 కోట్ల సాయం

కేంద్ర ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గంవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 15

రాజస్థాన్‌లో సహాయక చర్యల నిమిత్తం రు. 50 కోట్లు, ఒరిస్సా తుపానుబాధితులకు రు. 25 కోట్లు మంజూరు చేయాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ప్రభుత్వాన్ని కోరింది.

రాజస్థాన్ కరువు పరిస్థితిపై, బెంగాల్‌లో వరదల బీభత్సంపై, ఒరిస్సాలో తుపాన్‌వల్ల కలిగిన నష్టాలపై ఆమోదించిన తీర్మానాల్లో కేంద్రం సహాయక చర్యలు తీసుకోవడంతో వ్యాపారవృద్ధి అవలంబించిందని తీవ్రంగా విమర్శించింది.

సహాయక చర్యలు చేపట్టిన పక్షంలో పెద్ద ఎత్తున ఆకలి చావులు సంభవిస్తాయని. ఇదివరకే ఆకలితో చాలామంది చనిపోయారని, గ్రామం కొరకంద్రు 20 లక్షల ఎకరాలు నష్టపోయాయని హెచ్చరించింది

అందువల్ల, కేంద్రం అదనంగా రాష్ట్రానికి లహరీ చెయ్యాలి, ఎత్తుగడ అంచనేయాలనీ, విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు మాఫీచేసి రాజస్థాన్ కాలువ నిర్మాణానికి యితర ప్రాజెక్టులకు రు 100 కోట్లు మంజూరు చేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాం, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇటీవల వచ్చిన వరదల మూలంగా నష్టపోయిన వారికి తగు ఆర్థిక సహాయం అందజేయాలని వరద నష్టనివారణ సమీక్షించింది.

ఒరిస్సా ప్రభుత్వం తుపాను హెచ్చరికలు పాటించి అన్ని రాజకీయపార్టీలను కలుపుకొని విరివిగా సహకార కార్యక్రమాలు చేపట్టాలని తుపానువల్ల జరిగిన నష్టాలను తెలియచేసింది.

తుపాను బాధితుల పట్ల ఒరిస్సా స్వతంత్ర పార్టీ ప్రభుత్వం పక్షపాతధోరణి వ్యవహరించిందని, సమర్థవంతమైన చర్యలు ఏమీ తీసుకోలేదని కార్యవర్గం విమర్శించింది.

13558 గ్రామాలు కరువు ప్రాంతాలుగా ప్రకటన

మరో ఎనిమిది జిల్లాలలోని 9 037 గ్రామాలలో 5074 గ్రామాలను కరువు ప్రాంతాలుగా రాజస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది.

వీటితో ఇంతవరకు కరువు ప్రాంతాలుగా ప్రకటించిన గ్రామాల సంఖ్య 13558 లకు చేరుకున్నది.

నాలుగు లక్షల పశువుల పలస

పశ్చిమ రాజస్థాన్‌లోని తీవ్రంగా కరువుకు గురి అయిన ప్రాంతాల నుండి దాదాపు 4 లక్షల పశువులు చుట్టు ప్రక్కల రాష్ట్రాలకు తోలుకుపోయారు.

వరుసగా ఏడు సంవత్సరాలనుండి కరువు గురిలవుతున్న జైసల్మీర్ జిల్లానుండి 50 శాతం పశువులు పలస వెళ్లాయి

బికనీరు జోధ్‌పూర్ జైసల్మీర్, బార్‌మేర్, బాలోర్ జిల్లాలకు 700 వాగన్ల పశుగ్రాసాన్ని పంపామనీ, అక్కడ వ్యాగన్ల నుండి ఆ గ్రాసాన్ని దింపడం ఒక సమస్యగా అయిపోయిందని అధికారులు తెలుపుతున్నారు.

ఇంటర్మీడియెట్ కోర్సుల్లో బోధనా భాషగా తెలుగు

పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రత్యామ్నాయ భాషగా ఇంగ్లీషు కొనసాగింపుకు నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 15

నూతన విద్యా సంవత్సరంనుండి ప్రారంభించనున్న రెండేళ్ళ ఇంటర్మీడియేట్ కోర్సులో బోధనభాషగా తెలుగు ప్రవేశ పెట్టాలని, వృత్తివిద్యా, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు సంబంధించి ప్రత్యామ్నాయ బోధనా భాషగా ఇంగ్లీషును మరికొంతకాలం కొనసాగించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

డిగ్రీ స్థాయిలో 1972 నుండి తెలుగు, తదితర ప్రాంతీయ భాషలను పార్టు 2 (నిర్బంధ) నుండి తొలగించాలని ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది. అయితే నిర్బంధం నుండి తొలగించబడిన భాషలను ఐచ్ఛిక విషయాలుగా బోధించేందుకు అనుమతిస్తారు.

బోధనా భాషగా తెలుగు లేకుండా 10 వ తరగతి ఉత్తీర్ణులయిన విద్యార్థులకు ఇంగ్లీషు బోధన భాషగా పాఠశాలలనుప్రారంభించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను కోరింది. జూనియర్ కాలేజీలుగా మార్చిన మల్టీ పర్పస్ లేక హైయర్ సెకండరీ పాఠశాలలలో తెలుగు బోధనాభాషగా లేనట్లయితే. ప్రస్తుతం బోధనాభాషగా వున్న భాషనే మరి కొంతకాలం కొనసాగించవలసిందిగా ప్రభుత్వం కోరింది.

ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ల నిబంధనల పరిమితికి లోబడి ప్రైవేట్ సంస్థలు ఇతర బోధన భాషలలో కాలేజీలనుగాని, స్కూళ్లను కాని ఏర్పాటు చేసుకోవచ్చునని ప్రభుత్వం సూచించింది.

తెలుగుభాషలో బోధన చేసేందుకు మాతృభాష తెనుగుకాని అధ్యాపకులకు ప్రభుత్వం మూడు నెలల పరిమితినిస్తుంది. ఈ పరిమితిలో తెలుగులో బోధించేందుకు అవసరమయిన సాధన, సంపత్తిని వారు సమకూర్చుకోవాలి. విద్యార్థులకు అవసరమయిన పాఠ్యపుస్తకాలను తయారుచేసి, విద్యార్థులకు సకాలంలో అందేవిధంగా జూన్‌లో ప్రచురించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇంటర్మీడియెట్ కోర్సులో పరీక్షలు బోధనభాష ఏదయితే అదిగానే వుంటాయి. ఇతర భాషలలో విద్య నేర్చుకున్నప్పటికి విద్యార్థి ఇష్టమైతే తెలుగులో పరీక్షలు వ్రాయవచ్చునని ప్రభుత్వ నిర్ణయం తెలియచేస్తుంది.

ప్రస్తుత ప్రీ-యూనివర్సిటీ కోర్సు స్థానే కళాశాలలో రెండేళ్ళఇంటర్మీడియట్ కోర్సును ప్రారంభిస్తారు. ఇంటర్మీడియట్ స్టడీస్ బోర్డు ఏర్పాటు చేసిన మల్టి పర్పస్, హైయర్ సెకండరీ పాఠశాలను జూనియర్ కాలేజీలని పిలుస్తారు.

మొదటి సంవత్సరపు ఇంటర్మీడియట్ కోర్సుతోపాటే 1969-70 సంవత్సరంలో ప్రస్తుత ప్రీ-యూనివర్సిటీ కోర్సును కూడా కొనసాగిస్తారు. 1970 71 నుండి ప్రీ యూనివర్సిటీ కోర్సు వుండదు.

1964-65 సంవత్సరంలో ప్రవేశపెట్టిన నూతన విధాన ప్రకారం ప్రస్తుతం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 1969-70 సంవత్సరంలో పరీక్ష ఉత్తీర్ణులు అయినట్లయితే వారిని పి.యు.సి.లో కాక ఇంటర్మీడియట్‌లో చేర్చుకుంటారు. పాతవిధానంప్రకారం 11 వ తరగతి ఉత్తీర్ణులయిన విద్యార్థులను ప్రస్తుతం వున్న పి. యు. సి లో చేర్చుకుంటారు.

మూడు యూనివర్సిటీల వైస్-ఛాన్సలర్లు, ఇతర విద్యావేత్తలు చేసిన సిఫార్సులప్రకారం ఇంటర్మీడియట్ కోర్సుకు రాష్ట్ర ప్రభుత్వం ఎడ్-హాక్ బోర్డును ఏర్పాటు చేసింది. ఉస్మానియా, ఆంధ్ర, వేంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు ఒకరి తరువాత ఒకరు బోర్డు చైర్మన్‌గా పని చేస్తారు. ఒక్కొక్క యూనివర్సిటీ ప్రాంతం నుండి ఇద్దరు ప్రిన్సిపాల్‌లు బోర్డులో సభ్యులుగా వుంటారు అయితే ఆ ఇద్దరి ప్రిన్సిపాల్‌లలో ఒకరు ప్రభుత్వం నామినేట్ చేసిన జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వుండాలి. బోర్డును ఎన్నికయ్యే వ్యవసాయ విశ్వవిద్యాలయ సాంకేతిక విద్యాశాఖ,విద్యాశాఖ డైరెక్టర్, వైద్యకళాశాల ప్రతినిధులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఇంకా బోర్డులో వాణిజ్యమండలి ప్రతినిధి ఒకరు, పూర్తికాలం పనిచేసే కార్యదర్శి వుంటారు.

కడలూరు రేవు అభివృద్ధి పథకం

మద్రాసు, నవంబరు 15

జపాన్‌పు ఇనుప ఖనిజాన్ని ఎగుమతిచేసేందుకు వీలుగా కడలూరు రేవును అభివృద్ధి చేసేందుకు మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

ఈ విషయాన్ని జపాన్ కవాసాకి ఉక్కు ప్రాజెక్టు ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ షియోకు తెలియజేసినట్లు భావించబడుతోంది.

కొంతకాలం క్రితం వరకు దాదాపు 2½ లక్షల టన్నుల ఖనిజం ఈ రేవుద్వారా జపాన్‌కు ఎగుమతి అయ్యేది. రేవులో ఏర్పడిన ఇసుకమేటవల్ల ఈ రేవు నిరుపయోగమైంది

నమ్రతతో, ఆత్మవిమర్శచేసుకునేబదులు ఇతర్లపై అభాండాలువేసే మార్క్సిస్టుపార్టీ

"సోవియట్‌పైన, భారత కమ్యూనిస్టుపార్టీపైన, దుష్ప్రచారం ద్వారా తమ ఆంతరంగిక చిక్కులను వారు అధిగమించడం అసాధ్యం"

మార్క్సిస్టుపార్టీ రాజకీయ తీర్మానం ముసాయిదాపై ఒక పరిశీలన

1964 లో భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వారు తమ బర్ద్వాన్ ప్లీనం సమావేశం తర్వాత "నయా రివిజనిస్టు" మార్క్సిస్టుపార్టీ గాను, నక్సల్‌బరీ ఉగ్రవాదులుగాను చీలిపోయారు. ఈ సంక్షోభం ఫలితంగా మార్క్సిస్టుపార్టీ వారు కేరళలో 8 వ మహాసభ జరుపనున్నారు. ఈ మహాసభకు వీరు తయారు చేసిన రాజకీయ తీర్మానం చూస్తే 1962 లో చైనా దాడి సమయం నుండిగాని, 1964 లో పార్టీని చీల్చినప్పటి నుండిగాని తమ రాజకీయ, సిద్ధాంత విధానాలలో ఉన్న లోపాల గురించి తీవ్ర ఆత్మవిమర్శ చేసుకోడానికి సంసిద్ధం కావడం లేదని, సోవియట్ పైన, భారత కమ్యూనిస్టుపార్టీ పైన అభాండాలు వేస్తూ తమ ఆంతరంగిక చిక్కుల నుండి బైటపడటానికి చూస్తున్నారని బోధపడుతూంది.



భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు మార్క్సిస్టుపార్టీ రాజకీయ తీర్మానంపై వ్రాసిన వ్యాసాన్ని దిగువ యిస్తున్నాం :

మార్క్సిస్టుపార్టీలోని ఉగ్రవాదులను అణచిపెట్టి ఉండడానికి బర్ద్వాన్ సమావేశం పేరుతో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. బర్ద్వాన్ సమావేశం తరువాత మార్క్సిస్టుపార్టీలో తీవ్రమైన విచ్ఛిన్నం తలెత్తింది. ఆంధ్ర, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సాలలో సగానికిపైగా, బెంగాల్, కేరళ, తమిళనాడులలో గణనీయమైనభాగాలు మార్క్సిస్టుపార్టీ నుండి చీలిపోయాయి. ఉగ్రవాదులు ఈ విధంగా చీలిపోయిన తరువాత కూడా మార్క్సిస్టుపార్టీలో కల్లోలం ఇంకా వదలిపోలేదు. ఇంకా మరికొందరు ఉగ్రవాదులు ఆ పార్టీలోనే ఉన్నారు. నాయకత్వానికి నిత్యం తలబొప్పి కడ్డించుతూవేఉన్నారు. చిట్ట చివరకు మార్క్సిస్టుపార్టీ వారు ఎంతో కాలం బాయిదా వేసిన తమ 8 వ పార్టీ కాంగ్రెస్సు - బర్ద్వాన్ సమావేశం జరిగిన కొన్ని నెలల్లోనే - జరుపవలసి వచ్చింది.

ఇటువంటి పరిస్థితుల దృష్ట్యా మార్క్సిస్టు పార్టీ నాయకత్వం నమ్రత ప్రదర్శించి ఉగ్రవాదులయంపంలో ఏర్పడిన ఎరికామంగురించి తీవ్రమైన ఆత్మ విమర్శ చేసుకుంటూ విజ్ఞతతో కూడిన నిర్ణయాలకు వస్తుందని ఎవరైనా ఆశిస్తారు. కాని అటువంటిదేమీ జరగలేదు. ఈ సమస్యను మార్క్సిస్టు పార్టీ పూర్తిగా వదలివేసింది. 50 పేజీలుగల తమ రాజకీయ తీర్మానంలో చివర భాగాన ఆత్మ సమర్థన చేసుకుంటూ ఒక పేరా తప్ప మిగిలినదంతా భారత కమ్యూనిస్టు పార్టీమీద, సోవియట్ యూనియన్‌మీద ఇతర సోషలిస్టు దేశాలమీద, నిత్యం వల్లించే అభాండాలతో, దుష్ప్రచారంతో కూడుకొని ఉన్నది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్నే గాక, మార్క్సిస్టు పార్టీని సైతం విచ్ఛిన్నం చేస్తున్న చైనా కమ్యూనిస్టుపార్టీ పట్ల ఈ రాజకీయ తీర్మానంలో బానిసత్వ వైఖరిని ప్రదర్శించారు. ఇప్పటికూడా మార్క్సిస్టు పార్టీ నాయకులు ఉగ్రవాదులను రాజకీయంగా ఎదుర్కొనడానికి పూనుకోక భారత కమ్యూనిస్టు పార్టీని, సోవియట్ యూనియన్‌ను, ఇతర సోషలిస్టు దేశాలను దుమ్మెత్తి పోయడం ద్వారానూ చైనాపార్టీ నాయకత్వానికి బంట్లు మాదిరిగా వ్యవహరించడం ద్వారాను తమకష్టాలనుంచి బయట పడాలని చూస్తున్నారు.

అంతర్జాతీయ పరిస్థితులపై వైఖరి

అంతర్జాతీయ రాజకీయాలకుసంబంధించిన వీరి రాజకీయ తీర్మాన భాగంలో ఇది వరకు వీరు అవలంబించిన ధోరణి కొంత మెరుగనిస్తు ఉన్నదని చెప్పవచ్చు. "1980 లో మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశం అంతర్జాతీయ పరిస్థితిపై యిచ్చిన వివరణలో పూర్తిగా ఏకీభవించుతున్నాం" అని వీరు తెలియజేశారు, అయితే అదేసమయంలో "సామ్రాజ్యవాదానికి - జాతీయవిముక్తికై పోరాడుతున్నశక్తులకుమధ్య గల వైరుధ్యమే - మన యుగంలో అన్ని వైరుధ్యాలకు మూలకేంద్రం" అని మావో చేటుంగ్ చెప్పిన సూత్రీకరణను వీరు తిరిగి ఇందులో వర్ణించారు. ఆ విధంగా సామ్రాజ్యవాద శిబిరానికి సోషలిస్టు శిబిరానికి మధ్యగల మౌలికమైన వైరుధ్యాన్ని తక్కువ అంచనా వేయడం ప్రపంచ శ్రామికవర్గ పాత్రకు తక్కువ ప్రాముఖ్యత యివ్వడం. జరిగింది. జాతీయవిముక్తి ఉద్యమ ప్రాముఖ్యతను ఎవరూ తక్కువ అంచనా వేయరు. ఈ వేళ సోషలిస్టు శిబిరం ప్రపంచ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో పోరాడంలో నాయకత్వ పాత్ర వహించడమేగాక, జాతీయ విముక్తి పోరాటాలను అభివృద్ధి చేయడంలో కూడా ప్రముఖపాత్ర వహించుతూంది. ఉత్తర వియత్నాంకు సోషలిస్టు రివిజిక్ ప్రత్యక్షంగా పాల్గొనకుండాను, సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలు యిచ్చిన సంపూర్ణ సహాయ సహకారాలు లేకుండాను దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి పోరాటాల గురించి ఏ ఒక్కటీ యీ నాడు ఆలోచించలేదు.

దీని తరువాత ఈ తీర్మానంలో యథాప్రకారం రివిజనిజమ్, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం విచ్ఛిన్నం, అమెరికా సామ్రాజ్యవాదులతో మిలాఖత్ అవడం మున్నగు దుష్ప్రచారాలను రోకటిపాటవలె పాడారు.

దుష్ప్రచారం

1. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తదితర కమ్యూనిస్టులరివిజనిస్టుత్రిమలను- యూరప్‌లో భ్రదతాహామీ, సోవియట్ యూనియన్, అమెరికాలమధ్య శాంతియుత సహకారం ... మున్నగు అభిప్రాయాలను - దానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వమే బాధ్యత వహించవలసి వుంటుందనీ, "రివిజనిజం అనే వరద"కు తలుపులు ఎత్తడమే యిందుకు కారణమనీ ఒకవైపు ఆరోపణ చేస్తూ జకోస్లోవేకియాలో ఇటీవల జరిగిన సైనిక దోక్యంద్వారా ఆ "పాపానికి" పరిహారం చేసుకున్నదని మార్క్సిస్టు పార్టీవారు తమ తీర్మానంలో సోవియట్‌ను తీవ్రంగా సాగించుతూవచ్చారు. పాకిస్తాన్ మనుగడకు భారతదేశంపై పోరాడక తప్పదనే ప్రచారంచేస్తూ, ప్రజల దృష్టిని వక్రమార్గానికి త్రిప్పేందుకు కృషిచేస్తూవచ్చారు.

2. సౌహార్ద సహాయాన్ని యివ్వడంలో సోవియట్ రివిజనిస్టులు విద్రోహం చేసినప్పటికీ సోవియట్‌వలెనే చైనా కూడా దిగ్భ్రాంతి కల్గించే అభివృద్ధిని నాశించింది.

3. సోషలిస్టు శిబిరానికి చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం మరిన్ని విజయాలను తీసుకొనివచ్చి ఉండేది. కాని సోవియట్ యూనియన్ నాయకత్వాన ఆధునిక రివిజనిస్టులు గత 8 సంవత్సరాలుగా సోషలిస్టు శిబిరంలోను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోను తెచ్చిపెట్టిన తీవ్ర అనైక్యత, విచ్ఛిన్నత, చీలికలవలన చైనా నాయకత్వం ఈ విజయాలను సాధించలేకపోయింది (గీతలు మావి)

4. జకోస్లోవేకియాను సోషలిస్టు శిబిరం నుండి సామ్రాజ్యవాదులు లాగివేసే ప్రమాదానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వమే బాధ్యత వహించవలసి వుంటుందనీ, "రివిజనిజం అనే వరద"కు తలుపులు ఎత్తడమే యిందుకు కారణమనీ ఒకవైపు ఆరోపణ చేస్తూ జకోస్లోవేకియాలో ఇటీవల జరిగిన సైనిక దోక్యంద్వారా ఆ "పాపానికి" పరిహారం చేసుకున్నదని మార్క్సిస్టు పార్టీవారు తమ తీర్మానంలో సోవియట్‌ను దుష్ప్రచారాలను రోకటిపాటవలె పాడారు.

దుష్ప్రచారం

1. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తదితర కమ్యూనిస్టులరివిజనిస్టుత్రిమలను- యూరప్‌లో భ్రదతాహామీ, సోవియట్ యూనియన్, అమెరికాలమధ్య శాంతియుత సహకారం ... మున్నగు అభిప్రాయాలను - ద

విశాలాంధ్ర సారస్వత సంపుటి

తుర్గెన్యేవ్ పనితీరు

రచయితల పనితీరు రకరకాలుగా ఉంటుంది. "రమణీ ప్రియదూతిక తెచ్చియిచ్చిన కప్పురపు విడెముతో" కాని పెద్దన్నగారికి కవిత్వంసాగదు .... మరికొందరికి నడుస్తూ టెలిగ్రాఫ్ స్తంభాలను కొట్టుకొంటూ ధ్వనిచేస్తూ పోతేనేగాని రననా ప్రేరణరాదు. రష్యన్ మహా రచయిత తుర్గెన్యేవ్ పనితీరు ఎట్లా ఉండేది....చదవండి

ఒకప్పుడు తుర్గెన్యేవ్ కొందరు మిత్రులతో మాట్లాడుతుండే సంభాషణ ఆయన పనిచేసే తీరునుగురించి మళ్ళింది, అప్పుడు ఆయన తననుగురించి కొంత చెప్పుకొన్నారు.

"నేను వ్రాస్తున్న పుస్తకం గురించి పెరిగి నట్లు పెయిగుతుందనవచ్చు నను కొంటాను. ఉదాహరణకు, నాకు జీవితంలో ఏ ప్యోక్లా అంద్రెయేవ్నాయా, ఏ ప్యోత్రో, ఏ ఇవానో కారాస పడ్డారను కోండి. వారిలో ఇదివరకు నేను ఎవ్వరినుంచీ వినివుండని దేదో ఒక కొత్త సంగతి కనబడిం దనుకోండి దాని నింక బహు జాగ్రత్తగా పరిశీలన ప్రారంభిస్తాను ఆ ప్యోత్రో ప్యోక్లా అంద్రెయేవ్నాయా నా మనస్సును పట్టేస్తాయి. ఇంకా గట్టిగా ఆలోచిస్తా. అటు తర్వాత యింక అసలు ప్యోక్లా అంద్రియేవ్నాలూ ప్యోత్రోలూ, ఇవాన్‌లూ ఆదృశ్యమైపోతారు. వారిని గురించి నా మనస్సులో ఏర్పడిన ముద్రలు అలాగే వుంటాయి అంత కంతకవి పరిపక్వం అవుతాయి. వీరిని ఇతరులలో పోలుస్తాను. వివిధ కార్యరంగాలలో ప్రవేశ పెడతాను. ఆ విధంగా వారితో నా మనస్సులో ఒక ప్రత్యేక ప్రపంచమే సృష్టి అవుతుంది అలా వుండగా, తలపని తలంపుగా ఆ చిన్న ప్రపంచాన్ని కాగితం మీద పెట్టాలనిపిస్తుంది. ఎంతో ఆనందంతో, సంతోషంగా ఆ పని చేసేస్తాను."

కథ - మనస్సాక్షాత్కారం

రచయిత శ్రద్ధాసక్తి పెద్ద భాండాగారం లాంటిది. ఆయన తాను చూసినవీ, విన్నవీ అన్నీ అందులో పదిలపరిచేస్తాడు. అయితే ఇవన్నీ క్రమం కూర్చుకొని పాత్రలు ఘటనలు, సంభాషణలు కళాత్మక వర్ణనలుగా ఎలా రూపొందుతాయి? తన రచనను ఎక్కడ ప్రారంభిస్తాడు? దేనితో ముగిస్తాడు?

ఇతివృత్తం, దానిలో మెరికలు, మేలుకువలు అన్నిటితో పూర్ణరూపంలో, అంతిమ ఆకారంలో తుర్గెన్యేవ్ తన కథనుఎప్పుడూ మనస్సాక్షాత్కారం చేసుకొని వ్రాత ప్రారంభిస్తారు. అసలయిన యితివృత్తం గురించే ఆలోచిందడు. నవలను ప్రారంభించినప్పుడు కూడా ఏ విధంగా ముగిస్తాడో ఆయన ఎరగడు. ఎవరో అసాధారణ వ్యక్తి ఆయన మనస్సును ఆకర్షిస్తాడు. అంతే, కథ ప్రారంభమవుతుంది.

"ఆ వ్యక్తి నా మనస్సును పట్టేస్తాడు. రాత్రింబగళ్లు నన్ను వెంటాడుతాడు. వానిని వదల్చుకొనేదాకా నా మనస్సుకి శాంతి ఉండదు. ఏదన్నా దడుపుతూంటే అంత సేపూ చెవిలో నేను తడుపుతున్న దానిమీద తన అభిప్రాయాలు గొణుగుతూనేవుంటాడు. ఏదన్నా షికారు బయలుదేరితే నా కంట బడేది. చెవినపడేది ప్రతి దానిమీదా తన ఆలోచనలు వినిపిస్తూంటాడు..." అంటూ ఆయన కె.హెచ్. బోజెన్‌కు వ్రాశారు.

చివరికింక రచయిత నిగ్రహించుకోలేడు. బల్లదగ్గిర కూర్చుని, తన కథానాయకుని జీవిత చరిత్ర వ్రాయడం ప్రారంభిస్తాడు. తన సృజనాత్మకమైన ఊహా కల్పన లాయన నాచరించే అప్పుడేఅసలువ్యక్తిఅంతర్గతాంశప్పుడో అవుపోయాడు. అసలాతనితోనూ పరిచయం ఏ కొద్ది గంటలదో అయివుండవచ్చుకూడా కాని, రచయిత తన పూహాగానం సాగిస్తూనే పోతాడు అతనిలో ఎవరు? తండ్రి ఏం చేసేవాడు? వాళ్ళ అలవాట్లు ఏమిటి? ఎలా జీవించేవారు? అయన మనోనేత్రం ముందు వీరితోపాటు యింకా ఎవరెవరో సాక్షాత్కరిస్తారు. వీరంతా గిడివిడీ గంద్రగోళంగా తయారు కాకుండా వాళ్ళకి ప్రత్యేకత్వానికీ "కార్టు దస్త్రం" లాంటిది. ఒకటి తయారు చేస్తారు వేర్వేరు కాగితాలమీద వాళ్ళ జీవితాలు, అలవాట్లు ఏనులు వ్రాసిపెడతారు.

ఈ ప్రాథమిక ప్రయత్నాలు పూర్తి అయ్యాక, యిక వ్రాత కు ఉపక్రమిస్తాడు. అవేళప్పటికి ఆయన పాత్రలు ఆయన జీవితంలో దాగా పెనవేసుకపోతాయి స్నేహితులతో మాట్లాడుతూన్నా, ప్రయాణంచేస్తున్నా తనకథలుగురించి, ఘటనలు గురించీ, పాత్రలు గురించీ ఆలోచిస్తూంటాడు అప్పటికి మట్టుకు అవి మెదడు లోనే వుండి పోవచ్చు కాని త్వరలోనే కాగితం ఎక్కడ తప్పదు, వారు-బాజారోవ్‌గానీ, ఎలెనా, స్టాఖోవాలుగానీ, మారియానాగానీ, రైతులు,సామంతులు, పడుతులు, విప్లవకారులు నరోద్నికులుగానీ, వారెవరూ ఆయనకు వట్టి బొమ్మలుకారు. తనకు తోచినట్లు నడిపించేందుకు రేకు బొమ్మ లైనికులుకారు. వీరు అంతా ఆయనకు సంతానం, ప్రేమపాత్రులైనవారూ, కానివారూ. మంచివాళ్లు, చెడ్డవాళ్లు, పెంకె ఘటాలు,చెప్పినవే వాళ్లు అనేక తరహాలు. వాళ్ళలోకొందరికి బాధలుకలుగుతే ఆయన బాధపడతాడు. కొందరిని ద్వేషిస్తాడు. తనకు ఇష్టులైనవారు మరణిస్తే దుఃఖపడతాడు. ఏదో మాటగా చెప్పడంకాదు, నిజంగానే దుఃఖపడతాడు.

కన్నీటితో తడిసిన నవల చివరి వాక్యాలు!

'దాసికి ముందు' అనే నవలలో ఎలెనా తన తండ్రిని విడిచిపోతున్న ఘట్టం వ్రాస్తూ ఆయన ఏడ్చేశాడు. "తండ్రులూ - కొడుకులూ"లో చివరి వాక్యాలు వ్రాసినప్పుడు తన కన్నీరు కాగితం మీద పడకుండా తలతిప్పుకొన్నానని ఆయన వ్రాశారు.

ఆయనకు తన మాతృభాష అంటే ఎంతో యిష్ట . దానిని తలుచుకొని ఆయన పొంగిపోయేవాడు. అనేక విదేశీ భాషలలో ఆయనకు గట్టి పాండిత్యం వుండేది కాని, ఆయన ఒక్క రష్యనుభాషలోనే వ్రాశారు ఒకప్పుడు ఎన్. వెంగిరోవ్‌కు వ్రాసిన లేఖలో -

"నేను రష్యనులో తప్ప మరో భాషలో ఒక్క వంక్తికూడా వ్రాసి వుండలేదు. వ్రాసివుంటే నేను కళాకారుడినే కాలేకపోయేవాడిని. ఎందుకూ పనికిరాకుండా పోయేవాడిని. తన పూహాచిత్రాలనూ, ఆలోచనలనూ తన భాషలోనే రూపొందించుకోడం కష్టంగా వున్నవాడు విదేశీ భాషలో ఏం వ్రాస్తాడు" అన్నారు.

ఆయన తన భాషగూర్చి దీర్ఘకాలం, పట్టువిడువకుండా పనిచేసేవారు. ఆయన రచనలలో ఎంతో అసాధారణంగా కనిపించే వాక్యక్రాలు కనిపించేది అందుకే.

"ఆయన నిరంతరం తనను విమర్శించుకొనేవారు" - అంటూ ఎన్. స్కెర్బాన్ వ్రాశారు, "వ్రాసింది మారుస్తారు. దానిని కొట్టేస్తారు అక్కడ మరోమాట చేరుస్తారు. పలుకుబడిని మార్చి తిరిగి వ్రాస్తారు, మధ్యనో వాక్యం చేరుస్తారు. మరొకటి తీసేస్తారు. తానుచేసిన మార్పులన్నీ ఓమారు లోతుగా చూస్తే ఆయన వానిలో చాలాభాగం అంగీకరించారు మధ్య మధ్య తల అడ్డంగాతిప్పుతూ - "నువ్వుమరీ ఆర్భాటంచేస్తావు. ఇవాన్ నిర్దియేవిచ్! వట్టి అర్భాటం" అన్నారు.

"కాదు ఇలాగేదాగుంటుంది." అని తుర్గెన్యేవ్ తనప్రయోగాన్ని సమర్థించుకొన్నారు. "సరిగ్గా అర్థంచేసుకోండి దాబారోవ్ సంధి వేలాసనాలో వున్నాడు.

అతనికి కనిపిస్తుందేది వట్టి "పక్కలు" కాదు. "ఎర్ర" పక్కలు అతని మెదడంతా రక్తవు పుర్భతితో మంపెత్తిపోతూంది."

కవితారూపం కాంక్షించేవాడు ఆయన. భాషాజ్ఞానం మంచిది వుంది. తన భాషను మెరుగువరచుకొనేందుకు నిరంతర కృషి వుంది - తుర్గెన్యేవ్ నియమాలు అవి. ఆయన సమర్థతకు ప్రాతిపదిక అందులోనే వుంది. తుర్గెన్యేవ్ రచనలను బాగా అవగతం చేసుకొన్న లెనిన్, రష్యను భాషా పండిత ప్రకాండులలో తుర్గెన్యేవ్ అగ్రగణ్యుడన్నది వట్టినేకాదు.

"తుర్గెన్యేవ్. టాల్‌స్టాయ్, దోస్తోయ్‌వ్స్కీ, చెర్నిషేవ్‌స్కీలు భాష ఉత్తమం. మహోన్నతం."

— బోరిస్ చెలిషేవ్

పెక్కు "కుంభకోణాలకు" పీఠం - కామకోటిపీఠం!

"ఆధునిక ఆషాఢభూతులు" అనుపేట విశాలాంధ్ర పత్రిక లోగడ నడిపిన వర్చాచేదికలో. నేడు ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రబడ్డున్న కామకోటి పీఠాధిపతి హైందవమత ప్రచారం పేరిట జరుపుతున్న పర్యటనలఅంతర్యాన్ని వ్యాపారతత్వాన్ని రకరకాల లంపటత్వాలను బహిర్గతం చేసింది. అందులో ఈ స్వామి. రాజకీయ లంపటత్వాన్ని నిశితంగా విమర్శించడం జరిగింది.

(1) కుంభకోణ మఠ యదార్థ చరిత్ర(2) కామకోటి దివ్యచరిత్ర విమర్శ-అను రెండు గ్రంథాలవలన అసలు ఈ కామకోటి పీఠం వెనుక అనేక కుంభకోణాలు ఉన్నట్టు తెలుస్తూంది. ఆంధ్ర దేశంలో "కుంభకోణం" అనే మాట మోసం, దగాలకు పర్యాయ పదంగా స్థిరపడి పోయింది. "ఇందులో ఎదోకుంభకోణంఉందిరోయ్" అనడం వాడుక పదం అయింది.

కామకోటిపీఠమను పురాతనమైనదని, ఇది సర్వజ్ఞ పీఠమనీ పీఠచేసుకుంటున్నప్రచారం కేవలం కల్పితమని రెండు గ్రంథాలలోని వాదన వలన తెలుస్తున్నది.

శంకరులు స్థాపించినవి నాలుగు పీఠాలు శృంగేరి, పూరి, ద్వారకా, బదరీ మాత్రమే. అయిదవ పీఠం అందులో సర్వజ్ఞ పీఠంగా చెప్పుకొనబడుతున్నకంచిపీఠం ఎక్కడనుండి వచ్చింది? ఒకప్పుడు తంజావూరు రాజ్యాధిపతి కుంభకోణం మఠంపేరిట ఒక మఠం నెలకొల్పితే అది కొన్నాళ్ళకు కంచికి మార్చ బడింది, అదే జగద్గురు పీఠంగా ప్రకటించుకున్నదా? అవునని నిరూపించే అనేక చారిత్రక కాధారాలను, తార్కాణాలను ఈ రెండు గ్రంథాలు తెలుపుతున్నాయి కామకోటి దివ్యచరిత్ర అను గ్రంథంలో ఈ పీఠంవారు తమ వాదనలను సమర్థించుకొనడానికి ప్రాచీనగ్రంథాలలో చేసిన అనేక "ఫార్జరీలు" కూడా పేర్కొనబడినవి.

శంకరులు కంచిలో సిద్ధి పొందితే, కంచి కామాక్షీఆలయంలోనే వారిసమాధినిర్మించబడినట్టు ఈ పీఠంవారు చేసుకుంటున్న ప్రచారాన్నికూడా ఈపై గ్రంథంలో ఖండించారు, దేవాలయంలో సమాధులు నిర్మించడం హిందూమత సంప్రదాయాలకే విరుద్ధమైన విషయం. శంకరులు కేరళలోనే జన్మించి, దేశమంతా పర్యటించి, పీఠాలను నెలకొల్పి చివరకు కేరళలోనే సిద్ధి పొందినట్లు చారిత్రకాధారాలున్నాయని ఈ గ్రంథంలో తెలిపారు.

శృంగేరి పీఠానికీ, కంచి కామకోటి పీఠానికీ, సర్వాధిపత్యం గురించి, శంకరుల వారసత్వం గురించి జరిగే ఎడతెగని యుద్ధాలతోగాని, వాదోపవాదాలతోగాని నేను దేనికి బరిగేదేమీలేదు. ఈ వారసత్వ దావాలో ప్రజల ప్రయోజనాలు ఏమీ పోయేవిలేవు, వచ్చేవీలేవు.

ఏ పీఠం సర్వజ్ఞ పీఠమైనా,అది సాంఘిక ప్రయోజనాలకు, ఎరిగర్తనకు, సమ సమాజ నిర్మాణానికి చేసే కృషి ప్రాయం. కాగా అడుగడుగునా నిరోధి చేశక్తిగానే ఉపక రిస్తుంది. ఆంధ్రదేశాన్ని పునరుజ్జీవ పరచినశాల్వంలోని మహోన్నత లక్ష్యాలను గమనించి ఆనందించగలరనీ ఆశించుదాం!

వచ్చి పడ్డ కామకోటి పీఠాధిపతి పౌర సన్మానాలమొదలు పాదపూజలవరకు సరిసమానంగాస్వీకరిస్తూ, వేలు లక్షల రూపాయల బ్లాక్‌మనీ "భిక్షలు" అరగిస్తూ, కుటుంబ నియంత్రణ పథకాల మొదలు రాష్ట్రప్రభుత్వ పున్నతోద్యోగుల, మాజీ ఉద్యోగుల అంతఃపుర రాజకీయ రంకుల వరకు జోక్యంచేసుకుంటూ "పాదయాత్రలు" చేస్తున్నారు, ఆగమ శిల్ప సదస్సుల పేరిట, వేద విజ్ఞాన సభలుపాతుర్మాస్యాల పేరిట తమ ఆశ్రితులకు, వందిమాగదులకు "తుచ్ఛధనాన్ని" వెదజల్లుతూ ఆంధ్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మదాయశాఖ "ఖజానా"ను ఖాళీచేయిస్తున్నారు.

మనది లౌకిక రాజ్యాంగం ఒక మతానికిచెందిన పీఠాధిపతులకు రాజలాంఛనాలతో స్వాగతసత్కారాలు జరిపిస్తూ వారికి పిరాభాలు యివ్వాలని హుకుమ్‌లు జారీ చేస్తూ, ఆకాశవాణి ద్వారా బాకా ప్రచారం చేయిస్తూ హరిజనుల దేవాలయ ప్రవేశాన్ని ఈనాటికీ వ్యతిరేకించే ఈ పీఠాధిపతులకు రాజ్యాంగ యంత్రంచే - ఊడిగం జేయిస్తున్నది. ఆంధ్ర ప్రభుత్వం!

ఆధునిక అషాఢ భూతుల గురించి ప్రజలు, ప్రభుత్వమూ అప్రమత్తులై ఉంటే మంచిది.

కుంభకోణ మఠ యదార్థ చరిత్ర

వెల. రు. 3-00

దొరకుమోటు · ఆర్. ఎ. సత్యనాథన్
580-పైప్రెస్ట్రీట్‌రోడ్ మద్రాసు - 5.

కామకోటిదివ్యచరిత్ర విమర్శ

వెల. రు. 2-00

మల్లావధుల వెంకట సుబ్బరామశాస్త్రి
రిటైర్డ్ ప్రిన్సిపాల్
విశ్వేశ్వర సంస్కృత కళాశాల, వరంగల్.

గ్రంథ సమీక్ష:

కన్యాశుల్కం

రచన:

మహాకవి గురజాడ అప్పారావు

ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కో వారి ఎమెస్కో పాకెట్ బుక్స్ ఎడిషన్‌లో "ఆంధ్ర సాహిత్యంలో అనర్ఘరత్నాలు-1"గా ప్రకటింపబడింది.

256 పేజీలు వెల 2 రూపాయలు

పుస్తకాలకు ఎం. శేషాచలం అండ్‌కో పబ్లిషర్సు.

పరిచయం

నవ్యాంధ్ర సాహిత్యానికి వైతాళికులు మహాకవి గురజాడ అప్పారావుగారు. 1897లో కన్యాశుల్కం నాటకాన్ని రచించారు. నాటి సామాజిక జీవితాన్ని వ్యావహారిక భాషలో కళాత్మకంగా చిత్రించారు. విజయనగరంలో జగన్నాథ విలాసినీ నటబృందం ప్రదర్శింపగా ప్రేక్షకులంతా ఆనందించారు.

ఇతివృత్తంలో భాషలో ఈ నాటకం ఆంధ్రసాహిత్య రంగంలో పెద్దమార్పు తెచ్చింది. ఇదొక చారిత్రక ఘటనగా ప్రసిద్ధి చెందినది.

కన్యాశుల్కం రెండోకూర్పు 1906 లో అచ్చయింది మిత్రులనలహతో మెదటిరచనలో అనేకమార్పులు, చేర్పులుచేసి మహాకవి నాటకాన్ని పెంచారు. మధురవాణి వగైరా పాత్రలకు రూపురేఖలు సరిదిద్ది కొత్తగా మలచారు. ఆనాటి రెండో కూర్పునే ప్రస్తుత ప్రచురణ కర్తలు పునర్ముద్రించారు.

మొదటి, రెండవ కూర్పులకు మహాకవి వ్రాసిన ఉపోద్ఘాతాలను ప్రచురణ కర్తలు ప్రస్తుత కూర్పులో అచ్చువేశారు అవి ఆ రోజుల్లోని సామాజిక పరిస్థితులను అవగాహన చేసుకునేందుకు ఎంతో వినియోగపడతాయి.

ప్రస్తుత పునర్ముద్రణకు శ్రీ కె. వి. రమణారెడ్డిగారు ఉత్తేజకరమైన పీఠిక వ్రాశారు. మహాకవి స్వహస్తధారణను పాకెట్ ఎడిషన్‌లో చక్కగా ముద్రించి, సాహిత్యాభిమానులకు అందించినందులకు, ప్రచురణకర్తలు అభివందనీయులు, ఆంధ్ర ప్రజలు కన్యాశుల్కం నాటకాన్ని ఆతురతతో చదువుతూరనీ హాస్య దీప్తత్వరసాంశ ఆస్వాదించి, మహాకవి రచనాశిల్పంలోని మహోన్నత లక్ష్యాలను గమనించి ఆనందించగలరనీ ఆశించుదాం!

మార్క్సిస్టుపార్టీ రాజకీయ తీర్మానంపై విమర్శ

[3 వ పేజీ తరువాయి]

మార్క్సిస్టులు అనేక సమస్యలపై లోగడ కాలంపాటు మితవాద కమ్యూనిస్టులు అవకాశవాద విధానాలు తోడ్పడ్డాయి అనుసరించిన పిడివాద వైఖరులను వదులుకొనితోగమించవలసివచ్చింది దాస్తవిక దృక్పథం అవలంబించ వలసి వచ్చింది. అమెరికా సామ్రాజ్యవాదులకు మనదేశ స్వాతంత్ర్యానికి రక్షణ; అభివృద్ధి నిరోధక కాంగ్రెస్ ప్రభుత్వంను కి ఇతర అభివృద్ధి నిరోధక పార్టీలనుండి, శత్రువులనుండి ప్రజాస్వామిక వ్యవస్థ రక్షణ, క్రియాశీలమైన ప్రజాఉద్యమాల నిర్మాణం; ప్రస్తుత చామపక్ష, ప్రజాతంత్రశక్తులనైక్యత, సాయుధ పోరాటం, చైనా కమ్యూనిస్టుపార్టీ, భారత కమ్యూనిస్టు ఉద్యమంపట్ల అనుసరించుతున్న దీటిక వాదము పెచ్చిన్నకర కార్యకలాపాలూ మొ॥

ఆనాడుకూడా మనం మార్క్సిస్టుపార్టీని ఈ అన్ని సమస్యలపైన "మీరుచైనా పార్టీకి మధ్యగల విధానాలు ఏమిటి?" అని సూటిగా ప్రశ్నించాం.

భారత కమ్యూనిస్టుపార్టీపట్ల శత్రు వైఖరిని అవలంబి చుహూ, ఆ విధంగా కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాస్వామికోద్యమానికి ఎందుకు హాని చెస్తిపెడుతున్నారు? ఈ ప్రశ్నకు ఏ మీ సమాధానం లేదు. భారత కమ్యూనిస్టుపార్టీ పట్ల అదే రకమైన శత్రువైఖరిని ఈనాటికీ మార్క్సిస్టులు అనుసరించుతున్నారు. ప్రస్తుత రాజకీయ తీర్మానం అదే ధోరణిలోవుంది. కాలదోషం. పట్టిన తుప్పుపట్టిన అదే దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారు

మరికొన్ని చౌకబారు ప్రచారాలు

మార్క్సిస్టుపార్టీ సాగిస్తున్న మరికొన్ని చౌకదారు ప్రచారాలు ఇవి:

"భారత కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌పార్టీతోను, ప్రభుత్వంతోను చేతులు కలిపి కాంగ్రెస్‌లో ఐక్యసంఘటన కట్టింది. కమ్యూనిస్టుపార్టీలో మార్క్సిస్టుపార్టీ జరిపిన సుదీర్ఘమైన, తీవ్రమైన పోరాటం జరుపబట్టే ఈ భ్రమనుండి భారత కమ్యూనిస్టుపార్టీని మార్క్సిస్టుపార్టీ బయటకు లాగింది! భారత కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన రివిజనిస్టు, వర్గ సామరస్య సిద్ధాంతాలు కార్యాచరణల వలన కాంగ్రెస్ వ్యతిరేక ఐక్యత విచ్ఛిన్నం అయిపోయింది!!?

ఇదీ మార్క్సిస్టుపార్టీ రాజకీయ తీర్మానంలోని సుభాషితాలు!

నాల్గవ జనరల్ ఎన్నికలలో భారతకమ్యూనిస్టుపార్టీని తుడిచి పెట్టాలని మార్క్సిస్టుపార్టీ అనేకులతోఅనేకరకాల అవకాశవాదఒప్పందాలకై ప్రయత్నంచేసిందన్న విషయం అందరికీ తెలిసిందే. భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఏకైక ప్రతినిధిగా తాను నిరూపించుకోవాలనే దృష్టితోనే అన్ని రాష్ట్రాలలోను, దేశవ్యాపిత స్థాయిలోనుకలిసివామపక్ష, ప్రజాతంత్రశక్తుల ఐక్యసంఘటన నిర్మించుకోవాలన్న భారత కమ్యూనిస్టుపార్టీ సూచనను మార్క్సిస్టుపార్టీ తిరస్కరించింది. ఒక్క కేరళలో మాత్రం అందుకు అంగీకరించింది. జనరల్ ఎన్నికలైన తరువాత, పశ్చిమ బెంగాల్‌లో ప్రజల వత్తిడి వలితంగా ఐక్యసంఘటన ప్రభుత్వానికి మార్క్సిస్టుపార్టీ అంగీకరించక తప్పలేదు. అయితే పశ్చిమబెంగాల్, కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వాలలో "సర్వాధిపత్య" ధోరణిని అవలంబించింది. ఆ విధంగా ఐక్యసంఘటనలోని ఇతర రాజకీయ పక్షాలనుండి వీడివడి ఒంటరి అయింది అందుచే ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతను భారత కమ్యూనిస్టుపార్టీ విచ్ఛిన్నం చేసిందని చెప్పడంకన్న సిగ్గు చేటైన విషయం మరొకటి లేదు

కేరళలో పార్టీపై దుష్ప్రచారం

2. "కేరళపై కాంగ్రెస్ లేవదీస్తున్న దుమారానికి, చేస్తున్న దాడికి కొంత పచ్చి పడ్డ కామకోటి పీఠాధిపతి పౌర సన్మానాలమొదలు పాదపూజలవరకు సరిసమానంగాస్వీకరిస్తూ, వేలు లక్షల రూపాయల బ్లాక్‌మనీ "భిక్షలు" అరగిస్తూ, కుటుంబ నియంత్రణ పథకాల మొదలు రాష్ట్రప్రభుత్వ పున్నతోద్యోగుల, మాజీ ఉద్యోగుల అంతఃపుర రాజకీయ రంకుల వరకు జోక్యంచేసుకుంటూ "పాదయాత్రలు" చేస్తున్నారు, ఆగమ శిల్ప సదస్సులు పేరిట, వేద విజ్ఞాన సభలుపాతుర్మాస్యాల పేరిట తమ ఆశ్రితులకు, వందిమాగదులకు "తుచ్ఛధనాన్ని"వెదజల్లుతూ ఆంధ్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మదాయశాఖ "ఖజానా"ను ఖాళీచేయిస్తున్నారు.

మనది లౌకిక రాజ్యాంగం ఒక మతానికిచెందిన పీఠాధిపతులకు రాజలాంఛనాలతో స్వాగతసత్కారాలు జరిపిస్తూ వారికి పిరాభాలు యివ్వాలని హుకుమ్‌లు జారీ చేస్తూ, ఆకాశవాణి ద్వారా బాకా ప్రచారం చేయిస్తూ హరిజనుల దేవాలయ ప్రవేశాన్ని ఈనాటికీ వ్యతిరేకించే ఈ పీఠాధిపతులకు రాజ్యాంగ యంత్రంచే - ఊడిగం జేయిస్తున్నది. ఆంధ్ర ప్రభుత్వం!

ఆధునిక అషాఢ భూతుల గురించి ప్రజలు, ప్రభుత్వమూ అప్రమత్తులై ఉంటే మంచిది.

కుంభకోణ మఠ యదార్థ చరిత్ర

వెల. రు. 3-00

దొరకుమోటు · ఆర్. ఎ. సత్యనాథన్
580-పైప్రెస్ట్రీట్‌రోడ్ మద్రాసు - 5.

కామకోటిదివ్యచరిత్ర విమర్శ

వెల. రు. 2-00

మల్లావధుల వెంకట సుబ్బరామశాస్త్రి
రిటైర్డ్ ప్రిన్సిపాల్
విశ్వేశ్వర సంస్కృత కళాశాల, వరంగల్.

పాకిస్తాన్ రాజకీయ సంక్షోభం

[3 వ పేజీ తరువాయి]

హాపై యుద్ధ విరమణకు అయూబ్‌ఖాన్ అంగీకరించారు.

సోవియట్ ప్రధాని కొసిగిన్ సమక్షంలో పాక్ నియంత అయూబ్‌ఖాన్ భారతప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి తాష్కెంట్‌ఒప్పందం జరుపుకున్నారు. రెండు దేశాల మధ్య మామూలు పరిస్థితులు ఏర్పడేందుకు యిది తోడ్పడింది.

తాష్కెంట్ అనంతరం

అంతవరదాకా పాక్ విదేశాంగ మంత్రిగా వున్న భుట్టో ఐదవీచుయ్యాకయ్యాలు రెండేళ్లు అజ్ఞాతంగా వుండి పీపుల్సుపార్టీ అధ్యక్షుడుగా రాజకీయరంగంలో తిరిగి ప్రవేశించాడు"

అయూబ్ ఖాన్ "దేనికో డిమ్యాక్రసీ బూటకం ఏనాడో బట్టబయలైంది తూర్పు పాకిస్తాన్ ప్రజలలో యిదివరకే అయూబ్ ప్రభుత్వంపై తీవ్రఅసంతృప్తివుంది.

ఎన్నిక పాకిస్తాన్‌ని భాషాప్రయుక్త రాష్ట్రాలను రద్దుచేసి, ఒకే యూనిట్ పేరుతో నియంతృత్వ పాలన వారిపై రుద్దడంవల్ల ఖాతుల సమస్య తీవ్రరూపం ధరించింది. సింధు, పంజాబు, బెలూచిస్తాన్, సరిహద్దు రాష్ట్ర ప్రాంతాల ప్రజలు రాష్ట్ర స్వపరిపాలన డిమాండు చేస్తున్నారు

ప్రజల ఆర్థిక యిబ్బందులు తీవ్రరూపం ధరించడంతోపాటు, వివిధ జాతుల స్వయం పరిపాలనా సమస్య తోడయింది. లోగడవలే భారతదేశంపై విద్వేష ప్రచారాన్ని రెచ్చగొట్టి ప్రజల దృష్టిని మరల్చే అవకాశం కూడా నన్నగిల్లింది

ఈ ఆందోళనలో ఒక ముఖ్య పాత్ర వహిస్తున్న భుట్టో, అయూబ్‌ఖాన్ కంటె కూడా, భారత్‌పై విద్వేషధోరణి పెళ్ళగక్కిన వ్యక్తి తాష్కెంట్ ఒప్పందానికి పూర్తి వ్యతిరేకి.

కాని, పాకిస్తాన్‌లో నేడు జరుగుతున్న ఆందోళనలో ఇది ప్రధాన సమస్య కాదు. వయోజన వోటింగ్‌పై ఎన్నికలు జరగాలని, అయూబ్ నియంతృత్వపాలన అంతం కావాలనే ప్రజాతంత్ర కోర్కెయే ఈఆందోళనలో ప్రధాన పాత్ర వహిస్తున్నది

హత్యాప్రయత్నం నాటకమేనా?

ఈ మధ్య పెషావరులో పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌పై తుపాకి కాల్పులు జరిగాయి. హత్యాప్రయత్నం ఎట్ల సర్వత్రా విచారం వ్యక్తమయింది.

కాల్పుల సమయంలో ఎస్పీలింగ్ నాయకుడు ముకరమ్‌ఖాన్ ఉన్నాడనీ చుతున్నారనీ, ఆయన చాటనవున్ని అయూబ్‌ను తుపాకీగుళ్ళ తగలటం అంటంపడరీ ఇదంతా కేవలం అయూబ్‌పట్ల సానుభూతిని కలిగించేందుకు వేసిన 'స్టంట్' నాటకమేనని మరొక కథనముంది అయూబ్ ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని ప్రారంభించేముందు సాకుచూపేందుకు ఈ నాటకాన్ని ప్రదర్శించిందని చెబుతున్నారు

తూర్పు పాకిస్తాన్‌లోని తూర్పు బెంగాల్ ప్రజలకు అయూబ్‌ఖాన్ ప్రభుత్వం యెడం ఎన్నడూ మోజులేదు. బెంగాలీ ప్రజల మాతృ భాషను ద్రోహం జరిగిందనీ, ప్రజాస్వామ్య హక్కులు అణచివేయబడ్డాయనీ వారు ఎంచుతున్నారు. విద్యార్థులు అగ్రగాములుగా వుండి అయూబ్ వ్యతిరేక పోరాటాన్ని సాగించుతున్నారు.

అదలావుండగా పశ్చిమపాకిస్తాన్ అంతటా విద్యార్థులూ, మేధావులూ అయూబ్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. కరాచీ మొదలు రావల్పిండి వరకు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి, రావల్పిండిలో ప్రదర్శకులపై ప్రభుత్వం సైన్యాలను వుసిగొల్పింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో పీపుల్సుపార్టీ, నేషనల్ అవామీపార్టీ వగైరా ప్రతిపక్ష నాయకులను భుట్టోమొదలు 70 మందివరకు ప్రభుత్వం అరెస్టుచేసింది. విచారణలేకుండా డిటెన్షన్‌కారకు సెంట్రల్‌జైళ్ళకు పంపింది

ముల్తాన్, కరాచీ తదితర నగరాలలో నాయకుల అరెస్టులు అసమ్మతిగా ప్రదర్శనలు జరుగుతున్నాయని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

అయూబ్‌పై కాల్పులఘటన కేవలం "స్టంట్" నాటకమైనా, గాకపోయినా, పిరికిగా మిలిటరీ నియంతగా అయూబ్‌ఖాన్ అడిన నాటకం అంత్యదశకు వచ్చిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

పాక్ జాతీయులకు భారత పౌరసత్వం

న్యూఢిల్లీ, నవంబరు 15

1965సెప్టెంబరు 1988 అక్టోబరుల మధ్య కాలంలో 1211 మంది పాక్ జాతీయులు భారత పౌరసత్వాన్ని కోరుతూ దరఖాస్తులు పెట్టారని, గత అక్టోబరు 31నాటికి అందులో 533 మందికి భారత పౌరసత్వాన్ని మంజూరు చేయడం జరిగిందని శ్రీ భక్త ఒక ప్రశ్నకు పార్లమెంటులో వ్రాతపూర్వక సమాధానమిచ్చారు.

దేశాలు-వాటిపరిచయం -14

ఐక్యఅరబ్ రిపబ్లిక్

1958 నుండి ఐక్య అరబ్ రిపబ్లిక్‌గా పిలవబడుతూవున్న ఈజిప్టు దేశం 7వేల సంవత్సరాల మహోన్నతమైన చరిత్ర, సంస్కృతి కలిగి వుంది. అబ్దుల్ నాజర్ అధ్యక్షతన వున్న ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం జాతీయ రంగంలో సోషలిస్టు సమాజ సామాజిక వ్యవస్థా నిర్మాణం కోసం కృషి చేస్తోంది. అంతర్జాతీయ రంగంలో సోషలిస్టు శిబిరానికి అత్యంత సన్నిహితంగా వుంటూ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మరుమరుగా పాల్గొంటోంది. గత 20 సంవత్సరాలుగా సామ్రాజ్యవాదుల తొత్తుగావుంటూ అరబ్‌ప్రజలకు తీవ్రమైన హాని కల్గిస్తోన్న ఇజ్రాయిల్ దురాక్రమణ దాడుల్ని తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యరంగంలో అత్యంతకీలకస్థానం వహిస్తున్న సూయజ్ కాలువ ఈదేశ ఈశాన్య దిక్కులోవుంది.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ వైశాల్యం 3,86 110 చదరపుమైళ్లు. జనాభా 3 కోట్లు. ఈ దేశ ముఖ్యపట్టణం కయిరో, ఈ నగర జనాభా 33,50,000.

సరిహద్దులు

ఈ దేశపశ్చిమ దిక్కున లిబియా, దక్షిణ దిక్కున సూడాన్ ఈశాన్య దిక్కున ఇజ్రాయిల్ దేశాలు సరిహద్దు

నిరుద్యోగులు నిరాశా నిస్పృహలకు లోను కాకుండా ఐక్య ఆందోళన, ప్రదర్శనలు జరపాలి

యువకులు భావినిర్దేశకులు. ఉజ్వల నవసమాజ నిర్మాతలు, భవిష్యత్తుపై మమతలు పెంచుకొని నవ్యవ్యవస్థ కోసమై కలలుగనే నవయుగ నిర్దేశకులు-కాని ..

వ్రణాలకి బద్ధమైన రెండు దశాబ్దాల స్వతంత్ర ప్రజాపరిపాలనలో వారి జీవితాలు నిట్టూర్పుల వలయాలు, సమస్యల సుడులు నేడు సంపద మేడలక్రింద దరిద్రపు నీడలను సృష్టించిన అసమగ్ర ఆర్థికవ్యవస్థ యువకుల జీవితాలనిండా నిరాశ నిట్టూర్పులను నింపింది సమానతలేని దగుల్బాజీ పెట్టుబడిదారీ ఆర్థికవిధానాలు పెంచిన నిరుద్యోగి సమస్య గుదిబండలా తగులుకొన్న యువకులలో అసంతృప్తి, నిరుత్సాహం, అసహనం అధిక మయ్యాయి. ఫలితంగా పెడదారిన నడిపించే దుష్టసక్తుల చేతులలో యీనాడు యువకులు చిక్కుకొనే ప్రమాదం ఏర్పడింది. యువకులలో ఏర్పడ్డ యీ అసంతృప్తిని అసరాగా చేసుకొని ప్రాంతీయ శేదాలను అసమానతను వాడుకొంటూ దౌర్జన్యాలను రేకెత్తించే 'శివసేన' లాంటి హింసా సంస్థలకు అవకాశం లభించింది ఇలాంటి నిరుద్యోగ సమస్య మూలాన్నే.

లంచాలు, రికమండేషన్‌లు

లంచమిప్పడం, రికమండేషన్ సంపాదించడమనే అర్హత ముందు కష్టపడి చదివి సాధించిన విద్యార్హతలు కొరకాకుండా పోతున్నాయి, పుచ్చుకొన్న డిగ్రీలు, సంపాదించిన జ్ఞానం అంతా వ్యర్థంగా భద్రంగా పెట్టెలలో పడివున్నాయి. జీవించడమనేదే పెద్దసమస్యగా తయారయింది. నాటి నాటికి పెరుగుతున్న నిరుద్యోగ తీవ్రత యువకులకు భయాందోళన కలిగిస్తుంది. భవిష్యత్ చీకటిగా కనిపిస్తోంది. ఏ యేటి కాయేడు నిరుద్యోగుల సంఖ్య పెరగడమే కాదుండా, రిట్రెంచ్ మెంట్, ఆటో మేషన్ లాంటి పద్ధతుల వలన ఉద్యోగులు గూడా నిరుద్యోగు లౌతున్నారు. మొన్నటి జూన్ వరకు రెండు కోట్లు దాటాయి నిరుద్యోగులు లెక్క కొచ్చారు. రిట్రెంచ్ మెంట్‌కు గురైన వాళ్ళెంతమంటే! వచ్చే జూన్ నాటికి యీ రిట్రెంచ్ అయిన ఉద్యోగులతో కల్పుకొని దాదాపు 2½ కోట్ల మంది నిరుద్యోగులు తయారౌతారు. ఇక నిరక్షరాస్యులైన లెక్కకురాని నిరుద్యోగులు. గ్రామసీమలందు నివసించే వనులు దొరకని వ్యవసాయ నిరుద్యోగులు మరెంతమందో!

సాంకేతిక రంగంలో

ఒక్క సాంకేతిక రంగాన్నే పరిశీలిస్తే నిరుద్యోగ తీవ్రత బాగా అర్థమవుతుంది, పట్టాలు పుచ్చుకొని ఉద్యోగాన్వేషణలోనున్న వారి సంఖ్యే 80 వేలు. ఇకపొదువు పేరుతో ఉద్యోగాలనుండి రిట్రెంచ్ కాబడిన ఇంజనీర్లుగూడా దాదాపు వేల సంఖ్యలలోనే వున్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో నిరుద్యోగ సమస్య గూడా మిగతా సమస్యల వలెనే పరిష్కరించడం అసాధ్యమని తోస్తుంది. ప్రపంచంలో అగ్రగామి ప్రజాస్వామ్య దేశమని పిలువబడుతున్న అమెరికాలో దాదాపు కోటిమంది నిరుద్యోగులున్నారు వీరే కాకుండా ఆటోమేషన్, రిట్రెంచ్ మెంట్ మెకానైజేషన్ వద్దతుల మూలాన సంవత్సరానికి లక్షల సంఖ్యలో ఉద్యోగం కోల్పోయే వారున్నారు

"సోషలిస్టు సమాజస్థాపనమే తమధ్యేయమని గొంతులుచించుకొనే నాయకులు యీ నిరుద్యోగ సమస్యను సోషలిస్టుదేశాలు ఏ విధంగా పరిష్కరిస్తారోచూచి అవిధానాలు చేపట్టవలసిన అవశ్యకతను గుర్తించరు

ఒకవైపు వేలసంఖ్యలో సాంకేతిక పట్టభద్రులు నిరుద్యోగంలో ఎడిపుండగా మన ప్రభుత్వం సాంకేతికపరిజ్ఞానం విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసివస్తున్నదంటే ఏమనుకోవాలో అర్థంకాదు. "ఏటా ముప్పది కోట్ల రూపాయల విలువగల సాంకేతిక పరిజ్ఞానాన్ని మన అవసరాలకుగాను విదేశాలనుండి స్వీకరించవలసివస్తున్నదని మొన్ననే కేంద్ర మంత్రి వచ్చాలు నుడివారు. ఎంతటి శోచనీయమైన పరిస్థితి! నాగార్జునసాగర్ లాంటి బృహత్ ప్రాజెక్టులు అపారమైన ప్రకృతి సంపద, ఎన్నో విద్యుత్ ప్రాజెక్టులు వీటికి కావలసిన సాంకేతిక నిపుణులు విదేశాలనుండి రావాలి. ఇవ్వట యీ నిరుద్యోగులసంఖ్య నానాటికి పెరగాల్సిందే. ఈ నిరుద్యోగ

శ్రీ పొందూరు శారదాకృష్ణ

భయంమూలాన్నే భారతీయ విద్యావేత్తలు ఎంతో మంది విదేశాల్లోనే స్థిరపడి పోతున్నారు. శాస్త్రవిజ్ఞానంలో నోబెల్ బహుమానం పొందిన భారతీయ శాస్త్రవేత్త అయిన డా. ఖొరానా విదేశంలో స్థిరనివాసనే ఏర్పరచుకొన్నారంటే మనదేశపు దరిద్రనిరుద్యోగం వల్లనే.

ప్రభుత్వ దుస్సలహాలు!

సంపదల మధ్యనే దారిద్ర్యాన్ని సృష్టించే మన పెట్టుబడిదారీ నాయకులు యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికిగల మార్గాలను వెతకరు. మార్గాన్ని ఎవరైనా సూచించినా దాన్ని అనుసరించే వివేకముంటే లేదు. ఇక మన రాష్ట్ర సంపదదోచే ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మాత్రం నిరుద్యోగులకు మార్గం చూపిస్తారా ?!

ఉన్న ఉద్యోగాలనే ఊడబెరుకుతూంటే నిరుద్యోగి సమస్యలను ఎలా పరిష్కరించగలుగుతారు? అమధ్యన ఒక కేంద్ర మంత్రి గారు కాబోలు ఒక సలహా యిచ్చారు. "నిరుద్యోగులైన యింజనీర్లు గ్రామాలకు వెళ్ళి బంజరు భూములు సాగు చేసుకొమ్మని" ఎంత చక్కటి సలహా! అసలే దారిద్ర్యంతో అల్లాడుతూ భూస్వాముల దురాగతాలకు గురౌతూ బంజరు భూములను పంచిపెట్టమని కోరే పేద రైతులు నిరంతరం గ్రామాల్లో పెత్తనదారులు దోపిడీలకు లోనయ్యే సామాన్య వ్యవసాయ కార్మికులతో ఇంజనీర్లు పోటీకి దిగాలా?

ఏలాగో వడరాని పాట్లుపడి స్వయం సహాయ ఉద్యమంతో నిరుద్యోగ సమస్యను తీర్చడానికి కృషిచేస్తున్న నిరుద్యోగులకు సాయం చేయడంపోయి యిలాంటి సలహాల నిచ్చే ఈ నాయకులేనా నిరుద్యోగ తీవ్రతను నివారించకలిగేది?

ఏది ఎట్లయినా పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు, ఈ దగుల్బాజీ ఆర్థిక విధానాలు కొనసాగినంతకాలం సాంఘిక దోపిడీలు చేయించే యీ అసమాన ఆర్థిక వ్యవస్థ తొలగేంతవరకూ నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదు అంతవరకు నిరుద్యోగ విభాతభయంకర హస్తాలలో యువకులు నలుగవలసిందే (నా?)

యువకుల కర్తవ్యం

లెనిన్ చెప్పినట్లు ఇది పోరాటాలకు విలయమైన పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అంత్యదశ. ఈ దశలో పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిస్టు వ్యవస్థకు మధ్య సంఘర్షణ పోటీ అనివార్యం. సమ సమాజ నిర్మాణ పోరాటాల్లో యువకుల కర్తవ్యం ఎంతైనా వుంది. యువకుల నుద్దేశించి పీడిత ప్రజల ఆశాజ్యోతి లెనిన్ పలికిన పలుకు "ప్రియమైన యువకామ్రేడ్స్! ఉజ్జ్వలమైన జీవితం ప్రసాదించే వ్యవస్థకోసం మీ నవశక్తులు వినియోగించండేలా మీ కృషిని తీవ్రతరం చేయండి నూతన సమాజానికి మీరు వారసులు."

ఈ వలుకులు సర్వకాల సర్వావస్థల యందు యువకులను ఉత్తేజపరుస్తాయి. నవ చైతన్యాన్ని రేకెత్తిస్తాయి.

నిరుద్యోగానికి పరిష్కారాలు అన్వేషిస్తూనే సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పడానికి పోరాటాన్ని నడపవలసిన కర్తవ్యం యీ నాటి యువకుల మీద వుంది. పార్టీల తేడాలు మరచిపోయి అందరూ ఐక్యంగా నిలబడి నిరుద్యోగ తీవ్రత ను సృష్టించిన అభివృద్ధి నిరోధకుల ప్రయత్నాలను త్రిప్పికొట్టాలి

ఆరోగ్యవంతమైన సలహానిచ్చే నాయకత్వంలో బలమైన ఐక్యతా ఉద్యమాన్ని నడుపవలసిన అవసరం చాలావుంది. ఆర్థిక రంగంలో అరాచకాలని సృష్టించేశక్తులను (వరి) మార్చి పాలకుల విధానాలను సాధ్యమైనంత వరకు మార్చేలా కృషి చేస్తూ, ఆయా సమస్యలకు తగినపరిష్కారమార్గాన్ని ప్రభుత్వం అనుసరించేలా ఐక్యవిదర్శనలను నిర్వహిస్తూ వ్రస్తుత అసమగ్రవ్యవస్థను తొలగించేలా ముందడుగువేయాలి. కేవలం యీ పోరాటాలు, వ్యతిరేక ప్రదర్శనలు, చైతన్యవంతమైన ఉద్యమాలు పట్టణప్రాంతాలకే పరిమితం కాకుండావల్లెల ప్రజలనుగూడ సమీకరించ కలిగివుండాలి అనాదే ఉద్యమం నెరవేరుతుంది.

అభ్యుదయం కాంక్షించే ప్రతి ఒక్కరికి యీ ఉద్యమంలో ప్రవేశం కల్పించాలి. నిరుద్యోగులయిన యువకులు నిరాశపడక ధైర్యంతో దేశంలోని పారిశ్రామికవేత్తలతో తమ సమస్యలగురించి వివరించి వాళ్ళు గూడా నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేలా చూడాలి. ఈ నిరుద్యోగ తీవ్రతకు కారకులైనవారిని నిగ్గదీసి అడగాలి.

ఇంతకూ అన్నిటికన్నా ముఖ్యం ఐక్యత కలిగిన బలమైన ఉద్యమం అవసరం.

పరంపరాభివృద్ధిగా నిరుద్యోగం!

ఆంధ్రప్రదేశ్‌లో 1966 లో 1 లక్ష 43 వేలమందిగా ఉన్న నిరుద్యోగుల సంఖ్య 1968 జూన్‌నెల వచ్చేసరికే 1 లక్ష 62 వేలకు పెరిగింది

	రిజిష్టరు చేసుకున్న నిరుద్యోగులు	ఉద్యోగాలు దొరికినవారు	ఇంకా నిరుద్యోగులుగా ఉన్నవారు
1965	2,51,031	40,966	1.43,690
1966	2,38,401	33,786	1.44,570
1967	2.22,575	22,641	1.57,177
1968 (జూన్)	23,555	1,452	1,62 278

— ఆంధ్ర ప్రభుత్వ - బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్

నిరుద్యోగ సమస్యపై చర్చావేదిక

నేడు యువతరాన్ని ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యపై వారి అభిప్రాయాలను ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి వినిపించేయడం అత్యవసరమని భావించి యిందుపై అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జోగీంద్రసింగ్ దయాళ్ వ్యాసంతో విశాలాంధ్ర "చర్చావేదిక"ను ప్రారంభించింది.

ఏ రాజకీయాభిప్రాయాలు కల్గిన వారైనప్పటికి, అందరినీ వేధించే ఈ సమస్యపై యువతీ యువకు లందరూ తమ అభిప్రాయాలను తెలుపండి. ఉద్యోగ ప్రయత్నంలో మీ అనుభవాలు ఏమిటి? మీరు పరుతున్న బాధలు ఏమిటి? విద్యార్థి దశలో మీరు మీ భవిష్యత్తు గురించి, మీ ఉద్యోగం గురించి కన్నకలలు ఏమిటి? నేటి వాస్తవ ప్రపంచంలో అవి ఏ విధంగా పరిణమించుతున్నాయి? ఇందుకు కారణం ఏమిటి?

దేశ భవిష్యత్తంతా యువతీ యువకుల చేతుల్లో ఉందని నాయకులు వేదికల మీద, రేడియోలోను మీ యువతరాన్ని ఆకాశానికెత్తుతూంటారు, అందుచే మీ వాణిని వారికి, యావత్తు దేశానికి వినిపించండి.

ఈ వారం శ్రీ పొందూరు రాధాకృష్ణ, శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామిగార్ల అభిప్రాయాలను ప్రకటిస్తున్నాం.

[మీ అభిప్రాయాలను సూటిగా, క్లుప్తంగా మూడు నాలుగు పావుటాపుల సైజుకు మించకుండా విశాలాంధ్రకు పంపండి.]

సోషలిస్టు సమాజాన్ని నిర్మించనిదే నిరుద్యోగసమస్య పరిష్కారం కాదు

చదువుకున్న చదువులకు సార్థకం లేని అనేకమంది యువకులు నిరుద్యోగరాక్షసి విషపు కౌగిలిలోకి నెట్టబడుచున్నారు. ఉద్యోగాలు దొరక్క కొందరు సంఘ వ్యతిరేకులుగా మారుతున్నారు. కాలేజీల్లో చదువుకుంటున్నప్పుడు వారు నిర్మించుకున్న అశాసౌధాలనేలరూలి పోతున్నాయి. డిగ్రీలుపుచ్చుకున్న యువకులు రిక్షా వాలాలుగాను, సినిమా హాళ్ళు గేటు కీపర్లుగా వుంటున్నారు. వారి నిజ ఎదిస్థితిని పరిశీలించినప్పుడు ఎంతో హృదయ విదారకంగా వుంటుంది.

ఎంతో కష్టపడి చదివిన తర్వాతకూడా ఉద్యోగం దొరక్కపోతే-అతన్ని నమ్ముకున్న తల్లితండ్రుల పరిస్థితి ఎంత అగమ్య గోచరంగా వుంటుందో చెప్పలేము. ఉజ్వల భవిష్యత్తుకోసం ఉరకలు వేసే విద్యార్థికి ఆ శనిపాతంలా ఎక్కడ పనెళ్ళినా 'నో వేకెన్సీ' అన్న బోర్డులు ప్రత్యక్షమౌతాయి. దాంతో అతని హృదయం ఎంతగా కృంగికృశించి పోతోందో ఊహించడం కష్టం అనేక మంది నిరుద్యోగ బాధ భరించలేక ఆత్మహత్యలకు లోనుకావటం పత్రికల్లో తరచుగా చూస్తున్నాం

ముఖ్యంగా డిగ్రీ చదువులు చదువుకున్న యువకుల ఎదిస్థితి. ఫ్యాక్టరీలలో పని చేసుకుంటున్న కార్మిక యువకుల పరిస్థితి ఒకటిగానే వున్నది. పరిశ్రమలో పెట్టుబడిదార్లు నిత్యం లాకౌట్లు, రిట్రెంచ్‌మెంట్లు ప్రకటించి నిరుద్యోగానికి గురిచేస్తుండడం సర్వసామాన్యమైపోయింది అలాగే పొలాల్లో రెక్కలు ముక్కలుగా చేసి పంటలు పండిస్తున్న వ్యవసాయ కార్మికుల పరిస్థితి కూడా మరీ ఘోరంగా వుంటున్నది. ఉదయం పనుల్లోకి వెళితే-ఉన్న ఉద్యోగం వుంటుందో పోతుందోనన్న భయాందోళనలతో బ్రతుకుతున్నారు కార్మిక యువకులు.

ఈ తీకర పరిస్థితులకు మూలకారణం ప్రభుత్వం అనుసరిస్తున్న భూస్వామ్య - పెట్టుబడిదారీ విధానాలే.

స్వాతంత్ర్యం సిద్ధించి 22 ఏండ్లయినా - తిండికి-గుడ్డకు-గూటికి-ఉద్యోగానికి కూడా కరువు ఏర్పడినదంటే-ప్రభుత్వం సోషలిస్టు

శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి

సూత్రాలను అమలుజరపనందువల్లనే ఈ దుర్గతి సంప్రాప్తమౌతున్నది.

సోషలిస్టు దేశాల్లో ఉద్యోగ గ్యారంటీ

సోషలిస్టు దేశాల్లో చదువుకుంటున్న యువకులకు భవిష్యత్తుకోసం ఆలోచించుకోవలసిన పనిలేదు. డిగ్రీలు చేతికి రాకముందే - వారికి ఉద్యోగవకాశాలు ఆ ప్రభుత్వాలు కలిపిస్తున్నాయి. అందుచేతనే అద్భుతి యువతరం అన్ని రంగాల్లో ముందుకు పోగలుగుతున్నారు.

ప్రధానంగా మన దేశంలో చదువుకున్న యువకులకు ఉద్యోగం గ్యారంటీ అన్న భావం కలగడంలేదు. ప్రతివారికి ఉద్యోగావకాశాలు ఉన్నప్పుడే దేశ పురోభివృద్ధికి తోడ్పడగలుగుతారు. అంతేకాని - "దేశాభివృద్ధికి యువకులు కృషి చేయండని" ఉపన్యాసాలు యిచ్చినంతమాత్రాన సరిపోదు.

ముఖ్యంగా మనదేశ నాయకులు సోషలిస్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని వదే వదే చెప్పడం జరుగుతోంది. సోషలిస్టు సూత్రాలను ఎంతవరకు అమలు జరుపుచున్నారో మనకు తెలియందికాదు.

పరిశ్రమలను జాతీపరం చేసినప్పుడు,
దున్నేవానికి భూమి పంచినప్పుడు,
బ్యాంకులను జాతీయం చేసినప్పుడు,

నాయకులుచెప్పే సోషలిజం అమలుకు వస్తుంది అంతేకాని అవేమీఅమలుపర్చకుండా సోషలిజం గురించి ఉపన్యాసాలు యిచ్చినంత మాత్రాన దేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావు. నిరుద్యోగ సమస్య అంతకన్న పరిష్కారంకాదు సోషలిజం నిర్మాణానికి కృషి చేసినప్పుడే నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడనికి అవకాశమున్నది

భూస్వామ్య - పెట్టుబడిదారీ విధానాలు అమలులో వున్నంతకాలం నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేదు.

సోషలిస్టు సమాజ నిర్మాణంలోనే నిరుద్యోగానికి తావులేకుండా పోతుంది. యువకులు కంటున్న కలలు పలించాలంటే సోషలిజ మొక్కటే మార్గం

కలకత్తాకు 30 మైళ్ళ దూరంలో నిన్న రాత్రి ఒక కారులో ప్రయాణం చేస్తున్న దంపతులపై ఒక దొంగల గుంపు దాడిచేసి మొత్తం సొమ్ము లూటీచేసి, పారిపోతూ కారు సాంబిలుకూడా వారు వదకు ఎత్తుకు పోయారు

నిరుద్యోగం అంటే ఎరుగని సోవియట్ యువజనులు

సోవియట్ యూనియన్ శ్రామిక శక్తిలో నూటికి 50 వంతులు యువజనులే. ఉపాధ్యాయులు, ఇంజనీయర్లు, డాక్టర్లలో సగంపుంది 30 సంవత్సరాలలోపువారే.

నిరుద్యోగం అన్నమాట కేవలం పుస్తకాలలో, విదేశ వార్తలలో మాత్రమే సోవియట్ యువతీయువకులు ఎరుగుదురు.

అమెరికాలోని 25 సంవత్సరాల లోపు ఉండే యువతీయువకులలో 10 లక్షల మందికి ఉద్యోగాలులేవు.

ఇటలీలో ప్రతీ ఏటా ఉద్యోగాల మార్కెట్‌లో ప్రవేశించేవారు 5 లక్షల మంది ఉంటే అందులో 3 లక్షల మందికి మాత్రమే ఉద్యోగాలు దొరుకుతాయి.

దుఃఖిత

శ్రీ పై. బాలయ్య

కడుపుకోత!

"ఏమమ్మా? భరతమాత!
ఎందుకిలా ఉన్నావు?
నీ తనయులు అసువులొడ్డి
నీకు స్వేచ్ఛ కలిగించిరి
ఇరువదేండ్ల స్వేచ్ఛ నిన్ను
యించుకయును మార్చలేద!
సంతోషము నీ ముఖమున
యింతేనియు కనుపించదు.
కడుచోద్యం బాయె మాకు
కారణమ్ము తెలుపవమ్మ!!"

* * *

"కడుపు చించుకొన్న యెడల
కాళ్ళమీద పడు నటంచు
ఎన్నాళ్లీ కడుపు కోత
ఎదలోనే దాచగలను!
ఈ భారత జాతి యెల్ల
నా కూరిమి సంతతి గద!
వీరిలోన బలము గలుగు
వారలు పెతనము నెరపి
బలహీనుల నణగ ద్రొక్కి
బాధల నొందించుండ
పోనిమ్మని - బాధపడక,
నే నెట్టుల సంతసింతు!!"

* * *

"సంతతిలో కొంతమంది
సకల సుఖము లొందుచుండ
కొంతమంది ఆకలితో
కుమిలి, కుమిలి ఏడ్చుచుండ
కన్న కడుపు దీని గాంచి
కాలిపోక, హర్షించునె!!

* * *

"అన్యాయము జరిగినదని
ఆక్రోశించే విద్దల
నేమని యోదార్చగలను!
ఎంత సేపు నిలుప గలను!!
వీరి మధ్య నెపటికైన
పోరు జరిగి తీరును గద!
అది చూచుట కంటె నాకు
ఆత్మహత్య నయము గదా!
ప్రతిక్షణ మాభయము తోడ
బ్రతుకు వెళ్ళదీయు చుంటి!
సంతోషమ్మెటుల నింక
సమీపించగలదు నన్ను!!"

—చిరమన శ్రీనివాసులు

"వాటికి కూడా రెండు ఆటలు పోనిమ్ లేకపోతే ఉద్యమం అణిచివేస్తారని మనల్ని పోలీసు స్టేషనుకు పట్టుకొని పోగలరు"

— by agreement with Sankar's Weekly.

మానవత్వం

శ్రీ పోదూరి రామ్మోహన్

పొద్దెండింటికి భోంచేసి నడుంవాల్చిన రాజారావు రెండింటికి లేచాడు లేవగానే అతని భార్య సరస్వతి, "మీకోసం ఎవరో గంటనుంచీ కాచు కూచున్నారండీ పాపం" అన్నది రాజారావు బద్ధకంగా వచ్చు విరుచుకుని "ఓహో" అన్నాడు నిర్లక్ష్యంగా గంటనుంచీ తనకోసం నిరీక్షిస్తున్న వ్యక్తిని అడుగ్గా వెళ్ళి చూడవలసిన అగత్యం కనిపించలేదు రాజారావుకు నిబ్బరంగా ముఖం కడుక్కుని, కాఫీత్రాగి, బట్టలు మార్చుకుని బయటకు వచ్చాడు

తను వూహించినట్టే బయట రంగారెడ్డి వున్నాడు. తనకోసం నిరీక్షించేవాళ్ళని రాజారావు వూహించగలడు. ఏ పైళ్లు కావాలని తొక్కిపెడతాడో- ఆ పైలు తాలూకా వ్యక్తులే తనకోసం ఇంటిదగ్గరకు వస్తారు. వాళ్ళదగ్గర బెట్టుచూపితే తప్ప ప్రయోజనం వుండదు

రంగారెడ్డిని చూచి రాజారావు ముఖం చిట్లించేడు "మాటి మాటికీ ఇంటిదగ్గరకు ఎందుకు వస్తారండీ. ఏదైనా పని వుంటే ఆఫీసులో కలిస్తే బాగుంటుంది. మే మున్నది పనులు చెయ్యడానికే కదండీ. రిమిషాలమీద కాగితాలు పైకిపోవాలంటే ఎట్లాకుదురుతుంది. చెబితే అర్థంచేసుకోరేం" అన్నాడు. "క్షమించాలి. మన పైలుకాస్త తొందరగా పుటప్ చేస్తేతప్ప లాభంలేదండీ. చాలా ఇబ్బందుల్లో వున్నాను. ఇందాకా మేనేజరుగారితో కూడా కలిశానండీ, అంతా నెటిల్ అయిపోయింది." అంటూ రంగారెడ్డి మూడు వచ్చినోట్లు అందించాడు.

రాజారావు నోరెత్తలేదు. నోట్లు తీసుకుని జేబులోదూర్చి "సరస్వతీ! రెడ్డిగారికికాఫీపట్రా" అన్నాడు. ఇందాకట్నించీ - సరస్వతి తలుపు చాటునవుండి అంతా గమనిస్తూనేవుంది భర్త జేబులో పడ్డనోట్లు చూచింది. అవిడకు అంతులేని ఉత్సాహం పుట్టుకొచ్చింది గబగబా వెళ్ళి,కాఫీ తెచ్చి ఇచ్చింది. రంగారెడ్డి కాఫీ తాగి వెళ్ళాడు.

రాజారావు కుర్చీలోకూచుని సిగరెట్టు కాలుస్తున్నాడు. కాసేపటికి సరస్వతి ఇంట్లోకి వెళ్ళి, సుశీలను వెంటబెట్టుకుని రాజారావు గదిలోకి ప్రవేశించింది. సరస్వతీ, సుశీల రాజారావు కెదురుగా నిల్చున్నారు. వారి రాకలోని వుద్దేశం అతనికి అర్థమయింది అయినా ఏం మాట్లాడలేదు అతను.

'అయితే మీరివుడు బజారుకువెళ్తున్నారా!' కాసేపుండి సరస్వతి ప్రశ్నించింది అప్రశ్నలోని సూచనను రాజారావు గమనించకపోలేదు.

"ఏమిటి విషయం" అన్నాడు కనుబొమ ఎగరేస్తూ.

సరస్వతి సుశీలను చూపిస్తూ "అదేనండీ మీ చెల్లెలకేమైనా బట్టలు తెస్తారేమో అని. పాపం ఓణీలన్నీ పోయాయండీ" అన్నది.

"నరే. మరయితే నీకేంబజారంలేదా?" లేస్తూ అన్నాడు రాజారావు.

"అబ్బే నాదేముంది లెండి? ముందు సుశీలకూ. పిల్లలిద్దరికీ లెండి నా బట్టల కేమొచ్చె."

"లేదు. అందరికీ ఒకేతూరి తెస్తాలే. మళ్ళీ మళ్ళీ నే తిరిగిరావలేను."

"సరే, మీ యిష్టం - పిలుంటే లెండి అలాగే" అన్నది ఆమె.

రాజారావు గది నుంచి బయటకు వచ్చి, "అయితే, బట్టలేనా, ఇంకేమైనా తేవాలా?" అన్నాడు సరస్వతి నుద్దేశించి

"ఇప్పటికైతే బట్టలు చాలెండి. అం మరచాను. వచ్చేప్పుడు రిజెలో రండి దాబూ, త్వరగావస్తే, అందరం భోంచేసి సినిమాకు వెళ్ళాలను కుంటున్నాము మేము" ప్రతిపాదించింది స్వరస్వతి.

"వద్దులేవోయ్ ఇన్వాళ సినిమాకు, రేపో ఎప్పుడో తప్పకుండా వెళ్దాం."

సరస్వతి ఒప్పుకుంది. రాజారావు యిల్లు విడిచాడు

తర్వాత ఓ గంటా గంటన్నరకు మూడు ప్యాకెట్లతో రాజారావు ఇంట్లో ప్రత్యక్షమయ్యాడు. సరస్వతి, సుశీల, పిల్లలు బట్టలు చూసి తెగ మురిసిపోయారు. అన్నీ ఖరీదైనవే, పైగా ఉల్పాగా వచ్చిన డబ్బుతో కొన్నవాయె. మురిసిపోక, బట్టలమీద ఇంత ఖర్చాయనే అని బాధ పడేందుకు వీలే లేదు.

ఎవరిబట్టలు వాళ్ళు సర్దుకున్న తర్వాత, సరస్వతి రాజారావు దగ్గరకొచ్చి "మరి స్నానం చేస్తారా ఇప్పుడే! కాసేపు రెస్టు తీసుకుంటారా?" అన్నది.

"స్నానం రాత్రికి చేస్తానోయ్. చూడు సరస్వతి ఇంట్లోచక్కెరా.నగ్గబియ్యం వున్నాయా?" అన్నాడు రాజారావు.

"వున్నాయండీ ఏం చేయమంటారు."

"రాజారావు కాసేపు వూరుకుంటే, "కీకు చెయ్యి సరస్వతీ, రాత్రికి మనింటికో అతిథి వస్తాడు. "అంటూ లేచి గుమ్మం దగ్గరకు వచ్చాడు.

సరస్వతి వెనకాలేవచ్చి "ఒకరేనా?" అన్నది.

"ఆఁ"

"ఎవరేమిటి?" సాగదీసింది.

"వాడే నా ప్రెండు చలపతి"

సమాధానం విని సరస్వతి ఉలిక్కిపడింది

రాజారావు వీధిలో వెడుతున్నాడు. సరస్వతి గుమ్మంలో నిల్చుంది వద్దనుకున్నా తన మనసు చలపతిమీదికే తిరుగుతున్నది. వాడు పిల్చుకొచ్చేది ఆ చలపతినేనా? అయ్యుండదు ఎహూతా టీవర్ చలపతినే అయ్యుంటుంది. ఏమైతేనా 'ఆ చలపతి'నే పిల్చుకొచ్చినా ఆశ్చర్యంలేదు 'ఆచలపతితో' కూడా వీరికి మంచి స్నేహితముండేట్లు వాడు తనలో ఒకతూరి అన్నట్లు జ్ఞాపకం

సరస్వతి ఆలోచనలోంచి తేరుకుని ఇంటోకి వెళ్ళి వంట ప్రయత్నంలో మునిగిపోయింది.

సరిగ్గార్నాలుగ్గంటలకల్లా రాజారావు చలపతిని వెంటబెట్టుకుని వచ్చాడు వరండాలోకుర్చీలు వేసుకుని ఇద్దరూ నిర్వాపాజీ మాట్లాడుకుంటున్నారు.సంభాషణనికేవలం ఒకవిషయానికిపరిమితం చేయకుండా వేపకాయ దగ్గర్నుంచీ వేదాంతందాకా గట్టిగా మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో సరస్వతి వరండాలోకి వచ్చింది. వాళ్ళను అన్నానికి లేవమనేందుకు వచ్చింది. ఆమె ఆమెరాకతో సంభాషణ ఆగి పోయింది, సరస్వతి చలపతి వైపు చూపినక్షణమే ఆమె ముఖం వివర్ణమైంది, ఆమె గిరుక్కున ఇంట్లోకి వెళ్ళి పోయింది

"వంట యిందా సరస్వతీ" అంటూ రాజారావు లేచి ఆమెను వంటగదిదాకా అనుసరించాడు, అతను ఆమె దగ్గరగా నిల్చుని "వంటయిందా, "అన్నాడు. "ఆఁ" సమాధానంలో ఆగ్రహం చిరాకు కనిపిస్తున్నై.

"మరి కూర్చోమా?"

ఆమె పలకలేదు, ఉలకలేదు ఓరిగే పట్టూర్పులువిరుస్తోంది. ముఖంలో ఆగ్రహం చిరాకు తగ్గలేదింకా.

"లేటుగా వచ్చామని కోపమా?" అనున యిందబోయాడు అతను.

ఆమె ఆగ్రహం పెట్టలేకింది.

"లేకేంఖర్మం. అసలు రాకుండా వుండవలసింది."

తీక్షణంగా అన్నది.

రాజారావు కాస్త వికిలుడై పోయాడు.

"ఏమిటి సరస్వతీ నీవంటున్నది"

సరస్వతి ఏం సమాధాన మివ్వలేదు. అతను ఆమె దగరకు వచ్చి భుజాలపై చేతులు వేసి "మరెందుకంత కోపం" అన్నాడు.

"ఏమిటో ఆ నిర్వాకం?" కటువుగా అడిగాడు. "ఛీ! నా నోటితోనే చెప్పాలా?" ఆమె అసహ్యంగా ముఖం పక్కకు తిప్పుకున్నది.

రాజారావుకు ఆమె ధోరణి బొత్తిగా బోధపడలేదు. కొన్ని క్షణాల తర్వాత,

"నీకేమైనా పిచ్చెక్కిందా సరస్వతీ" అన్నాడు. మీరుచేసిన నిర్వాహకాన్ని చూసి వెళ్ళమని సమాధానం వచ్చింది.

అమెతన కోపాన్నీ, అసహ్యాన్నీ మాటల రూపంలో వ్యక్తంచేసింది. "అడ్డమైన వాళ్ళనీ అన్నానికి ఆహ్వానించేంత పిచ్చి నాకింకా పట్టలేదు"

రాజారావుకు సరస్వతి ధోరణి కొద్దిగా బోధపడింది. కాసేపుండి అతను, "ఏమిటి చలపతివిషయమేనా నీవంటున్నది"అన్నాడు "అ (ప్రబుద్ధునిగురించే"

"చలపతిని గురించి నీకు పూర్తిగా తెలియదు సరస్వతీ తెలుస్తే ....." అతని మాటను పూర్తికానివ్వలేదు ఆమె.

"నాకేకాదు ఈ వీధికంతా తెలుసు ఆ పిచ్చిజ్జి గురించి"

"ఏమిటి తెలుసు నీ తలకాయ" అనిహృదయం బద్దలవుతున్నది. ఆమె మాటలు విని.

సరస్వతి చెక్కిళ్ళపై కన్నీరు దుముకుతున్నది, ఏడుస్తూనే, "అసలు నన్ను మీరో సంసారస్త్రీగా తలస్తే, ఆ చలపతికి నాచేత అన్నం పెట్టించడానికి ఒప్పుకునే వారు కాదు. నన్ను మీరు బాధపెట్టాలనే .." ఎడుపు ఆపివేసింది. ఆమె మాటల్ని కన్నీళ్ళు తుడుచుకుంటూ చలపతి వేపు చూస్తున్నది ఆమె. అతను మెల్లిగా ఇలా అన్నాడు. 'చలపతీ-చలపతి పరిస్థితి తెలిసినవాళ్ళెవరూ చలపతినికంగుడించుకోరు. సరస్వతీ అతనలా మారిపోయాడంటే .." అమెమెంటనే లంఘించుకుంది. "ఛీఛీ మళ్ళీ సమర్థిస్తున్నారో అనిపిస్తున్నా? పరిస్థితులట పరిస్థితులు. ఎంతదారుణమైన పరిస్థితుల్లో చిక్కుకుంటేమాత్రం - మానవత్వం వున్న మనిషి భార్యను-అగ్నిసాక్షిగా పెళ్ళాడిన కార్యను ఆ ఒకరికి, ఛీ! ఎంతసిగ్గు మాలినపనండీ."

చలపతి మానవత్వాన్ని అభినందించే సరస్వతి మానవత్వాన్ని తెలుసుకుని, రాజారావు విస్తుపోయాడు. తోటి మానవుడు ఆక

సినిమా

'కుంకుమ బరణి'' చిత్రంలో రాజశ్రీ, అనంద్ సోనా

చిత్ర సమీక్ష

కుంకుమ బరణి

స్త్రీకి సౌభాగ్య చిహ్నం కుంకుమ. ఆ కుంకుమని స్త్రీలు ప్రాణప్రదంగా బరణిలో భద్రపరుస్తారు. ఆ కుంకుమ బరణే స్త్రీకి భాగ్యమైనా, సౌభాగ్యమైనా. తరతరాలనుంచి వస్తున్న ఆ కుంకుమ బరణి కథ్రువుల చేతిలో పడటంతో స్త్రీ సౌభాగ్యమూ భాగ్యమూ ఈ చిత్రంలో ఆపసవో చిక్కుకుంటాయి. 'పిరి సంపదలకన్నా స్త్రీకి సౌభాగ్యమే మిన్న' అని నిరూపించే చిత్రమే చిన్నీ బ్రదర్స్ చేనర్ క్రింద అంజలీ దేవి సమర్పించిన 'కుంకుమ బరణి'.

కోహినూర్ తరువాత అంత విజయగలిగిన తంద్రకాంత అనే వజ్రంకోసం ప్రొఫెసర్ సారనాథ్ (గుమ్మడి) పరిశోధన సాగిస్తూ వుంటాడు. ఒక రాజ కుటుంబం నుంచి వంశ పారంపర్యంగా వస్తున్న ఒక కుంకుమ బరణి ప్రస్తుతం విజయలక్ష్మి (అంజలి) ఆధీనంలో వుంటుంది. విజయలక్ష్మి భర్త మోహన్ (కాంతారావు) కోటీశ్వరుడైన అమరనాథ్ (రాజనాల)వద్ద పని చేస్తూ వుంటాడు.

పైకి పెద్దమనిషిగా కనబడే, లోపలనే అ వక్రబుద్ధి కొనసం తనయురాతో ఎప్పటికప్పుడు అమర్‌నాథ్ ప్రయత్నాలు సాగిస్తూ వుంటాడు. పరిశోధనలో కొంత సమాచారం సేకరించిన ప్రొఫెసర్ మోహన్, విజయలక్ష్మిని వజ్రానికి వారసురాలని గ్రహించి మోహన్‌కుపరిశోధన తాలూకు కొన్ని కాగితాలు ఇస్తాడు.

అమర్‌నాథ్ ముఠా సారనాథ్‌నుహత్యచేసి, ఆ కాయితం సంగ్రహించి మోహన్‌పై హత్యానేరంమోపి అతన్ని జైలుకు పంపించడంతో కథ మలుపులుతిరుగుతుంది. మోహన్ తమ్ముడుఆనంద్ (శోభన్‌బాబు) కాస్టెన్ కేశవరావు (పసుపులేటి రంగారావు) కుమార్తె ఉష (రాజశ్రీ) ప్రేమించుకుంటారు. అమర్‌నాథ్‌గారల పట్టి తార (విజయ లలిత) ప్రేమను ఆనంద్ తిరస్కరించడంతో అతనిపై పగపట్టిన తార తనను బలత్కరించాడని నేరం మోపుతుంది. దిక్కుతోచని ఆనంద్ హైదరాబాదు పారిపోతాడు

భద్రను కిడ్నాప్‌చేయాలని కంకణం కట్టుకున్న విజయలక్ష్మి ఆనంద్, భద్రయ్య సహాయంతో అమర్‌నాథ్ అసలు రూపం గ్రహించి అతను చేజిక్కించుకున్న తన కుంకుమ బరణిని తిరిగి సంపాదిస్తుంది కాస్టెన్ కేశవరావ్ కుంకుమ బరణిలోని అసలు రహస్యం కనుక్కుని వజ్రం అచూకీని ఆనంద్ సహాయంతో కనిపెడతాడు. కోర్టులో మోహన్ దోషి అని తేలి విడుదల అవుతాడు. చివరలో అమర్‌నాథ్ అతని మరాను పోలీసులు బంధిస్తారు. ఆనంద్ - ఉష, భద్రయ్య - లతల వివాహంతో కథ సుఖాంత మవుతుంది.

సంగీతం ఆదినారాయణరావు సమకూర్చారు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య లక్ష్మీ ఫిలింస్‌ద్వారా ఈ చిత్రం ఆంధ్రలో విడుదలైంది.

— సూర్యమోహన్.

విడుదలకానున్న చిత్రాలు

గ్రామదేవతలు

డిసెంబరు 6న విడుదల

సుగంధీ పిక్చర్స్‌వారి "గ్రామదేవతలు" నవంబరు-డిసెంబరు కు విడుదల కాయిదా పడింది. ఈ చిత్రంలో జగ్గయ్య, కరం, రాజశ్రీలు నటన. దూరిపాక తదితరులు ప్రధానపాత్రలు నిర్వహించారు.

ఈ చిత్రానికి సి. యస్. రావు దర్శకుడు ఆంధ్రలో మోహన్‌ఫిల్మ్స్‌వారి ద్వారా విడుదల కానున్నది.

"జీవితాలు"

నవంబరు విడుదల

కల్పనల్ ఆర్ట్స్ వారి "జీవితాలు" నవంబరు ఆఖరులో విడుదల కానున్నది. ఈ చిత్రంలో అందరూ నూతన నటీనటులే. ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ వి. యస్. మూర్తి: నిర్మాత. పై. వెంకోబరావు. రచన: వేణు.

ఆంధ్రలో త్రిపుర ఫిలింస్. రాయలసీమ, మైసూరు నటేక్ ఫిలిం ఎక్సేంజి వారి ద్వారా విడుదల కానున్నది.

వెయ్యిరూపాయలు నోటు

నవంబరు 22 విడుదల

ఏ. యస్. ప్రొడక్షన్స్‌వారి "వెయ్యి రూపాయనోటు" చిత్రం నవంబరు 22వ తేదీ ఆంధ్రలో విడుదల కానున్నది. ఈచిత్రంలో సావిత్రి, రాగిణి, నాగేష్ తదితరులు నటించారు.

ఈ చిత్రానికి దర్శకుడు కె. యస్. గోపాలకృష్ణ, సంగీతం కె. వి. మహదేవన్, యస్ హనుమంతరావు.

రాజలక్ష్మి వారి చిత్రం

వి. రామచంద్రరావు దర్శకత్వంలో సుందర్‌లాల్ నహతా. దూండీలు నిర్మించే సాంఘిక చిత్రంలో కృష్ణ, రేలంగి, పద్మనాభం. వాణిశ్రీ, విజయలలిత, యస్. వరలక్ష్మి మున్నగు వారు నటిస్తున్నారు. స్వరకల్పన కోదండపాణి, సంభాషణలు ముళ్ళపూడి వెంకటరమణ,

రవిచిత్ర ఫిలిమ్సు

నిర్మాత వై.వి. రావు "భలేదొంగ" అనే క్రయిమ్ థ్రిల్లర్‌ను ప్రారంభమైంది. కృష్ణ, రాజనాల, రాజబాబు ... సత్యనారాయణ, విజయలలిత, విజయనిర్మల, నటిస్తున్నారు. సంభాషణలు మహారథి, చిత్రీకరణ: ఎస్. ఎస్. లాల్, స్వరకల్పన. సత్యం, దర్శకత్వం; కె.ఎస్. ఆర్. దాస్:

మాస్టర్ పుద్రాస్

టైగర్ ఎంటర్ ప్రైజెస్ వారి చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, చంద్రకళ, ముక్కామల, నాగభూషణం, నెల్లూరు కాంతారావు ముఖ్య పాత్రధారులు, స్వరకల్పన: టి. చలపతిరావు లోగద ఎన్నో చిత్రాలకు ఛాయాగ్రహణం నెరపిన శ్రీధరరావు ఈ చిత్రానికి దర్శకుడు. కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే రాశారు.

"సుడిగుండాలు" చిత్రం నిర్మించిన చక్రవర్తి చిత్ర రథసారథులు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, ఆదుర్తి సుబ్బారావు

ప్రాంతీయ భాషా ఉత్తమ చిత్రంగా

'సుడిగుండాలు' ఎన్నిక

కేంద్ర ప్రభుత్వం 1967 ఉత్తమ చిత్రాలకి ప్రకటించిన జాతీయ అవార్డుల పత్రకంలో ఉత్తమ ప్రాంతీయ భాషా చిత్రంగా తెలుగులో "సుడిగుండాలు"కి రు 5 000 నగదు బహుమతి, దర్శకునికి వెండి పతకం లభించాయి.

దర్శకుడు ఆదుర్తి నటుడుఅక్కినేని సంయుక్తంగాచక్రవర్తిచిత్రచేనర్ క్రింద ప్రయోగాత్మకంగా నిర్మించిన "సుడిగుండాలు" చిత్రం ఈపాటికే 1967 రాష్ట్రప్రభుత్వం 'బంగారు నంది'ని గెలుచుకుని వుంది.

'హతేబజారీ' అనే బెంగాలీ చిత్రం భారతదేశం మొత్తంమీద ఉత్తమ చిత్రంగా ఎన్నికై బంగారు పతకం పొందింది.

ఈ చిత్రం నిర్మాత శ్రీ అషిమ్‌దత్ రు 20,000, దర్శకుడు తపన్ సిన్హా రు 5,000 నగదు బహుమతి పొందుతారు.

'ఉపకార్' హిందీ చిత్రానికి రెండవ ఉత్తమ చిత్రంగా ప్రత్యేక అవార్డు యివ్వబడినది. ఈ సంవత్సరమే ప్రత్యేక అవార్డు యివ్వడం ప్రవేశపెట్టబడింది.

ఈ చిత్ర నిర్మాత శ్రీ ఆర్. ఎస్. గోస్వామికి రు 5000 నగదు లభిస్తుంది.

ఈ చిత్ర దర్శకుడు మనోజ్‌కుమార్‌కు పతకం యివ్వబడుతుంది

ఈ సంవత్సరం ఉత్తమ నటుడుగా ఉత్తమ్‌కుమార్, ఉత్తమ నటిగా నర్గీస్ ఎన్నికైనారు. చాలా కాలం తర్వాత సినిమాల్లో కన్పించిన నర్గీస్ ఉత్తమ నటిగా ఎన్నికైనది. "రాత్ ఔర్ దిన్" చిత్రంలో నటనకు ఎన్నికైనది "చిడియా ఖానా" "ఆంటోనీ ఫిరింజీ" చిత్రాలలో నటనకు ఉత్తమకుమార్ ఎన్నికైనాడు.

"కన్నడన్ కరుగై" తమిళ చిత్రానికి సంగీత దర్శకత్వం వహించిన శ్రీ కె.వి. మహదేవన్ ఉత్తమ సంగీత దర్శకుడుగా ఎన్నికైనారు.

ప్రసంవ ప్రఖ్యాతి గాంచిన సత్యజిత్ రాయ్ ఉత్తమ దర్శకుడుగా ఎన్నికైనారు, వీరు "చిడియాఖానా" చిత్రం దర్శకత్వానికి ఉత్తమ దర్శకుడుగా ఎన్నికైనారు.

ఈ సంవత్సరం బహుమతులలో అనేక కొత్త పతకాలను ప్రవేశపెట్టి నటీనటులను. దర్శకులను, మొత్తంగా సినిమాపరిశ్రమలోనివారిని ప్రోత్సహించే నిమిత్తం ప్రకటించడం జరిగింది.

పైనిర్ణయాలను జాతీయ అవార్డుల కేంద్ర కమిటీ నిర్ణయించి ప్రకటించింది.

"జీవితాలు"చిత్రంలో నూతననటి సావిత్రి

సంక్షిప్త వార్తలు

* "బంగారు సంకెళ్లు" నిర్మాత వి. సత్యనారాయణ ఏలూరులో శుక్రవారం ఆకస్మికంగా కన్నుమూశారు.

* మేకప్ భద్రయ్య కొందరు స్వగ్రామ వాస్తవ్యులతో కలిసి "హం దోనో" అనే రంగా తెలుగులో నిర్మించే సాంఘిక చిత్రంలో శోభన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

* శ్రీరామా పిక్చర్స్‌వారి "పార్వతీ పరమేశ్వర్లు"కు గాను శుక్రవారం న్యూటోన్ స్టూడియోలో జలంధర్‌గా రాజనాల, అతని అనుచరులుగా మోతుకూరి సత్యం, కోళ్ళ సత్యంలు నటించిన కొన్ని ఘట్టాలు యిటీవల చిత్రీకరించారు.

* నవంబరు 3 వ తేదీన ఎద్దుశ్రీ శివాజీ గణేశన్ కుమార్తె వివాహ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావుమద్రాసుకువచ్చారు

చిత్ర సమీక్ష

కహీ ఔర్ చల్

నిజమైన ప్రేమ త్యాగాన్ని కోరుతుందని అంటారు. అయితే ఉద్రేకంతో ప్రతీకారాన్ని నైతం కోరుతుందనటలో సందేహం లేదు తను అన్నింటికన్నా మిన్నగా ప్రేమించే అర్ధాంగినే పరపురుషుని బాహుబంధనాల్లో చూస్తే ప్రతీకార కాంక్ష పరవళ్లు త్రొక్కుతుంది.

వెయం ఫిల్మ్స్‌సమర్పించిన "కహీఔర్ చల్"చిత్రానికి మూలాధారమిదే మెకానికల్ యింజనీరు శైల్‌దత్ (దేవానంద్) అర్ధాంగితో గూడి విమానాశ్రయానికి వచ్చి ఆమె వీడ్కోలుతో విమానమెక్కి బయలుదేరుతాడు. అయితే ఆ విమానం ఇమ్యంచేరకమునుపే ఒకపాట్టు చెడిపోయినందున తిరిగి క్రిందికి వస్తుంది. శైల్‌దత్ గృహోన్ముఖుడైనాడు. తనసే హితుడైన పాల్ బాహువుల్లో చలువుతున్న తన భార్యను చూచటంతోనే అదాపు మతిపోయినస్థితి ఏర్పడుతుంది పాల్‌నువెన్నంటి పాల్‌గుదిరోనే పిష్టలతో కాల్చుతాడు. అతనుదనిపోయాడని తనకు ఉరిశిక్షపడని పారిపోయి సముద్రంలో దూకుతాడు. అలలను కొట్టుకొని ఒడ్డుకుచేరుతాడు.

ఆ తీరం చేపవననే నివశిస్తున్న రజని (అశాపరేఖ్) అతన్ని కాపాడి,తిరిగి ఆరోగ్యవంతుణ్ణి చేస్తుంది క్రమేపీ రజని శైల్‌ను ప్రేమిస్తుంది. శైల్ తన గాథను వివరిస్తాడు.

ఇరువురుహృదయాలను పరస్పరం అంకితం చేసుకుంటారు అయితే ఈలోపు శైల్ జీవించి వున్నట్లు పోలీసులకు తెలిసి రజని గృహంవద్దనుహరావేసి శైల్‌నుమెడకడిస్తారు. శైల్ తిరిగిగాల్‌గదిగి వెళతాడు. పాల్‌గాంతు వినిపిస్తుంది. తాను హత్యచేసినవ్యక్తి బ్రతికి వుండటమూ అనీ అచ్చటు వొంది తను పేర్చిన తూటాలు పాల్‌కు తగలలేదని, పాల్ అలా మరణించినట్లు నటించాడని. అదేరోజు తన భార్య పాల్ వద్దకు పరుగెడుతూ కారు క్రింద పడి మరణించినట్లు తెలుసుకుంటాడు

ఇంతకాలం హంతకుడననే భయంతో పోలీసులను చూసి పారిపోయినందుకు సిగ్గుపడతాడు. తల్లిదండ్రుల సమక్షంలో రజనితో పరిణయం నిశ్చయ మౌతుంది.

ఈ చిత్రంలో అన్నింటిని మించి ప్రసంశించవలసింది జాల్ మిస్త్రి పోటోగ్రఫీ బహుశా చిత్ర నిర్మాణం తనదే అయినందున అంత శ్రద్ధ చూపారేమో. మ్యూజిక్-శంకర్ జైకిషన్, రచన డైరెక్షన్- విజయానంద్

— యం. సుబ్బారావు

"బందిపోటు దొంగలు" చిత్రంలో జగ్గయ్య - జమున

చిత్రాల కథాకమామిషు

బంగారు పంజరం

"ప్రమదులు బాలను రామా" అన్న పాటను ఈ మధ్య వాహినీవారు, వారి 'బంగారు పంజరం' చిత్రానికిగాను - చిత్రీకరించారు. పూజామందిరంలో శ్రీరంజని ఆ పాటను పాడుతుంది. ఆ మధ్య వాహినీ యూనిట్ కడప ప్రాంతాలకు వెళ్ళి వారం రోజులపాటు అవుట్‌డోర్ జరిపారు. వాణిశ్రీ మీద ఒక పాట, కొన్ని దృశ్యాలూ అక్కడ షూట్ చేశారు. వాణిశ్రీ శోభన్‌బాబు,కాకరాల మొదలైనవారు ఆ షూటింగ్‌లో పాల్గొన్నారు. 'బంగారు పంజరం'చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ కార్యక్రమాలన్నీ పూర్తయినాయి

ఈ చిత్ర కథనూ, మాటలనూ రాసినవి- పాలగుమ్మి పద్మరాజు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, శ్రీశ్రీ పాటలు రాశారు, సంగీత దర్శకులు - యస్. రాజేశ్వరరావు, బి గోపాలం: నిర్మాత, దర్శకుడు—బి. యస్. రెడ్డి

భలేరాజా

కళాచిత్రవారు నిర్మిస్తున్న సాంఘికచిత్రానికి "భలేరాజా"అని పేరుపెట్టారు. శ్రీ వెంకటేశ్వరి మూవీటోన్‌లో ఈ చిత్రానికి షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంతవరకూ మూడు రీళ్ళ చిత్రం తయారైంది ఇటీవలే వీరు - 'మదినిండెను వేడకనలే, మధుగీతిక చేదాయె' అనే పాటను చిత్రీకరించారు. ఈ పాటను శ్రీశ్రీ రాశారు, వసంత, బెంగుళూరు లత పాడారు ' సంగీత దర్శకుడు - పాలూరి రాజేశ్వరరావు.

హరనాథ్, రామ్మోహన్, నాగయ్య నాగభూషణం, రాజబాబు, త్యాగరాజు అప్పారావు రాజశ్రీ, శ్రీరంజని- హేమలత ఛాయాదేవి, మీనాకుమారి ఇందులోని ముఖ్య పాత్రధారులు.

దాసం గోపాలకృష్ణ ఈ చిత్రానికి మాటలు, శ్రీ శ్రీ పాటలూ రాస్తున్నారు. దర్శకుడు—పి. చంద్రమణ్యం.

పార్వతీ పరమేశ్వరులు

బోళ్ళ సుబ్బారావు నిర్మిస్తున్న 'పార్వతీ పరమేశ్వరులు' చిత్రానికి శ్రీశ్రీ రాసిన పాట ఇటీవల ఎన్ టి ఆర్ స్టూడియోలో రికార్డు చేశారు. వసంత ఈ పాట పాడింది పుల్లెశ్వరరావు పాటను పరమేశ్వరులు చిత్రంలో 'తులసి' పాత్ర ధరించే దీపిక, ఈ పాట పాడుతుంది. శోభన్‌బాబు రాజశ్రీ మున్నగువారు కూడా ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రానికి త్వరలోనే షూటింగ్ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. ఈ చిత్రానికి దర్శకుడు. నిర్మాత, ఛాయాగ్రాహకుడు: బోళ్ళ సుబ్బారావు.

సత్తెకాలపు సత్తెయ్య

ప్రసాద్ ఆర్ట్స్ వారు కె. బాలచందర్ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'సత్తెకాలపు సత్తెయ్య' చిత్రానికి ఇటీవల ప్రసాద్ స్టూడియోలో కొంత షూటింగ్ జరిగింది. దీంతో చిత్ర నిర్మాణం చాలా భాగం పూర్తయినట్టే. ఈ నెలలో మిగిలివున్న కొన్ని షూటింగ్ వర్క్సు పూర్తవుతుంది. అయితే. ఈ చిత్రాన్ని జనవరిలోగాని విడుదల చెయ్యరని తెలుస్తున్నది. చలం, రోజారమణి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలను ధరిస్తున్నారు. శోభన్‌బాబు గుమ్మడి, రాజశ్రీ, విజయలలిత, యస్ వరలక్ష్మి ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు. పినిశెట్టి మాటల రచయిత యమ్. యస్. విశ్వనాథన్ సంగీత దర్శకుడు బాలు ఛాయాగ్రాహకుడు: ప్రసాద్ నిర్మాత.

* అభినేత్రి కె ఆర్ విజయ నిజజీవితంలో మాతృమూర్తి అయినవిమల బాలాకాలం తర్వాత తిరిగి తెరపై కన్పిస్తోంది. డి ఎల్. నారాయణ 'ఏబీసీ' "శ్రీ దేవీ కంబైన్స్" వారి "పక్త" చిత్రాలలో కథానాయికగా నటిస్తో వి

'అగ్గిరవ్వ' చిత్రంలో నటరాజన్

చిత్ర సమీక్ష

అగ్గిరవ్వ

క్షత్రియుడ్డాలు - గుర్రపు స్వారీలు గుర్రపు స్వారీచేస్తూ సాయుధ పోరాటాలు - ఎత్తులు - అందుపై ఎత్తులు దొంగలు దొరలుకావడం - దొరలు దొంగంపేరుతో ప్రజా సంరక్షణ గావించడంలాంటి వీరోచిత కృత్యాలతో నిండిన నవరంజనీవారి 'అగ్గిరవ్వ' చిత్రం సామాన్య ప్రజానీకానికి బహు హుషారు నిస్తుందనుటలో సందేహంలేదు.

ప్రజలకు చెందిన బంగారాన్ని భద్రపర్చిన రాజును ఒక దొంగలో కలసి రాజా బావమరది కాలకంపన హతమార్చి దొంగ, రాజు ఇద్దరి పోలికలు ఒకటేనని గ్రహించి - దొంగను రాజుగా ప్రతిష్టించుతాడు.

వీరి దౌర్జన్యాలకు గురయి అడవులబట్టిన సోమయ్య, అతనికొడుకు అగ్గిరవ్వ రాజును హతమార్చి రాజుగా వున్న దొంగపావన్న-రాజాబావమరిది కాలకంపన కుట్రలను బహిర్గతం చేసి-ప్రజలకు అసలు రహస్యం చెప్పడమే ఈచిత్రకథ.

సోమయ్యసోదరి కూతురువిజయ సోమయ్య కొడుకు అగ్గిరవ్వ-'ప్రేమాయణం' కూడా చిత్రంలో లేకపోలేదు.

రాజుగా, దొంగ పావన్నగా త్యాగరాజు, కాలకంపనగా నటరాజన్, సోమయ్యగా అశోకన్. సోమయ్యకొడుకుపాత్రధారుడుగా ఆదిత్యన్, కథానాయికగా కె. ఆర్. విజయ నటించారు.

ఈ చిత్రంలో కథా నాయకుడు కన్నా కాల కంపనగా నటించిన నటరాజన్ తమిళ నాటకరంగంలో బాగా అనుభవమున్న వ్యక్తి కావటంచేత ప్రేక్షకుల దృష్టికి బాగా అనుతాడు.

సినిమా రంగంలో రచయితగా పేరు గడించిన మహారథి ఈ చిత్రాన్ని సమర్పించడమేగాక మాటలు రూపా రాశారు

ఆంధ్రలో ప్రీమియర్ ఫిల్మ్స్ వారి ద్వారా ఈ చిత్రం విడుదలయింది.

—విజయ

నిర్మాణంలోవున్న చిత్రాలు

మహాబలుడు

భారతి పిక్చర్స్ పతాకం క్రింద బాణశ్రీ త్రిపాత్రాభినయంతో తయారౌతున్న మరో జానపద చిత్రానికి "మహాబలుడు"గా పేరుపెట్టారు. ఇందులో కృష్ణ, రావి కొండలరావు,ప్రసాద్,కోళ్ళ సత్యం. భూసారావు, రామకోటి, పహిల్వాన్ రామకృష్ణ, గీతాంజలి, రామచంద్రరావు ప్రభృతులు నటిస్తున్నారు. కాంత్రిక ఛాయాగ్రాహకుడు రవికాంత్ నగాయిచ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కథ, సంభాషణలు అప్పలాచార్య వ్రాశారు. కోదండపాణి సంగీతం వినిపిస్తున్నారు.. నిర్మాత: పి. మల్లికార్జునరావు. ఆంధ్రలో శ్రీ ఫిలిమ్స్ ద్వారా ఈ చిత్రం విడుదలకు సిద్ధమౌతోంది.

"కన్నుల పండుగ"

బి. యస్. రంగా నూతనంగా వికాస్ పిక్చర్స్ అన్న బేనర్ నెలకొల్పారు. తొలి యత్నంగా కన్నుల పండుగొనరించే జంటతో సాంఘిక చిత్ర నిర్మాణానికి పూనుకొన్నారు. విక్రమ్ స్టూడియోలో ఈ చిత్ర నిర్మాణం వడివడిగా సాగుతోంది. జూనియర్ శ్రీరంజని తల్లి పాత్రను ధరిస్తూంది. ఆమె పుత్రుడైన శోభన్‌బాబు అందుదారైన కె. ఆర్. విజయ ప్రేమకు పాత్రుడౌతాడు.

సి. ఐ. డి. ఇన్స్‌పెక్టరుగా శోభన్‌బాబు, అతని ప్రియురాలుగా కె. ఆర్. విజయ నటిస్తున్నారు. ఇతర ముఖ్య పాత్రలను గుమ్మడి, చలం, రేలంగి, త్యాగరాజు ప్రభృతులు పోషిస్తున్నారు. రచయిత అనిశెట్టి సుబ్బారావు ప్రథమ పర్యాయం ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఎం. బి శ్రీనివాస్ సంగీతం విన్పిస్తున్నారు. ఆంధ్రలో మోహన్ ఫిలింస్ వారిద్వారా విడుదల కానున్న చిత్రమిది.

* "పక్త" చిత్రాధారంగా శ్రీదేవి కంబైన్స్‌వారు తీస్తూన్న తెలుగుచిత్రంలో బలరాజ్ సహాని ధరించిన పాత్రలో గుమ్మడి నటిస్తున్నారు, అయన పుత్రులుగా కృష్ణంరాజు, కృష్ణ, రామ్మోహన్‌లు నటిస్తున్నారు దర్శకుడు పేకేటి.

"మంచి మిత్రులు" చిత్రంలో శోభన్‌బాబు - విజయనిర్మల



ఎన్. టి. ఆర్. ఎస్టేట్ ప్రారంభం

తన ఎడల ఆత్మీయత చూపిన అభిమానులకు సమర్పిస్తున్న కానుకగా రామారావు అభిభాషణ

సుప్రసిద్ధ సినిమా నటుడు ఎన్ టి రామారావు హైదరాబాదులో నిర్మించిన మొట్టమొదటి థ్రీడీ ఎయిర్ కండిషన్ "రామకృష్ణ 70 మిల్లీ మీటర్ థియేటరు" ఎన్. టి. ఆర్. ఎస్టేట్"ను నవంబరు 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ "థియేటర్ నిర్మాణమూ సినిమా నిర్మాణమూ శ్రీ ఎన్ టి రామారావుకు [illegible] ఎన్ టి ఆర్ 70 మిల్లీ మీటర్ ఎన్ టి ఆర్ ఎస్టేట్ విలసిల్లగలదని అన్నారు.

శ్రీ ఎన్ టి. రామారావు తాను నిర్మించిన ఎస్టేట్‌ను తనతలిదండ్రులు శ్రీమతి వెంకటరామమ్మ, లక్ష్మయ్యచౌదరి" లకు అంకితం చేశారు.

మృతిచెందిన తన జ్యేష్ఠపుత్రుని పేర 70 మిల్లీమీటర్ థియేటర్‌కు 'రామకృష్ణ' అని నామకరణం గావించారు.

రాష్ట్రపతి - ప్రధానమంత్రితో సహా రాష్ట్ర దర్శనార్థం 2322 మంది సందేశాలు పంపారు.

79 పట్టణాలు మండి యన్ టి ఆర్ అభిమాన సంఘాలు శుభాకాంక్షలు పంపాయి.

ఈ సందర్భంలో శ్రీ రామారావు మాట్లాడుతూ' రెండుదశాబ్దాలుగా నటనచిత్ర రంగంలో నేను చేసిన కృషికి ప్రతిరూపమది ఇంతకాలంగా నాపట్ల అపారమైన ఆత్మీయత చూపించిన అభిమానులకు నేను సమర్పిస్తున్న కానుక ఇది' అని అన్నారు.

హైదరాబాదుకు కూడలి స్థలంలో నిర్మించబడ్డ నాలుగంతస్తులుగల ఈ భవనంలో మూడంతస్తులలో వివిధ వస్తువులు విక్రయించేందుకు 36 డబుల్ షాపులుగాని, 72 సింగిల్ షాపులుగాని ఏర్పాటు చేస్తారు. పై అంతస్తులో ఓపెన్ బార్ ఏర్పాటవుతుంది.

ఈ షాపింగు సెంటర్ మధ్యలోనే రెండు చలన చిత్ర ప్రదర్శనశాలలు ఏర్పాటయినవి, ఈ రెంటిలో ఒకటి 70 మిల్లీమీటరు థియేటరు మరొకటి 35 మిల్లీ మీటరు థియేటరు.

70 మిల్లీమీటరు థియేటరులో 1354 మంది. 35 మిల్లీమీటరు థియేటరులో 920 మంది ప్రేక్షకులు కూర్చొని చూడవచ్చును.

ఒకసారే విద్యుచ్ఛక్తి ఆటంకంవల్ల ప్రదర్శన నిరాటంకంగా ఉండ జనరేటర్ కూడ ఏర్పాటుచేయబడింది.

ఈ ఎస్టేట్‌లో 1,000 సైకిళ్ళకు స్థాంతు ఏర్పాటు చేయబడింది

70 మిల్లీమీటరుతోని తెర దేశంలో కల్లా పెద్దది. 68 అడుగుల వెడల్పు 31 అడుగుల ఎత్తు ఉండే దీని వెనుక ఆరు స్పీకర్లు వుంటాయి. ఇవిగాక ప్రేక్షకులకు దగ్గరగా వివిధ స్థలాలలో మువ్వురి స్పీకర్లుండి అసమర్థాన ఇదివరకూ అదు నాతనమైన పద్ధతి.

1964 డిసెంబరులో రామారావు గారి జనసేవకులు శ్రీమతి వెంకట్రామమ్మ, శ్రీ లక్ష్మయ్య చౌదరి శంఖుస్థాపన చేయడంతో నిర్మాణం ప్రారంభమైంది.

ఈ ఎస్టేట్‌లో 1,000 సైకిళ్ళకు స్థాంతు ఏర్పాటు చేయబడింది

ఈశాన్య సరిహద్దు రైల్వే అధికారులకు చెంపపెట్టు

రైల్వే యూనియన్ గుర్తింపు నిరాకరణ ఉత్తర్వు త్రోసివేత

అస్సాం, నాగాభూమి హైకోర్టు తీర్పు

గౌహతి నవంబరు 15

ఈశాన్య సరిహద్దు రైల్వే మజ్దూర్ యూనియన్ గుర్తింపును ఉపసంహరించుకొంటూ ఈశాన్య సరిహద్దు రైల్వే జనరల్ మేనేజర్ యిచ్చిన ఉత్తర్వును అస్సాం, నాగాభూమి హైకోర్టు నేడు కొట్టివేసింది.

యూనియన్ల గుర్తింపుకు సంబంధించిన నిబంధనలు చట్టబద్ధంగా తయారు చేయబడిన పని జనరల్ మేనేజర్ ఉత్తర్వులు చట్టబద్ధ నిబంధనలను ఉల్లంఘించేవిగానూ, సహజ సిద్ధమైన న్యాయానికి వ్యతిరేకమని న్యాయమూర్తి శ్రీ కె. కె. గోస్వామి, యం. సి నవక్‌లతో ఏర్పడిన బెంచ్ తీర్పు యిచ్చింది.

సెప్టెంబర్ 10 నమ్మె తర్వాత సెప్టెంబర్ 22న పై జనరల్ మేనేజర్ ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

వ్యక్తంచేస్తూ కేరళ ప్రభుత్వం సెప్టెంబరు 18న కేంద్రానికి తెలిపిందని శ్రీ చవన్ అన్నారు.

పదవ ప్రత్యేక రాష్ట్ర సమస్యను తెలుగు దేశం సమస్య లేదని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ఒక ప్రశ్నకు బ్రాతపూర్వక సమాధానమిచ్చారు.

ఒలవతంగా పదవిని మార్చి చేసే కార్యకలాపాలను చట్టబద్ధంగా నిరోధించడానికి గాను ఒక చట్టం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించలేదని శ్రీ శుక్లా తెలిపారు

ఒక సంస్థను మతతత్వంగా ప్రకటించే చట్టమేమీ లేదని మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పంజాబు మాజీ ముఖ్యమంత్రి, తదితర మాజీ మంత్రులపై అవినీతి ఆరోపణలు చేస్తూ పంజాబ్‌లోని కొంతమంది ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతికి సమర్పించిన మెమోరాండాన్ని ఎరిలిస్తున్నారని శ్రీ శుక్లా తెలిపారు.

దేశద్రోహం సాకుతో శిక్షించే అనధికార బిల్లు

డా॥ రణేన్ సేన్ విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 15

దేశద్రోహనేరం చేశారని అనుమానించబడిన వ్యక్తులను శిక్షించడానికి అవకాశం కల్పిస్తూ తీసుకువచ్చిన అనధికార బిల్లును అమోదిస్తే, ప్రజలను అన్ని విధాలుగా వెంటాడడానికి ఈ ప్రమాదకరమైనదని లోక్‌సభలో ఆ బిల్లుపై జర్చలో కమ్యూనిస్టు సభ్యులు డాక్టరు రణేన్ సేన్ పాల్గొంటూ అన్నారు.

శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ (కమ్యూ) మాట్లాడుతూ మైనారిటీల విశ్వాసాన్ని వ్యక్తంచేసిన శ్రీ త్యాగిని విమర్శించారు మత ప్రాతిపదికపై విభేదం చూపుతూ తను మాట్లాడలేదని శ్రీ త్యాగి అనగానే, శ్రీ త్యాగి ఉద్దేశాలు కోట్లాది ప్రజానీకానికి తెలిసినవేనని శ్రీ వాసుదేవన్ నాయర్ తెలిపారు

చర్చ అనంతరం అనధికార బిల్లును నేడు లోక్‌సభ తిరస్కరించింది. బిల్లుపై ఓటు ఫలితం 17 ఓట్లు, వ్యతిరేకంగా 48 ఓట్లు వచ్చాయి.

ఈ బిల్లు భావంతో తాను ఏకీభవిస్తున్నానని అయితే ప్రస్తుత చట్టాన్ని అనుసరించి దేశద్రోహం చేసినవారిని శిక్షించడానికి తగిన అధికారాలున్నాయని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి అన్నారు.

ఈ బిల్లును శ్రీ యశపాల్‌సింగ్ ప్రతిపాదించారు.

ఈ బిల్లును గురించి జాగ్రత్తగా పరిశీలించి సమగ్రమైన బిల్లు తీసుకురావాలని శ్రీ టి. విశ్వనాథం (ఇండిపెండెంటు) అన్నారు.

ఈ బిల్లును స్వతంత్ర సభ్యులు శ్రీ లోబో ప్రభు వ్యతిరేకిస్తూ ఈ బిల్లులో అనేక లొసుగులున్నాయని చెప్పారు. కొంతమంది కాంగ్రెసు సభ్యులు, జనసంఘం సభ్యులు బిల్లును బలపరుస్తూ ప్రసంగించారు.

41 మంది కేంద్ర అధికారులకు విదేశీ భార్యలు

41 మంది కేంద్ర ప్రభుత్వ అధికారులు విదేశీ భార్యలను కలిగి ఉన్నారని. అందులో 18 మంది అధికారులు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందినవారని హోంశాఖ సహాయమంత్రి శ్రీ వి. సి శుక్లా నేడొక ప్రశ్నకు బ్రాతపూర్వక సమాధానంలో వెల్లడించారు.

అధికార బిల్లులు

ఉత్తరప్రదేశ్‌కు చెందిన మీరట్ బలంద షహర్ జిల్లాలను ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో చేర్చాలని యస్. యస్. పి. సభ్యులు శ్రీ మహారాజ్‌సింగ్ భరత అనధికారికంగా రాజ్యాంగ సవరణబిల్లును నేడు ప్రతిపాదించారు.

మరికి ప్రాంతాల (అభివృద్ధి, ముడుగు నివారణ) చట్టాన్ని సవరించాలని జనసంఘం సభ్యులు శ్రీ ఓ. పి త్యాగి మరొక అనధికార బిల్లును ప్రతిపాదించారు.

కుతుబ్ మినార్ మరమ్మత్తులు

కుతుబ్ మినార్ మరమ్మత్తులకుగాను మొదటి దశలో రు 1.20 లక్షలు ఖర్చవుతుందని అంధనాలు వేశారని విద్యాశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ బ్రాతపూర్వక సమాధానం యిచ్చారు

దేశంలోని కొన్ని ప్రాంతాలలో అశ్లీల సాహిత్య ప్రచురణలు పెరిగిన విషయం ప్రభుత్వానికి తెలుసునని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా బ్రాతపూర్వక సమాధానంలో తెలిపారు.

సెప్టెంబరు 10 నమ్మె సందర్భంగా అర్డినెన్స్ సమసరించి అవసరమైన చర్యలను తీసుకోబోతున్నామని కేరళ ప్రభుత్వం కేంద్రానికి తెలిసిందని హోంమంత్రి శ్రీ వై బి చవన్ ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

అర్డినెన్స్‌లో సెక్షన్ 5 ను అమలుపరచనవి చేశారా అనిల్పం చెప్పిన మాట వాస్తవమేనా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా. అర్డినెన్స్‌లో తగిన మార్పు తీసుకొనడానికాను జిల్లా అధికారులకు ఉత్తర్వులివ్వడానికి తన అశక్తతను

భుట్టో విడుదలకై నూరుల్ డిమాండ్

కరాచీ, నవంబరు 15

పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రిని తక్షణమే విడుదలచేయాలని డిమాండ్ చేస్తూ పాకిస్తాన్ జాతీయ కాపనసభలోని ముస్లిం లీగ్‌కు ఒకవర్గం నాయకులు నూరుల్ అమిన్ ఒక ప్రకటన చేశారు

అమిన్ తన ప్రకటనను ఢాక్కాలో నిన్న విడుదలచేశారు. నిరాయుధులైన విద్యార్థులపై పోలీసుకాల్పులు జరిపించడంద్వారా ప్రజలలో నెలకొన్న అసంతృప్తిని ఎవరూ తొలగించలేరని ఆయన తన ప్రకటనలో చెప్పారు.

అత్యవసర రక్షణ నిబంధనలక్రింద భుట్టోను గత బుధవారంనాడు డిటైన్ చేశారు ఎబ్బయిపాకిస్తాన్‌లో ఇటీవల అల్లకల్లోలాలను రెచ్చగొడుతున్నారని భుట్టోపై పాక్ ప్రభుత్వం నేరారోపణ చేసింది

ఢాక్కా కుట్రకేసులో తప్పిపోయిన మరొక సాక్షి

న్యూఢిల్లీ, నవంబరు 15

ఢాక్కా కుట్రకేసులో నిందితులు షేక్ ముజిబుర్ రహ్మాన్ - తదితరులపై పాకిస్తాన్ ప్రత్యేక హైకోర్టులో జరుగుతున్న విచారణలో మరొక ప్రాసిక్యూషన్ సాక్షి అబ్దుల్ హుస్సేన్ తిరిగిపోయినట్లు ప్రాసిక్యూషన్ న్యాయవాది ప్రకటించారు.

ప్రాసిక్యూషన్ న్యాయవాది ఛీఫ్ ఎగ్జామినేషన్ చేసిన సమయంలో ముజిబుర్ రహ్మాన్ నివాస స్థలం తనకు తెలియదని, అక్కడ తానెప్పుడూ లేనని హుస్సేన్ సాక్ష్యమివ్వగా హుస్సేన్ సాక్ష్యం తిరిగిపోయినట్లు ప్రకటించారు.

ఇప్పటికి ఈ కేసులో ముగ్గురు సాక్షులు తిరిగిపోయారు.

మిగతా సాక్షుల సాక్ష్యాలు పూర్తి వైరుధ్యాలతోనూ, పొంతన లేకుండానూ వున్నాయి.

ఒకేరకమైన మద్యపాన నిషేధ విధానం

లోక్‌సభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 15

దేశంఅంతటా ఒకేరకమైన మద్యపాన నిషేధ విధానాన్ని నెలకొల్పడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించే ఒక బిల్లును నేడు లోక్ సభలో ఇండిపెండెంటు సభ్యులు శ్రీ యశపాల్‌సింగ్ ప్రవేశపెట్టారు.

రాష్ట్ర జాబితాలో వున్న మత్తు కలిగించే సారాయికి సంబంధించిన అంశాన్ని ఉమ్మడి జాబితాలో చేర్చాలని యీ బిల్లులో తెలియచేశారు. శ్రీ సింగ్ మరో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడుతూ ఢిల్లీ బయట సుప్రీం కోర్టు సమావేశం గావాలని ఆదేశించేటట్లు చేయాలని తెలిపారు.

రైల్వేలలో ఇంధనం వినియోగంలో కోత

రైల్వేలలో ఇంధనం వినియోగంలో 5 నుంచి 6 శాతం వరకు కోత జరగాలని రైల్వే మంత్రి శ్రీ సి. యం పునాచా చీఫ్ మెకానికల్ ఇంజనీర్లకు సలహాయిచ్చారు.

రాజస్థాన్‌లో హరిజన బాలుని హత్య

రాజస్థాన్‌లో హరిజన బాలుని బలిగావించినలాంటి నేరాలపై దర్యాప్తు జరపడానికి సీనియర్ పోలీసు అధికారులను నియమించాలని రాష్ట్రప్రభుత్వానికి సలహా యిచ్చామని హోంమంత్రి శ్రీ చవన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ప్రధానితో ప్రతిపక్ష నాయకుల సమావేశం

వచ్చే మంగళవారంనాడు

న్యూఢిల్లీ, నవంబరు 15

వచ్చే మంగళవారంనాడు ప్రధానితో జరుగనున్న సమావేశంలో కేంద్ర ఉద్యోగుల తొలగింపుల, సస్పెన్షన్‌ల ఉపసంహరణ సమస్యను ప్రతిపక్ష నాయకులు తీసుకరానున్నారని యిక్కడి దాదిస్తున్నారు

ఈ వారం మొదట్లో స్పీకరుతో జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రధానితో సమావేశం జరగాలన్న నిర్ణయాన్ని తీసుకున్నారు, ఈ సమావేశానికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డా॥ రాంసుభగ్‌సింగ్ హాజరయ్యారు.

పంజాబ్ యూనివర్సిటీ విద్యార్థుల సమ్మె

చండీఘర్, నవంబరు 15

రాష్ట్రంలో విద్యార్థులపై పోలీసులు సాగించిన దౌర్జన్యాలకు అసమ్మతిగా పాటియాలాలోని పంజాబ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు సమ్మె చేశారు.

విశ్వవిద్యాలయ ఆవరణలో విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలలోనూ కళాశాలల విద్యార్థులు సమ్మె చేశారు.

ప్రైవేటు ప్రాక్టీస్ నిషేధంపై "స్టే"కు హైకోర్టు నిరాకరణ

హైదరాబాదు, నవంబరు 15

రాష్ట్రంలో ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసును నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకవచ్చిన ఉత్తర్వు అమలుపై స్టే యివ్వడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టునేడు తిరస్కరించింది.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ రమేష్‌పాయ్, పరికొంత మంది సర్జన్లు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌లను న్యాయమూర్తి శ్రీ సాంబశివరావు రద్దు చేశారు. ఈ దశలో ఆ సభకం విషయంలో జోక్యంచేసుకొనడం సక్రమంకాదని న్యాయమూర్తి తెలిపారు

రిట్ పిటిషన్లపై తుది తీర్పు యివ్వడానికి గాను కేసును డిసెంబరు 26 వ తేదీకి వాయిదా వేశారు. డివిజన్ బెంచి ఎదుట కేసు విచారణ జరుగుతుంది.

మెక్‌నమారా భారత్ రాక శుష్కప్రియాలకేనా?

నిక్సన్ ఆర్థిక విధానం ప్రకటించే పర్యంతం

ఏ అదనపు హామీలిచ్చే స్థితిలో లేదని ఐ. పి. ఏ. కథనం

న్యూఢిల్లీ, నవంబరు 16

నవంబరు 17 వ తేదీన భారత్ రానున్న ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు రాబర్ట్ మెక్‌నమారా 'భారత్‌కు తాను భారీ స్థాయిన ఆర్థిక సహాయం చేయగలనని' ఎట్టి హామీలు ఇచ్చే స్థితిలో లేరని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి.

ఎందుకంటే అమెరికాకు కొత్తగా అధ్యక్షుడుగా ఎన్నికైన నిక్సన్ ఆర్థిక విధానాలలో చేయదల్చిన మార్పులను గురించిన ప్రకటనకోసం ప్రపంచబ్యాంకు ఎదురు చూడాల్సి ఉన్నదని ఐ. పి ఏ. వార్తాసంస్థ వ్రాస్తున్నది.

అమెరికా నిపుణులు తాము భారత్ ఉప ప్రధానితో 'సంభాషణ'లు మాత్రం కొనసాగిస్తామని అంటున్నారు ఈ సంభాషణలు ఇటీవల అమెరికాలో ప్రారంభమైన విషయం పాఠకులకు తెలిసిందే.

వచ్చే సంవత్సరానికి భారత్‌కు సహాయకర దేశాలనుండి 90 కోట్ల డాలర్ల మేరకు సహాయం అవసరమౌతుందని ప్రకటించారు. అయితే ఇందులోనే చాలా మొత్తం తిరిగి ఋణాల చెల్లింపు క్రింద కోతపెట్టబడుతోంది

ప్రస్తుతం ప్రపంచ పర్యటనలో వున్న మెక్‌నమారా నల్లధనంపాటు పాకిస్తాన్‌లో ఉన్న అనంతరం భారత్‌కు రేపు రానున్నారు. భారత్ పర్యటనకాలంలో ఆయన బొంబాయి, మద్రాసు, ఇంఫెడ్‌పూర్, తదితర పట్టణాలలో పర్యటించగలరని తెలుస్తున్నది. ఆయన డిసెంబరు 24 న భారత్ నుండి బయల్దేరి వెడతారు.

పి. టి. ఐ. కథనం

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థం భారత్‌కు నిధులను విడుదల చేసుకపోవటం వల్ల ఏర్పడిన లోటును భర్తీ చేసేందుకు ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టేతర ఋణాలు ఇవ్వగల అవకాశాన్ని గూర్చి ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు మెక్‌నమారాతో భారత్ చర్చించగలదని తెలుస్తున్నట్లు పి టి ఐ. వార్తాసంస్థ తెలుపుతున్నది

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థం నిధులను విడుదల చేసుకపోవడంవల్ల భారత్ చాలా తీవ్రంగా నష్టపోయింది 1966-67లో బడిన 215 మిలియన్ డాలర్ల ఋణాలను మాత్రం ఇచ్చింది

ఆ తరువాత రెండేళ్ళలోను మరెట్టి ఋణాలూ విడుదల చేసుకలేదు.

ఇదివరకే కొంతమేర ప్రపంచ బ్యాంకు సాయం చేస్తూంది. ప్రపంచం బ్యాంకు కొంతం వడ్డీని వసూలు చేస్తూంది

అయినప్పటికీ ఇదివరకు మామూలుగా తన ఋణాలను తిరిగి చెల్లించడం ప్రారంభించి చేంతదరకు పారిశ్రామిక దిగుమతులు తగ్గి ఉన్నాయి. ప్రపంచబ్యాంకు ఇవ్వబోయే నిధులకు ఏరకం ఏరుణాలనైనా వినియోగించుకునేందుకు భారత్ సిద్ధపడే అవకాశాలున్నాయి.

ప్రాజెక్టు ఋణాలపేరుతో ఋణాలివ్వజూపుతదని ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు ఏర్పరుచుకున్న విధానాన్ని పరిశ్రమలకు అత్యవసర దిగుమతులలోబాటు, వ్యవసాయాభివృద్ధి విషయంలోకూడా కొన్నిసడలింపులు చేయవచ్చు. ప్రభుత్వరంగపరిశ్రమలకేగాక, ప్రైవేటురంగ పరిశ్రమలకు కూడా ప్రపంచ బ్యాంకు ఏదైనా సహాయం చెయ్యగలదా? అన్న విషయాలు కూడా చర్చకు రావచ్చు.

వ్యవసాయం, కుటుంబ నియంత్రణ ఎగుమతులు, విద్యలవిషయమైప్రపంచబ్యాంకు నుండి ఇకపై భారత్ అదనపు సహాయం పొందాలని మెక్‌నమారా స్పష్టపరచి ఉన్న దృష్ట్యాఆయారంగాలలో భారత్ ప్రణాళికలను అధ్యయనం చేశాక భారత్‌కు ప్రస్తుతం ఇస్తున్న సహాయాన్ని పెంచేందుకు ఆయన అంగీకరించవచ్చని అనుకుంటున్నారు.

లాటిన్, అమెరికా, ఆఫ్రికా దక్షిణాసియా కాకుండా ఆసియాలో కొంత భాగాలకు ప్రత్యేకంగా కొంత సహాయం చెయ్యటం పట్ల మెక్‌నమారా సుముఖత వ్యక్తంచేస్తున్నప్పటికీ వచ్చే అయిదేళ్ళలో ప్రపంచ బ్యాంకు తనిచ్చే ఋణాలను రెట్టింపుచేయదలుస్తున్నందున, అందులో ఏకొద్దిభాగమైన భారత్‌కు వస్తుందేమోనని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

కేరళ శాసనసభ వాయిదా

తిరువనంతపురం, నవంబరు 15

కేరళ శాసనసభ తిరిగి నవంబరు 26 కు సమావేశం వాయిదా పడింది.

కేరళ విశ్వవిద్యాలయ బిల్లుపై సెలక్టు కమిటీ నివేదిక పూర్తయి నవంబరు 26 నుంచి 29 వరకు క్లాజువారీ చర్చ జరుగుతుంది.

తప్పిపోయిన బాలుని ఆచూకీ

విజయవాడ నవంబరు 15

విజయవాడలో మాచిలీపట్నం వాస్తవ్యులు శ్రీ వి. వెంకటేశ్వరరావు ఇలా ప్రకటిస్తున్నారు

తప్పిపోయిన 4 సంవత్సరాల వయస్సు కలిగిన చిరంజీవి శ్రీనివాసరావు కొరకుడు ఆ బాలుడు నా యింట్లో ఫ్రత్యక్షమయ్యాడు కనుక పిల్లవాని తల్లిదండ్రులెవరైనా ఈ క్రింది అడ్రసు వచ్చి తీసుకొని వెళ్ళవచ్చును.

శ్రీ వి వెంకటేశ్వరరావు, పాత మార్కెట్ సెంటర్ మాచవరం. విజయవాడ-4

ద. వియత్నాంలో విప్లవ ప్రభుత్వం

అయిదురాష్ట్రాలలో ఏర్పడినట్లు ఎ. పి. వార్తాసంస్థ కథనం

సైగాన్ నవంబరు 16

'వియట్ నమూనా' ప్రభుత్వాన్ని దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు పార్టీ నెలకొల్పుతోంది ఇప్పటికే అయిదు రాష్ట్రాలలోనూ, 5 వేల గ్రామాలలోనూ ఈ ప్రభుత్వం అమలు పరుస్తున్నారని ఎ పి వార్తా సంస్థ పేర్కొన్నది.

ఇందో - చైనా యుద్ధం అనంతరం ఫ్రాన్సు చేతుల నుండి అధికారాన్ని హస్తగతం చేసుకున్న ఉత్తర వియత్నాం విప్లవ పరిపాలన వ్యవస్థకు ఇది పోలివుంది

తమ స్వాధీనంలోవున్న ప్రాంతంలో ఒక చట్టబద్ధమైన ప్రభుత్వం ఎన్నికచేస్తున్నదన్న విషయం ప్రపంచానికి రుజువు పర్చడానికి, సైగాన్ ప్రభుత్వానికి పోటీగా వియత్నాంలో ఈ ప్రభుత్వాన్ని ఎర్పరిచిందంటూ అమెరికా తన అక్కసును వెళ్ళగక్కుతోంది.

మాతన ప్రభుత్వాన్ని కమ్యూనిస్టులు చాలా పకడ్బందీగా నడుపుతున్నారని, కొన్ని పట్టుబడిన ఎత్రాలమూలంగా తెలుస్తున్నట్లు అమెరికా సైనికాధికారులు అంటున్నారు.

వియత్నాంలో అధీనంలోవున్న మెకాంగ్ డెల్టా ప్రాంతంలో గ్రామీణ విముక్తి కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి.

అమెరికా - సైగాన్‌ల మధ్య ఒప్పందం కుదిరే సూచన

పారిస్ శాంతి చర్చల గురించి

పారిస్, నవంబరు 15

పారిస్ శాంతి సంభాషణల విషయమై అమెరికా-దక్షిణ వియత్నాంల మధ్య అంగీకారం కుదరగలదని అమెరికా దౌత్యవర్గాలు నేడిక్కడ అన్నారు.

సైగాన్‌పై అమెరికా తెస్తున్న వత్తిడి మూలంగా థియూ తన వైఖరిని మార్చుకోగలరని వారన్నారు.

ఇలావుండగా సైగాన్‌లోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ నేడు థియూను కలుసుకొని గంటకు పైగా సంభాషణలు జరిపారు. సంభాషణల వివరాలు గురించి అమెరికా వారుకాని, సైగాన్ ప్రభుత్వవర్గాల వారుకాని ఏమీ చెప్పలేదు

ఇంతా సంప్రదింపులు కొనసాగుతున్నాయని మాత్రం సైగాన్ అధికారి ఒకరు అన్నారు

పారిస్ శాంతి సంభాషణలకు సైగాన్ ప్రభుత్వం వెంటనే తన ప్రతినిధి వర్గాన్ని పంపాలని అతివాద బౌద్ధసంఘం డిమాండ్ చేసింది వియత్నాం ప్రజల బాధలను ఇంతటితోనయినా విరగడచేయాలని వారుకోరారు.

ప్రతా చాంధలకు అనుగుణంగా వ్యవహరించి ప్రభుత్వం తన ఉనికిని కాపాడుకోవటం మంచిదని వీరు సలహా యిచ్చారు

బౌద్ధ సంఘం విడుదల చేసిన ప్రకటనలో యింకా యిలా వుంది:

"దేశం నాశనంగావుండా చూచుకోవటం ముఖ్యం మనం మన సోదరి వియత్నాం మీయంబుతో మాట్లాడకి ఎవరితో మాట్లాడాలి? ప్రతివారం 5 వేల మంది దేశ ప్రజలు యుద్ధాగ్ని కీలలకు బలయిపోతుంటే శిలల వలె మనం కదలకపోతే ప్రజలు ఏమను కుంటారు?

మరో పరాయి దేశపు బానిసలుగా వుండటానికి బ్రతకటానికి వియత్నాం జాతీయం దెవ్వదూ సహించదు మన పని మనమే చూసుకోవాలి'

థియూ ప్రభుత్వం శాంతి ఏర్పాటులో పాల్గొనేటట్లు వత్తిడిచేయటానికి మిగిలిన బౌద్ధ సంఘాలతో కలిసి ఆందోళన జరపటానికి కూడా వియత్నాంలు చేస్తున్నామని వామపక్ష బౌద్ధ సంఘం తెల్పింది.

కాంగ్రెసుకు రాజీనామా

చండీఘర్, నవంబరు 15

పంజాబ్ శాసనసభ మాజీ స్పీకర్ శ్రీ హర్భన్స్ లాల్ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఈ విషయాన్ని నేటి మధ్యాహ్నం ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

లోక్‌సభ ప్రేక్షకుల గ్యాలరీనుంచి చెత్త కాగితాలు

విసరిన వ్యక్తికి జైలుశిక్ష

న్యూఢిల్లీ, నవంబరు 15

నేటి మధ్యాహ్నం లోక్‌సభలోకి ప్రేక్షకుల గ్యాలరీనుంచి చెత్తకాగితాలువిసరినఒకవ్యక్తికి నవంబరు 18వ తేదీవరకు జైలుశిక్ష విధించారు.

ఆ వ్యక్తిపేరు శ్రీ గోపాల్ త్రిపాఠీ. సభాధిక్కారం నేరంపై ఒక తీర్మానం ప్రతిపాదించగా లోక్‌సభ ఆమోదించింది.

హానోయ్‌పై రస్క్ ఆరోపణలు

తిరిగి బాంబు దాడులు కొనసాగిస్తామని బెదరింపు

బ్రస్సెల్స్ నవంబరు 15

అమెరికా బాంబుదాడులను విరమిస్తూ చేసిన సూచనలను ఉత్తర వియత్నాం ఉల్లంఘించిన పక్షంలో తిరిగి హానోయ్‌పై బాంబుదాడులను కొనసాగిస్తామని అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డీన్‌రస్క్ నేడు ఇక్కడ బెదిరించారు.

ఉ॥ వియత్నాంపై అమెరికా ఆరోపణలు

గుయెన్‌దాన్‌లే ఖండన

పారిస్, నవంబరు 15

నిన్నటి నిక్సన్ మండలంనుండి దక్షిణ వియత్నాంలోవున్న అమెరికా స్థావరాలపై ఇటీవల ఉత్తర వియత్నాం కాల్పులు జరిపాయన్న అమెరికా ఆరోపణలను ఉత్తర వియత్నాం నేడు ఖండించింది.

పారిస్ శాంతిచర్చల్లో పాల్గొంటున్న ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గంలోని ప్రతినిధి గుయెన్‌దాన్‌లే నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ అమెరికా రక్షణశాఖ స్టేట్ మంత్రి చేసిన ఆరోపణలు దక్షిణ వియత్నాంపై అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి, ఉత్తర వియత్నాంపై గూఢచారివిమానాలను పంపించడానికి సమర్థనగల హక్కుమేమని అన్నారు నవంబర్ 8న ప్రారంభం కావలసిన చర్చల్లో పాల్గొనకుండా అమెరికా వాగ్దానభంగం చేసిందని అన్నారు

ద్వేషపూరిత చర్చల్లో పాల్గొనడానికి ఉత్తర వియత్నాం అంగీకరించిందన్న వార్తలను ఆయన ఖండించారు

ఉ॥ వియత్నాం అధ్యక్షుని హెచ్చరికలు

సైగాన్ నవంబర్ 15

కమ్యూనిస్టులతో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచబోనని అమెరికా హామీయిస్తే తాను వియత్నాం శాంతిచర్చల్లో పాల్గొనగలనని దక్షిణవియత్నాం అధ్యక్షుడు తెలిపినట్లు భావించబడుతున్నది.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నుండి కొన్ని వాగ్దానాలు అడిగినట్లు తెలుస్తున్నది.

దేశంలో పెరుగుతున్న విచ్ఛిన్నకర శక్తులు

శ్రీ కృష్ణమీనన్ ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 14

దేశంలో విచ్ఛిన్నకర శక్తులు బలపడటం పట్ల మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణ మీనన్ తన ఆందోళనను వ్యక్తం చేశారు.

తాము సమ్మిళిత హక్కులను, ఉత్తమ లక్ష్యంను సాధించేందుకు పోరాడాలనే దీక్ష, దేశ యువకులలో కనబడటంలేదని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ అన్నారు ఇది చాలా ప్రమాదకర విషయమని అన్నారు.

విద్యార్థులు, యువకులు చేస్తున్న పోరాటాల బాధ్యత వారిపై పెట్టవలయకోలేదని ఆయన అన్నారు. దేశంలో ప్రస్తుతం వున్న వాతావరణంలోనే విద్యార్థులు వున్నారని అన్నారు. దేశ నాయకత్వం పూర్తిగా ప్రజల నుండి విడివడి పోయింది.

యువకులలో జాతీయ భావాలను రెచ్చగొట్టడం ద్వారా విచ్ఛిన్నకర శక్తుల ఆటలను కట్టంద వద్దని ఆయన అన్నారు.

కుటుంబ నియంత్రణ పద్ధతులను అమలు పరిచేందుకు వాషింగ్టన్ రోమన్ కాథలిక్ బిషప్‌లు అంగీకరించారు.

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రహ్మణ, ప్రదేశ్ సంగీతవాద్య కళాకారులు, ప్రదేశ్ పౌరవృత్తిదార్ల సంఘాలసంయుక్త కార్యవర్గ సభ్యుల సమావేశం ఎల్లుండి గోదావరిజిల్లా తాడేపల్లిలో నవంబరు 19 వ తేదీ జరుగుతుంది

రాష్ట్రపతికి అయూబ్ కృతజ్ఞత సందేశం

న్యూఢిల్లీ నవంబరు 15

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్‌కు కృతజ్ఞత తెలియచేస్తూ నేడు ఒక సందేశం పంపించారు.

శ్రీ యోగీంద్రశర్మకు హిందీ పత్రిక క్షమాపణ

న్యూఢిల్లీ నవంబరు 15

జెకోస్లావేకియా ఘటనలపై ఆగస్టు 22 న లోక్ సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ యోగీంద్రశర్మ చేసిన ప్రసంగాన్ని సక్రమంగా ప్రచురించి నందుకు హిందీ దినపత్రికలు అర్థవర్త సంపాదకులు, ముద్రాపకులు, ప్రచురణకర్త హిందూస్తాన్ సమాచార్ న్యూస్ ఏజన్సీ చీఫ్‌న్యూస్ ఎడిటర్ విచారాన్ని వ్యక్తం చేశారని లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడు తెలిపారు

ఆ వార్తాపత్రికపై శ్రీ యోగీంద్రశర్మ సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

చెప్టెంబరు 28 న అర్థవర్త పత్రిక సక్రమంగా తిరిగి శ్రీ శర్మ ప్రసంగాన్ని ప్రచురించిందని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

శాంతియుతంగా మధ్యంతర ఎన్నికలు

— ఢిల్లీ సమావేశంలో గవర్నర్ల హామీ

న్యూఢిల్లీ, నవంబరు 15

తమతమ రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు పద్ధతి ప్రకారం, శాంతియుతంగా జరుగగలవని రాష్ట్రపతి పాలన క్రిందవున్న రాష్ట్రాల గవర్నర్‌లు నేడు హామీ యిచ్చారు.

నేడిక్కడ ప్రారంభమైన గవర్నర్ల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు ఉర్సును హోంమంత్రి శ్రీ చవన్ ప్రారంభించారు.

శ్రీ చవన్ చర్చను ప్రారంభిస్తూ ప్రజాతంత్ర పరిధిలో రాజకీయ సుస్థిరతను యెలా సాధించాలన్నదే దేశం ముందున్న ప్రధాన సమస్య అని అన్నారు.

రాజ్యాంగంక్రింద కేంద్రానికి యిచ్చిన ప్రముఖ స్థానాన్ని నొక్కివక్కాణిస్తూ రాజ్యాంగాన్ని సక్రమంగా పని చేయించడానికి వున్న అనేక సాంప్రదాయాలను కేంద్రం గౌరవిస్తుందని అన్నారు

ప్రాంతీయ సైన్యానికి రక్షణమంత్రి ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 15

1965లో జరిగిన పాకిస్తాన్-భారత దేశాల యుద్ధసంస్థర్షణకాలంలో ప్రాంతీయసైన్యం ప్రశంసనీయమైన పాత్రవహించియున్నదని పార్లమెంటులో ఎంతో చారవర్యంగా ఎనిచేసినందుకు రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్ నేడు అన్నారు

"ప్రాంతీయసైన్యం 19 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు ఇటీవలి సంవత్సరాలలో ప్రతేకంగా 1726 తర్వాత దక్షిణ విషయంలో చీనా అదిక శ్రద్ధ తీసుకొన్నదని అన్నారు

భారత్, సోవియట్ మైత్రీ విజేతలకు అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ నవంబరు 15

1967లో భారత్ సోవియట్ మైత్రిని పెంపొందించిన భారత్, సోవియట్ విజేతలకు భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ఒక కార్యక్రమంలో నెహ్రూ అవార్డులను ప్రదానం చేశారు.

భారత-సోవియట్ మైత్రిని బలిష్టం చేయడానికి వీరు ప్రధాన పా

రేడియో

సోమవారం నవంబరు 18
శక 1890 కార్తీక 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం. 6.00 వందేమాతరం ప్రసార. విశేషాలు. 6.10 భక్తిరంజని ద్వాదశ లింగ స్తోత్రం - తూము నరసింహదాస్ కీర్తనలు: 6.40 అం వా: 6.45 సూక్తి ముక్తావళి. 6.50 పాలం ఎనులు. 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె 7.30 సంస్కృత పాఠము: 7.45 సంగీత శిక్షణ (సీనియర్లకు). 8.00 అం. వా. 8.15 హిం. వా: 9.30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 చిత్రతరంగిణి. 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. 2.01 వాద్య సంగీతం. 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గాంధీబాబు - జాతీయ గీతాలు. 6.30 ఉభయ భాషలలో పిల్లలకు. 6.45 గాంధీజీ ఆత్మకథ: 7.00 తె. వా. 7.15 ఎంటర్‌టైనింగ్, 7.45 వికాసతరంగిణి (హైస్కూలు). 8.00 విశ్వవిద్యాలయాలకు 8.30 ఆంగ్లం. 8.40 లలిత సంగీతం. 8.50 ఈ రోజు పార్లమెంట్; 9.00 అం వా; 9.15 ఢిల్లీనుండి రిలే. 9.30 డాన్స్ క్విక్‌స్టెప్ : నాటిక - రదన - బందా. 10.30 అం.వా. 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం 6.30 వందేమాతరం: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని, 7.00 తె. వా: 7.15 వి. కుప్పుస్వామి వయోలిన్. 7.30 సంస్కృత పాఠము 7.45 గానసుధ: 7.55 సూక్తి ముక్తావళి. 8.00 అం. వా. 8.15 హిం. వా. 8.30 వి లక్ష్మి. 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాలలకు - సాంఘికశాస్త్ర పాఠము 8 వ తరగతి: 12.05 ప్రసార సమాప్తి

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. కుప్పుస్వామి - వయోలిన్. 1.30 అం. వా. 1.40 చిత్రతీపు: 1.50 తె. వా. 2.00-వాతావరణ సూచన. లలితసంగీతం: 2.10 హైస్కూళ్ళకు. 2.20 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 అం. వా 6.05 ప్రాం. వా. 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ కవులు మాత్రమే), 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 వ్యవసాయిక విషయాలు. 7.00 తె. వా 7.15 ఆత్మకథ. 7.30 చిత్రతీపు. 7.45 జాతరంగణి 8.00 అంగ్లమును. 8.30 వి. లక్ష్మి: 9.00 అం. వా. 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 డాన్స్‌క్విక్‌స్టెప్ బందా కనకలింగేశ్వరరావు: 10.30 అం. వా. 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన, జనగణమన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు

'మానవత్వం'

(5 వ పేజీ తరువాయి)

రక్తాన్ని బ్లడ్‌బ్యాంకులో అమ్ముకుని కొన్నాళ్ళు బ్రతికారు. వళ్ళుచెడింది మంచాన పడ్డాడు. ఆ స్థితిలో కేవలం ఎండ్రెండు రూపాయల కోసం వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాడు. పిల్లల్నిద్దరినీ, ఒకణ్ణి - ఓ వకీలు దగ్గిరా, మరొకణ్ణి ఓసడ్యిన్ స్పెక్టరు దగ్గిరా వదలాడు ఏనిచేసేందుకు ఎన్నితిప్పలుపడ్డా ఆకలి బాధ ఉపశమించలేదు దావానలంలా చుట్టు ముట్టుతున్న ఆకలిని సహించలేక చలపతి భార్యను ఆయనికి ప్రేరేపించాడు. కానీ సరస్వతీ నువ్వో విషయం జ్ఞాపకం తెచ్చుకో నేను అప్పుడప్పుడు లంచం తీసుకునే విషయం నీకు బాగా తెలుసు మరి ఇది అనీతి కాదా? ఒక తూరి కాకపోతే ఒకతూరైనా నువ్వు నన్ను మందలించావా? లేదే? పైపెచ్చు ప్రోత్సహించావు లంచం డబ్బులో చీరెలూ వగైరాలు తెప్పించి కులికిన నువ్వు చలపతిని చూసి అసహ్యించుకుంటున్నావా? కనీసం అతను నా సేవకు ఏనాడు క్షమించలేక పోయాడే! పైగా అతని మానవత్వాన్ని విమర్శిస్తున్నావా? కేవలం సౌఖ్యాల కోసం, సౌకర్యాల కోసం అనీతిమార్గంలో నడిచేందుకు- నన్ను ప్రోత్సహించిన నీకు చలపతి కంటే ఏవిధంగా గొప్ప మానవత్వం వున్నట్లు? అసలు నీకూ-అతనికీ వున్న వ్యత్యాసమేమిటి? నీకంటే అతనే మెరుగు సరస్వతీ. అతని మానవత్వం ఎంకిచం కాబట్టి. నువ్వు చేజేతులా నీమానవత్వాన్ని ఎంకిచేయడం చేసుకుంటున్నావు"

హృదయంలో మూటలకోసం ఆరాటపడుతున్న భావాలని, బలవంతంగా అణచుకొని, రాకారావు మెల్లగా బయటకు నడిచారు.

హైదరాబాద్ (బి)

238 మీ. (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 కార్యక్రమ వివరణ. శాస్త్రీయ సంగీతం. 2.10 ఉ వా. 2.20 సుగం సంగీత్. 2.30 స్త్రీలకు - (ఉర్దూ). 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 కన్నడములో కార్యక్రమం. 8.30 ఆంగ్లమును. 8.40 అంబాదాస్ ఆప్టే బయోలిన్: 9.00 చిత్రపటోనే. 9.15 ఉర్దూలో కార్యక్రమము: 10.00 అంబాదాస్ ఆప్టే ఖయాల్ 10.30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం. 6.55 వందేమాతరం. మంగళధ్వని. 7.00 తె. వా: 7.15 ఇతిహాసాలు 7.30 మద్రాస్ ఎ వలె. 8.00 అం. వా. 8.15 ప్రసార సమాప్తి

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం 1.00 పాశ్చాత్య సంగీతం 1.30 అం. వా. 1.40 హిం. వా. 1.50 తె వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)
[నా॥ 5.30 నుండి 6.05 వరకు
60.98 మీటర్ల పై గూడా]

సాయంత్రం 5.30 పాశ్చాత్యసంగీతం. 6.00 అం. వా: 6.05 మద్రాస్ ఎ వలె. 6.30 చెండి రూపాయి కథానిక: 7.00 తె వా: 7.15 గీతమాలిక. 7.30 చిత్రగానం. 8.00 జి. ఎట్టమ్మాళ్ గాత్రం, 8.30 ఆంగ్లం (డి రిలే). 8.40 విరాపు సంగీతం. 8.50 అం వా. 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 వాయిద్య సంగీతం. 10.00 హిందూస్తానీ సంగీతం. ఎస్. రాజమయోలిన్ 10.30 అం. వా: 10.35 వాతావరణసూచన జనగణమన ప్రసార సమాప్తి

వీరవియత్నామ్‌కు జేజేలు!

(3 వ పేజీ తరువాయి)

యుద్ధ తంత్రజ్ఞుల ఎత్తుకాలూ, ఎత్తుగడలూ వియత్నామ్ ప్రజలముందు నుట్టివారైనాయి.

ఎస్తుక వియత్నామ్ భూమిని సువర్ణభూమిగా మన ప్రాచీన భారతదేశం విలుస్తూండేది ఈ సువర్ణభూమి వర్తమాన చరిత్రకంతకూ మహోజ్వల ఘట్టంగా నిలిచి అమెరికాను మట్టి కరిపించింది. సంవత్సరానికి 3 వేల కోట్ల డాలర్లను అంటే భారతదేశ మొత్తం జాతీయోత్పత్తిని మించిన ధనాన్ని అమెరికా ఈ యుద్ధానికి ఖర్చుపెట్టింది. ప్రపంచాని కంతకు ఎక్కువ మారణ శక్తి కల్గిన సైన్యంగా అమెరికా గొప్పలు చెప్పుకుంటూ ఉండేది. కాని ఈ గొప్పలన్నీ వియత్నామ్ వీర ప్రజానీకం వమ్ము చేసింది.

ఒక జాతి ప్రజలు చైతన్యవంతులైనప్పుడు-శత్రువు ఎంత గొప్ప ఆయుధాలను కల్గిఉన్నప్పటికీ-అది ఒక కాగితం పులి మాత్రమే అవుతుంది. కొంతకాలం క్రితం ఉత్తర కొరియాలో పట్టుబడిన గూఢచారి నౌక ప్యూబిలో ఉదంతంలో అమెరికాను ఉత్తర కొరియా అమెరికాను దాసోహం అనిపించిందంటే ఈ నాడు అమెరికా నిజంగానే కాగితం పులిగా చూడబడుతూందని చెప్పవచ్చు.

పారిస్ చర్చల్లో పాల్గొంటున్న ఉత్తర వియత్నామ్ ప్రతినిధి "అమెరికా చేసిన ఘోర నేరాలను, పాపాలను క్షమన చేసుకోడానికి పనికిరాదు" నరికిపడినంత నీరు లేదు' అని అన్నారట.

అనేకమంది విలేకరులు ఉత్తర వియత్నామ్ ప్రజలమహత్తర పోరాటాన్ని వారి అసమాన త్యాగాలను స్వయంగాచూశారు! మార్క్సిజం వారి చైతన్యానికి ఏ విధంగా మెరుగులు దిద్దిందీ భవిష్యత్తుపట్ల వారికి ఏ విధంగా అవంచల విశ్వాసాన్ని కల్గించిందీ తాను స్వయంగా చూశానని ఫ్రెంచి ప్రెస్ ఏజన్సీ విలేకరి ప్రఖ్యాత జర్నలిస్టు జీన్ రాఫెలి తెలియజేశారు.

ప్రజల మనస్సులలో ఒకభావం ప్రవేశించిన తరువాత అది ఒక భౌతిక శక్తిగా ఏ విధంగా మారుతుంది? అన్న విషయాన్ని తాను స్వయంగా వియత్నామ్‌లో చూశానని ఈ విలేకరి అన్నారు. తాను మార్క్సిజానికి వ్యతిరేకమే అయినప్పటికీ వియత్నామ్ ప్రజల విషయంలో మార్క్సిజం ఒక మహోన్నత కరమైన శక్తిగాపనిచేసిన విషయం కాదన లేనని అన్నారు.

ఒక్క వియత్నామ్ జాతీయుని తంపడానికి 10లక్షల డాలర్ల చొప్పున అమెరికా ఇచ్చుపెట్టినవనిఅమెరికాలోనికంప్యూటర్లు లెక్కగట్టినట్లు తెలుస్తోంది.

1966 లో శ్రీమతి ఇందిరా గాంధీ జాన్సన్‌తోసంభాషణలుజరిపిన అనంతరం ప్రకటన చేస్తూ "జాన్సన్ శాంతివాది" అన్నారు ఆనాడు శ్రీమతిగాంధీ అమెరికా వియత్నామ్ నుండి పైదొలగాలనీ చెప్పవలసిందిపోయి శాంతివాది అనే సర్టిఫికెట్ జాన్సన్‌కు యివ్వడమే విడ్డూరం ఇప్పుడు జాన్సన్, బాంబింగ్ విరమణ చేస్తూచేసిన ప్రకటనను "ధైర్యం. విజ్ఞతలతో కూడుకున్న నిర్ణయం" అని ప్రశంసించారు. కాని వియత్నామ్ విరోచిత పోరాటం గురించికాని, వారి త్యాగాల గురించికాని ఒక్కమాటకూడా చెప్పలేదు ఉత్తర వియత్నామ్‌తో భారత ప్రభుత్వం వర్తకం చేయడానికికూడా చాలాకాలం నిరాకరించింది. కాని అదే సమయంలో ట్రక్కులను, వేగన్లనుదక్షిణవియత్నాంకు ఎగుమతి చేయడానికి ఎట్టి అభ్యంతరము లేకపోయింది. అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అధ్యక్షులుగా భారతప్రభుత్వం తన బాధ్యతలను నిర్వర్తించడంలోకూడా విఫలమైంది. ఇటీవల కలకత్తాలో ఉత్తరవియత్నామ్ దౌత్యప్రతినిధి మాట్లాడితే ఎంతమాత్రం దానిని పరిగణించక పోవడం. అదే అమెరికా దౌత్యప్రతినిధులు మాట్లాడితే దానికి ఎక్కడలేని విలువ యివ్వడం జరిగింది

యుద్ధనేర స్తులను అభినందించడం కంటే చేయవలసిన పంచివసులు చాలానే ఉన్నాయి. వాస్తవం చెప్పాలంటే ఉత్తర వియత్నామ్‌పై బాంబింగ్ నిలుపుదల యించుమించు గత్యంతరంలేని స్థితిలోనే జాన్సన్ ప్రకటన చేసింది అయితే యిది యుద్ధం పూర్తి విరమణకు అమెరికా సైన్యాల ఉపసంహరణకు దారితీయాలి. అమెరికా ఈ చర్యలు తీసుకుంటుందా? లేదా అన్నవిషయం పైనే పారిస్‌లో జరిగే సంభాషణలు ఆధారపడి ఉన్నాయి.

ఈ వియత్నాం పోరాట చరిత్ర అంతటలోను భారతదేశం వహించిన పాత్ర ఏమిటని చూస్తే ఏమీ చెప్పుకోడానికి లేదనే చెప్పాలి.

కొన్నాళ్లక్రితం అధ్యక్షుడు హోచిమిన్ భారతదేశం వచ్చినపుడు విలేకరులు ప్రశ్న అడుగుతూ "భారత దేశంలో గాంధీజీతో పోల్చితే వియత్నాంలో మీ పాత్ర ఏమిటో వివరించండి" అని కోరారు. ఇది పొరపాటు ప్రశ్నఅని హోచిమిన్ సమాధానం చెబుతూ అటువంటి పోలిక పోల్చడం మూర్ఖమనీ అంటూ "నేనూ, ఇంగా ఇతరులు విప్లవకారులం. కాని నేను మహాత్మాగాంధీ అనుచరుణ్ణి-అది ప్రత్యక్షంగా కావచ్చు-పరోక్షంగా కావచ్చు" అని అన్నారు (టైమ్స్ ఆఫ్ ఇండియా 7 ఏప్రిల్ 1968) నేను గాంధీ జీవితచరిత్ర చదువుకుంటున్నాను ఈ సందర్భంలో ఒకటి స్పష్టంగా చెప్పుకోవడం హో చి మిన్ ఉత్తర వియత్నామ్ పితృప్రతినిధి నిజమైన, మహోన్నతమైన ప్రతినిధి - విశ్వానికి (అజయానికి) మారు రూపంగా నేడు ప్రపంచంలో ఎవరినైనా చెప్పుకోవలసివస్తే హో చి మిన్‌ను చెప్పుకోవాలి. గాంధీజీ లహింసా సిద్ధాంతం ప్రపంచగా పేరొందితే హోచిమిన్ "అభయ" సిద్ధాంత ప్రవక్తగా నేడు ప్రపంచంలో పేరొందాడు

"అభయ" పతాకం నేడు వియత్నామ్ పసుపీపులలో ఎగురుతోంది! ఈ దేశం ఇంకా మరింత దైర్యోత్సాహాలను నింపుకొని అరుణారుణ కాంతి పథంలో క్రాంతియాత్ర సాగించుగాక!

న్యూఢిల్లీ, నవంబరు 14 హరేన్ ముఖర్జీ వ్యాసం అనుసరించి

క్రీడారంగం

యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీలు

ఆంధ్రా, వేంకటేశ్వర యూనివర్సిటీల ఓటమి

మైసూరు నవంబరు 15

నేడిక్కడ ప్రారంభమయిన దక్షిణ మండల అంతర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్‌పోటీలో ఆంధ్రా, వెంకటేశ్వర యూనివర్సిటీల జట్లు మద్రాసు, బెంగుళూరు జట్ల చేతిలో ఓటమి పొందాయి.

బెంగుళూరు జట్టు 151 పాయింట్లు చేయగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ జట్టు 30 పాయింట్లు మాత్రమే చేయగలిగింది. బెంగుళూరు జట్టు కెప్టెన్ దేవదాసు. హన్‌పాల్‌లో చేరొక 44.20. పాయింట్లు చేసి అగ్రస్థానాన్ని సంపాదించారు.

మద్రాసు జట్టు 98.57 పాయింట్ల అధిక్యతతో ఆంధ్రయూనివర్సిటీ జట్టును ఓడించింది

మద్రాసుజట్టులోని ఆనంద్‌రాజ్ 21 పాయింట్లు ఆంధ్ర జట్టు కెప్టెన్ చంద్రశేఖర్ 21 పాయింట్లు చేశారు.

ఆంధ్ర జట్టుకు విజయం

హైదరాబాద్. నవంబర్ 15

నేడిక్కడ జరిగిన 7 వ జూనియర్ జాతీయ ఫుట్‌బాల్‌పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు కేరళపై విజయాన్ని సాధించింది.

ఆట చివరి 3 నిమిషాలలో ఆంధ్ర జట్టులోని అవుట్‌సైడ్-రైటు రామమోహన్ వెంట వెంటనే రెండు గోలులు చేసి ఆంధ్ర జట్టును పూర్తి పాయింట్లు సంపాదించి పెట్టారు.

మొదటి 20 నిమిషాలలో రెండుజట్లమధ్య పోటీ సమంగా జరిగింది. ఆట మొదటి భాగంలో గోలు చేసేందుకు ఆంధ్ర జట్టుకు అవకాశం వచ్చినప్పటికి ఫలితం లేకపోయింది. మొదటిభాగం పూర్తయ్యేముందు ఆవుట్-సైడ్ రైట్ లతీఫ్‌ద్దీన్ గోలు చేసేవాడే. కాని బంతి సరిగా అందనందువలన, గోలుకు కొంచెం దూరంగా బంతినికొట్టాడు.

ఆట రెండవభాగంలోకూడ ఆంధ్రజట్టు అధిక్యతలోనే వున్నది. ఆట సమయాన్ని వృధాచేసేందుకు కేరళ జట్టు బంతిని బయటకు కొట్టడం ప్రారంభించింది. ఆట చివరి 3 నిమిషాలలోరామమోహన్, లతీఫుద్దీన్ నుండి బంతినితీసుకొని మొదటిగోలును చేశాడు గోలుచేయడంతో ఉత్సాహాన్ని పొందిన ఆంధ్రజట్టుఆట చివరినిమిషంలో మరొక గోలును చేసింది. రేపు కేరళ, మద్రాసు జట్లమధ్య పోటీజరుగుతుంది.

ఉత్తర రైల్వే ఓటమి

హైదరాబాద్. నవంబరు 15

నేడిక్కడ జరిగిన 15 వ అంతర్ రైల్వే వాలీబాల్‌పోటీలో ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీ 3.1 గేముల అధిక్యతతో ఉత్తర రైల్వే జట్టును ఓడించింది ఈ పోటీలు ప్రారంభమైనప్పటినుండి ఎప్పుడుఓడిపోని ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీజట్టు ఉత్తరరైల్వేతో జరిగినపోటీలో ఒకగేములో ఓడిపోయింది.

(బి) గ్రూపులోనేవున్న పశ్చిమరైల్వే జట్టు ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీజట్టుతో సమానంగా 8 పాయింట్లు సంపాదించింది.

గ్రూప్ 'ఏ' లో దక్షిణమధ్య రైల్వే కలకత్తాపోర్టు కమీషనర్సు జట్టుకి పాయింట్లు సంపాదించి మొదటి స్థానంలో వున్నాయి ఈ రోజు జరిగిన పోటీలో కలకత్తా పోర్టు కమీషనర్సుజట్టు రైల్వేబోర్డును ఓడించింది మరొక పోటీలో దక్షిణ మధ్యరైల్వేజట్టు దక్షిణరైల్వేను ఓడించింది.

గ్రూపు 'బి'లో రేపుజరిగే ఫైనల్ రౌండు పోటీ పశ్చిమ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలమధ్య జరుగుతుంది

పంజాబ్‌కు యూనివర్సిటీ వాలీబాల్ చాంపియన్ షిప్

రాయపూర్. నవంబర్ 15

నేడిక్కడ జరిగిన అఖిలభారత అంతర్ మండల యూనివర్సిటీ వాలీబాల్ ఫైనల్ పోటీలో పంజాబ్‌జట్టు గెలుపొందింది.

పశ్చిమ మండల చాంపియన్సు అయిన విక్రమ యూనివర్సిటీ జట్టు ద్వితీయస్థానాన్ని తూర్పుమండల చాంపియన్సు అయిన గోరఖ్‌పూర్ తృతీయ స్థానాన్ని గెలుపొందాయి

ఈపోటీల పోటీల వివరాలు. పంజాబ్ 15-1 15-5 స్కోరుతో మధురైను ఓడించింది

విక్రమ్ యూనివర్సిటీ 10 15 15 4.

పురుషుల జట్టులో పాస్ట్ బౌలరుగా ఆస్ట్రేలియా యువతి

న్యూఢిల్లీ, నవంబరు 16

సౌత్‌వేల్సులో జరిగిన మొదటితరగతి పురుషుల క్రికెట్‌పోటీలో 19 సంవత్సరాల కుమారి జెనమార్ పెర్సన్ పాస్టుమీడియం బౌలరుగాపాల్గొన్నది ఆస్ట్రేలియాలో పురుషులతోపాటు మొదటి తరగతి క్రికెట్ పోటీలో పాల్గొన్న మొదటి స్త్రీ కుమారి జెనా.

యార్కషైర్ పోటీలలో పాల్గొనే గుస్సింగ్ జట్టుతోకలసి జెనా ఆడుతూందని ఆస్ట్రేలియా సమాచార శాఖ తెలియచేసింది.

మొదటిసారిగా జెనా పాల్గొన్న పోటీలో 9 వోవర్లు బౌలింగేసి 37 పరుగులకు రెండు వికెట్లను పడగొట్టింది, ఆమె బౌలింగేసిన 9 వోవర్లలో 1 వోవరు మెడన్ వోవర్. ఆ పోటీలో 6 పరుగులు చేసింది.

మొదట్లో బౌలింగేసేందుకు కొంచెం భయపడటం వలన ఎక్కువ పరుగులను ఇవ్వవలసి వచ్చిందని జెనా తరువాత తెలియచేసింది. చివర బౌలింగేసిన 5 వోవర్లలో 10 పరుగులను మాత్రమే ఇచ్చింది. ఆస్ట్రేలియాలో పర్యటించే ఇంగ్లాండు క్రికెట్ జట్టులో ఆడేందుకు ఎన్నిక చేయబడిన 20 మంది స్త్రీల క్రికెట్ జట్టులో జెనా కూడ వుంటుంది.

ఈజిప్టుకు సోవియట్ భారీ సైనిక సాయం

బ్రస్సెల్స్, నవంబరు 14

ఈజిప్టుకు సోవియట్ సైనిక సాయం ఇటీవల చాలా పెరిగింది

రష్యావద్దనే ఇప్పటికే 3 వేల మంది సోవియట్ సలహాదార్లున్నారు. ఇటీవల ఇజ్రాయిల్ దాడి జరిపిన అల్వాన్ దాం ప్రాంతంలో కూడా వీరున్నారు.

ఒక వైపున ఈ సహాయం చేస్తూనే మరొకవైపున నిగ్రహం పాటించ వలసిందిగా ఈజిప్టును సోవియట్ సలహా ఇస్తున్నది

ఇజ్రాయిల్‌లో అపరిపక్వంగా యుద్ధానికి తలపడవలదని అలా జరిగితే అది అమెరికా సోవియట్ యూనియన్‌లు నేరుగా తలపడేందుకు దారితీస్తుందని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌కు సోవియట్ విజ్ఞప్తి చేసింది.

ఇజ్రాయిల్ అరబ్ దేశాలమధ్య ఉద్రిక్తత ప్రబలి, ఇటీవల సూయజ్ కాల్వపై కాల్పులు జరిగిన తదుపరి, సోవియట్ ఈ విజ్ఞప్తి చేసినట్లు దౌత్యవర్గాల వార్తలు తెలుపుతున్నవి.

అరబ్ రాజ్యాలకు దౌత్యపరంగా కొంత సహాయం చేయడానికి, ఇజ్రాయిల్‌పై ఒత్తిడి చేయడానికి సోవియట్ హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

కుల, ప్రాంతీయ తత్వాల పెరుగుదల

కేంద్రమంత్రి ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 14

స్వాతంత్ర్యానికి ముందు దేశంలో, ఐక్యతపైదృష్టమైన అభిప్రాయముండనీ, నేడు కుల, ప్రాంతీయ తత్వాలు ప్రబలిపోతున్నాయనీ, నేడిక్కడ భారతీయ జాతీయ యువక సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ, రవాణా శాఖ మంత్రి శ్రీ ఎ. ఆర్. వి. రావు ఉద్ఘాటించారు.

ఈ సదస్సు నేడు రెండు సమావేశాలు జరిపి, జవహర్‌లాల్ నెహ్రూ శిక్షణం ఆయన కార్యక్రమంపై చర్చించడం జరిగింది.

సోషలిస్టు దేశాలతో రుమేనియా సాన్నిహిత్యం

కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి ఉద్ఘాటన

బుఖారెస్టు, నవంబరు 16

వార్సాసంధి రాజ్యాలతోనేగాక, సోషలిస్టు దేశాలన్నింటి సైన్యాలతోనూ, రుమేనియా సన్నిహితసహకారాన్ని అభివృద్ధిచేసుకోవాలని రుమేనియా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి నికోలస్ సియాసిస్కియు అన్నాడు.

ఫిరంగి దళాలతో ఉన్నతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి తనవర్గిన వారికి ప్రభుత్వం తరపున సత్కారాలు బహూకరిస్తూ ఆయన, క్షణక్షణం మారుతున్న వర్తమాన ప్రపంచ పరిస్థితుల్లో దేశం తన రక్షణశక్తిని అభివృద్ధి చేసుకోవటం ఎంతైనా అవసరమని అన్నాడు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షపదవికి రక్షణ మంత్రి పోటీ

బాన్, నవంబరు 15

పశ్చిమజర్మనీ రక్షణమంత్రి గెర్‌హార్డ్ష్రోడర్ క్రిస్టియన్ డిమోక్రాట్స్ పార్టీ తరపున అధ్యక్షపదవికి పోటీ చేయాలని నిర్ణయించారు. క్రిస్టియన్ డెమోక్రాట్ యూనియన్, క్రిస్టియన్ సోషలిస్టు యూనియన్‌లు ఏకగ్రీవంగా నేడు ఆయనను ఎన్నిక చేశాయి.



తెలుగులో
వి. ఐ. లెనిన్ గ్రంథాలు

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి ఐ లెనిన్ రు 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం ,, రు 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు ,, రు 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం ,, రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి ,, రు 0-25
6. విప్లవ పదజాలం ,, రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు ,, రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం ,, రు. 0-10

పోస్టేజి అదనం — ప్రచురణ.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. ఎబాయిలోకో, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, బుల్లాస్ బజార్, హైద్రాబాద్

ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ. స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.